బుధవారం 26, ఫిబ్రవరి 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



రిలయన్స్ సీబీజీ ప్లాంట్ల ప్రక్రియ వేగవంతం: గొట్టిపాటి

7

## సమస్యలెన్నున్నా.. మేనిఫెస్టోపై వెనకడుగు లేదు

# హామీల అమలు ఖాయం

- ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి
- మే నుంచి తల్లికి వందనం పథకం అమలు
- కేంద్రం సాయంతో మూడు విడతల్లో 'అన్నదాత'కు రూ.20 వేలు
- వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు
- వచ్చే విద్యా సంవత్సరంలోగా డీఎస్సీ పూర్తిచేసి పోస్టుల భర్తీ
- అభివృద్ధి, సంపద సృష్టి, సంక్షేమం, సాధికారత.. సక్సెస్ మోడల్
- సుస్థిర ప్రభుత్వంతోనే స్థిరమైన అభివృద్ధి సాధ్యం
- సభా సంప్రదాయాలు విస్మరించడం.. అనైతిక చర్య
- ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తాననడం సమంజసమా?
- దేశ చరిత్రలో వైసీపీ నిరసన నీతిబాహ్యమైన చర్య
- అయినా, ప్రతిపక్ష హోదా ప్రజలివ్వాలి... ప్రభుత్వం కాదు
- అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- 'సూపర్-6' అమలుపై అసెంబ్లీలో సీఎం షెడ్యూల్ విడుదల

ఎన్ని సమస్యలున్నా మేనిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి హామీనీ నెరవేర్చుతాం. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది.

స్వార్థ ప్రయోజనాల కోసం మూడు పార్టీలు కలిసి పోటీ చేయలేదు. దగాపడ్డ రాష్ట్ర పునర్నిర్మాణం డబుల్ ఇంజన్ సర్కారుతోనే సాధ్యమని భావించాం. స్వర్ణాంధ్ర -2047 లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం.



2

- జగన్ తీరుపై సభాపతి అసహనం



4

## అడ్డుకోవాల్సింది పోయి.. కూర్చుని నవ్వుకుంటారా?

గవర్నర్‌ను అవమానించేలా వైసీపీ సభ్యుల తీరు

ప్రజాస్వామ్యంలో ఇది మంచి విధానం కాదు: అయ్యన్న

- అనవసర ఆరోపణలు వద్దు...



4

## బెదిరింపులు.. భయపెట్టడం మీ అలవాటు!

వీసీలను బెదిరించామని ఆధారాలిస్తే విచారణ

ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి మంత్రి లోకేష్ కౌంటర్

## పేదరికంలేని ఏపీ మా లక్ష్యం

# జోడెద్దుల్లా అభివృద్ధి, సంక్షేమం!

పేదరికంలేని ఏపీ ఎన్‌డీఏ ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తాం. సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నాం. కక్షసాధింపు మా విధానం కాదు. రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిద్దాం, కలసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. సాగునీటి ప్రాజెక్టులతోపాటు అన్నిప్రాంతాల సమగ్రాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం. కర్నూలు జిల్లాలో నేను పాదయాత్ర చేసేటపుడు ఆలూరు నియోజకవర్గంలో 200 వాహనాల్లో కార్మికులు వలసలు వెళ్లటం కనిపించింది. సాగునీటి ప్రాజెక్టులు లేకనే జిల్లా వెనుకబడింది. ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేసి వలసల నివారణకు కృషి చేస్తున్నాం.



5

- కక్షసాధింపు చర్యలు మా విధానం కాదు...
- అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి మా ధ్యేయం
- కలసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం
- స్వర్ణాంధ్ర సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు
- మూడేళ్లలో కోర్ క్యాపిటల్ నిర్మాణాలను పూర్తిచేస్తాం
- విద్యాసంవత్సరం ప్రారంభం లోగా టీచర్ పోస్టుల భర్తీ
- శాసనమండలిలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్

4

రాష్ట్ర ప్రయోజనాల కోసం

## కేంద్రానికి బేషరతుగా మద్దతు

స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం, రైల్వే జోన్ తెచ్చుకున్నాం

అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించాం

దళితులను చంపి డోర్ డెలివరీ చేసిందెవరో అందరికీ తెలుసు

శాసనమండలిలో వైసీపీ సభ్యుల వ్యాఖ్యలకు లోకేష్ సమాధానం

## 'సాక్షి' మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు

4

- సభాహక్కుల కమిటీ ముందుకి అసత్య కథనాలు
- స్పీకర్ అయ్యన్న ప్రకటన

చైతన్యరథం

# హామీల అమలు ఖాయం

- సమస్యలెన్నున్నా.. మేనిఫెస్టోపై వెనకడుగు లేదు
- ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి
- మే నుంచి తల్లికి వందనం పథకం అమలు
- కేంద్రం సాయంతో మూడు విడతల్లో 'అన్నదాత'కు రూ.20 వేలు
- వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు
- వచ్చే విద్యా సంవత్సరంలోగా డీఎస్సీ పూర్తిచేసి పోస్టుల భర్తీ
- అభివృద్ధి, సంపద సృష్టి, సంక్షేమం, సాధికారత.. సక్సెస్ మోడల్
- సుస్థిర ప్రభుత్వంతోనే స్థిరమైన అభివృద్ధి సాధ్యం
- సభా సంప్రదాయాలు విస్మరించడం.. అనైతిక చర్య
- ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తాననడం సమంజసమా?
- దేశ చరిత్రలో వైసీపీ నిరసన నీతిబాహ్యమైన చర్య
- అయినా.. ప్రతిపక్ష హోదా ప్రజలివ్వాలి... ప్రభుత్వం కాదు
- అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- 'సూపర్-6' అమలుపై అసెంబ్లీలో సీఎం షెడ్యూల్ విడుదల



అమరావతి (చైతన్య రథం): 'ఎన్ని సమస్యలున్నా మేనిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి హామీనీ నెరవేర్చుతాం. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సూపర్ 6 పథకాల అమలుపై శాసనసభలో షెడ్యూల్ విడుదల చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. సంప్రదాయాలు మరచి, నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? అని ముఖ్యమంత్రి నిలదీశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేంకాదని, ప్రజలని స్పష్టం చేశారు. స్వార్ధ ప్రయోజనాల కోసం మూడు పార్టీలు కలిసి పోటీ చేయలేదని, దగాపడ్డ రాష్ట్ర పునర్నిర్మాణం డబుల్ ఇంజన్ సర్కారుతోనే సాధ్యమని భావించామన్నారు. స్వర్ణాంధ్ర -విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, రాష్ట్రాభివృద్ధిలో కేంద్ర సహకారం మరువలేనిదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## చిత్తశుద్ధితో హామీలు నెరవేరుస్తాం

'ఎన్నికల హామీలు నెరవేర్చడానికి రేయింబవళ్లు పనిచేస్తాం. అధికారం చేపట్టగానే రూ.3000 వేలు పింఛను రూ.4000 వేలు చేశాం. 8 లక్షల 8 వేల 570 మంది దివ్యాంగులకు గత ఐదేళ్లలో ఒక్క పైసా కూడా పింఛను పెంచలేదు. కానీ కూటమి ప్రభుత్వం రాగానే రూ.3 వేలనుంచి రూ.6 వేలు చేశాం. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. మన దేశంలో ఒక్క పెన్షన్ల కింద ప్రతి ఏటా 64 లక్షల మందికి రూ.33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. సేవాభావంతోనే ప్రతి నెలా ఒకటో తేదీన పింఛను ఇస్తున్నాం.

గత ఐదేళ్లలో ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి. ఎన్డీఏ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు 1నే జీతాలిస్తోంది. పేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం నిలిపేసింది. 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించాం. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా దీపం పథకం కింద పేదలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. 48 గంటల్లో లబ్ధిదారులకు కట్టిన డబ్బు రీ పే చేస్తున్నాం. ఇందుకోసం రూ.2,684 కోట్లు వెచ్చిస్తున్నాం. దీపం పథకం కింద కోటిమంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా.. 93 లక్షలమందికి గ్యాస్ సిలిండర్లు అందించాం. సమైక్యాంధ్రలో నేను దీపం పథకం తెచ్చాను. ఆడబిడ్డలకు ఇబ్బంది లేకుండా వంటగ్యాస్ ఇస్తున్నాం.

డీఎస్సీ ఇప్పటికే ప్రకటించాం. రానున్న విద్యా సంవత్సరం 16,354 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుడతాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ పథకం వర్తింపజేస్తాం. రైతు భరోసా కింద కేంద్రమిచ్చే రూ.6000కు రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద రూ.14,000 కలిపి మూడు వాయిదాల్లో ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తాం. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థిక సాయం కార్యక్రమాన్ని అమలు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## సభకు రావాలంటే 'హోదా' ఇవ్వాలనడం ఎక్కడి సంస్కృతి?

గత ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్రంలో చాలా ఇబ్బందులు తలెత్తాయి. వ్యవస్థ నిర్వీర్యమైంది. డబుల్ ఇంజన్ సర్కారు ఉంటేనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని భావించాం. నేను ఈ సభ ద్వారా పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్నాను. నేను 4వ సారి ముఖ్యమంత్రినయ్యాను. మూడుసార్లు పెద్దగా ఇబ్బందులు లేవు.

ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో ఇబ్బందులు వస్తున్నాయి. సకాలంలో స్పందించి రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధాని మోదీని అభినందిస్తున్నాను. నేను 9సార్లు ఎమ్మెల్యే అయ్యాను. అప్పట్లో రోడ్లు కూడా ఉండేవి కాదు. ఎమ్మెల్యేకి కేవలం మిలటరీ జీపు, 3 గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేవారు. నేను గౌరవంగా జరిగిన సభలు చూశాను. కానీ గత ఐదేళ్లలో సభలు ఎలా జరిగాయో అందరూ చూశారు. కౌరవసభను గౌరవసభగా చేస్తానని నేను చెప్పాను. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తాం, అసెంబ్లీ జరగనిస్తామని చెప్పడం నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో మొదటిసారి చూస్తున్నా. నిన్నటిరోజు చీకటి రోజు. ప్రజలు 11మందినే గెలిపించారని.. 11 గంటలకు వచ్చారు. 11 గంటల 11 నిమిషాలకు వెళ్లిపోయారు. కేవలం 11 నిమిషాలు ఉండి స్పీకర్‌ని కూడా అవమానించారు.

ప్రజలు ఎన్నుకుంటేనే మనం సభలోకి వస్తాం. ముఖ్యమంత్రులు ఓడిన సందర్భాలూ ఉన్నాయి. కేజ్రీవాల్ ఎమ్మెల్యేగానూ గెలవలేదు. నాకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తాననడం దేశంలో ఎక్కడా జరగలేదు. సంప్రదాయాలు మర్చిపోయి ప్రతిపక్ష హోదా కావాలంటున్నారు. హోదా మీరో నేనో ఇచ్చేది కాదు... ప్రజలు మాత్రమే ఇచ్చేదని గుర్తెరగాలి' అని చంద్రబాబు తీవ్ర స్వరంతో సూచించారు.

## 15 శాతం వృద్ధి రేటు లక్ష్యం

అభివృద్ధి చేయాలి. సంపద సృష్టించాలి. తద్వారా ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. దాన్ని సంక్షేమానికి, అభివృద్ధికి ఖర్చు చేయాలి. సంపద సృష్టించకుండా అప్పులు తెచ్చి ఖర్చు చేయడం సరికాదు. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకుపోతున్నాం. 2047నాటికి 42 వేల యూఎస్ డాలర్ల పర్ క్యాపిటల్ ఆదాయం సాధించాలి. ఏపీలో 2047కి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం తీసుకురావాలన్నది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 15 శాతం వృద్ధి రేటు ఉండాలి. 2014-19లో వృద్ధి రేటు 13.5 ఉంది. వైసీపీ హయాంలో 10 శాతానికి దిగజారింది. మోదీ నాయకత్వంలో 2047నాటికి దేశం నంబర్ వన్‌గా నిలుస్తుంది. అప్పటికి ఏపీని నెంబర్ వన్ చేయాలన్నది నా ఆలోచన. సుస్థిర ప్రభుత్వాలతో స్థిరమైన వృద్ధి సాధ్యమవుతుంది. స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నామని చంద్రబాబు ఉద్ఘాటించారు.

## వడ్డెరలకు క్వారీల్లో 10 శాతం రిజర్వేషన్లు

పేదరికం లేని సమాజమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు మళ్లీ తెచ్చేందుకు సబ్‌కమిటీ వేసి అధ్యయనం చేస్తున్నాం. చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాము. గీత కార్మికులను ఆర్థికంగా పైకి తెచ్చేందుకు మద్యం షాపుల్లో 10శాతం రిజర్వేషన్లు కల్పించాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తేశాం. అదనంగా రూ.50 వేలు ఇంటికిచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. వెనుకబడినవర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నతికి తెచ్చేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. గత ఐదేళ్లలో మద్యం మాఫియా నడిపారు. నాశిరకం బ్రాండ్లు తెచ్చారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రక్షాళన చేశాం. దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే మెరుగైన మద్యం పాలసీ తెచ్చింది ఏపీ ప్రభుత్వమే. అర్చకులకు రూ.10 వేలనుంచి రూ.15 వేలకు జీతాలు పెంచాం. దూప, దీప నైవేద్యాల కింద ఆలయాలకు రూ.5 వేలనుంచి రూ.10 వేలకు పెంచాం. వేద విద్యార్థులకు నిరుద్యోగ భృతికింద రూ.3 వేలు ఇస్తున్నాం. దేవాలయాల పవిత్రత కాపాడతాం. తిరుమల ప్రసాదంలో నాశిరకం ప్రసాదంపై సీబీఐ విచారణ జరుగుతోంది. ఎక్కడా అపవిత్రతకు చోటివ్వం. గత ప్రభుత్వంలో రాముని విగ్రహం తల ధ్వంసం చేశారు. ప్రశ్నిచిన మాపై కేసులు పెట్టారు. అంతర్వేదిలో రథం కాలిపోతే లెక్కలేని విధంగా ప్రవర్తించారు. హనుమంతుని చేయి విరిగితే బొమ్మేకదాని అవహేళన చేశారు. ప్రార్థనాలయాల జోలికి రావాలంటే వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు తీసుకుంటాం. నాయి బ్రాహ్మణుల జీతాలు రూ.15 వేలనుంచి రూ.25 వేలకు పెంచాం. ఇమాములు, మోజోములకు గౌరవ వేతనం రూ.15 వేలు చేశాం. గత ప్రభుత్వానికి ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీలకు రూ.2 వేల కోట్లు ఇచ్చేందుకు మనసు రాలేదు. సబ్ ప్లాన్ ఆపేశారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క వ్యక్తికీ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ఇంటి జాగా, పట్టణాల్లో 2 సెంట్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లలో ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టిస్తాం. ఇప్పటికే లక్షా 14 వేల ఇళ్లు నిర్మించాం. ఈ ఏడాది జూన్ 12నాటికి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతుంది. అప్పటికి 5 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు అందిస్తాం. ప్రతి వ్యక్తికీ ఇల్లు, మంచినీరు, మరుగుదొడ్లు, సోలార్ పవర్, కరెంటు కనెక్షన్, గ్యాస్, ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పిస్తాం. పేదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆర్థిక అసమానతలు తగ్గిస్తాం. ఉగాది రోజున పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నాం. పీ-4 తో సంపద సృష్టిస్తాం. పేదరికం నిర్మూలిస్తాం. సంపద కొందరికే పరిమితం అవడంతో పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న 73 కార్యక్రమాలు రూ.10వేల కోట్లతో జరుగుతున్నాయి. సర్వే రాళ్లపై రూ.650 కోట్లు ఖర్చు చేశారు. వాటిపై బొమ్మలు వేసుకున్నారు. ఆ బొమ్మలు తీయడానికి రూ.30 కోట్లు ఖర్చయింది. ప్రభుత్వ భవనాలకు వైసీపీ రంగులు వేశారు. చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాలకు, గుడులకు, చెట్లకు కూడా పార్టీ రంగులు వేశారు. పట్టాదారు పాసుపుస్తకాలపైనా బొమ్మలు వేశారు అంటూ వైసీపీ అనైతిక పాలనా విధానాలను చంద్రబాబు తూర్పారబట్టారు.

## యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఇప్పటికే రూ.6 లక్షల 50 వేల కోట్ల ఎంవోయూలు సాధించామని, దీని ద్వారా 5 లక్షల ఉద్యోగాలకు అవకాశం ఉందన్నారు. ఎన్టీపీసీ, జెన్‌కో ఆధ్వర్యంలో రూ.2లక్షల కోట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌ను ప్రధాని ప్రారంభించారు. రామాయపట్నంలో రూ.95వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ పెడుతున్నారు. నక్కపల్లిలో ఫార్మా, కృష్ణపట్నం, ఓర్వకల్లు, కొప్పర్తి, కడపలో 4 ఇండస్ట్రియల్ పార్కులు మంజూరయ్యాయి. తద్వారా ఉపాధి లభిస్తుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తయారుచేయబోతున్నాం. ఎనర్జీ సెక్టార్‌లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో 7 లక్షల 50 వేలమందికి ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రభుత్వోద్యోగాలు ఎప్పటికప్పుడు భర్తీ చేస్తాం. వర్క్ ఫ్రమ్ హోమ్ తెస్తాం. విశాఖలో గూగుల్ రాబోతోంది. టీసీఎస్ ద్వారా 10 వేల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగ యువతకు రూ.3 వేల భృతి ఇస్తాం. మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.788 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం విద్యాశాఖలో రూ.6,500 కోట్లు బకాయిలు పెట్టింది. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రులు పవన్ కల్యాణ్, లోకేష్‌ను అభినందిస్తున్నాను. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యామిత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి స్కూల్ కిట్స్ అందిస్తున్నారు. ప్రజలకు, జాతికి సేవ చేసిన వారి పేర్లను పథకాలను పెడుతున్నాం. మెగా టీచర్లు-పేరెంట్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.1770 కోట్లు కేటాయించాం. ఇంకా ఇవ్వాల్సి ఉంది. డిజిటల్ హెల్త్ కార్డులపై వర్కవుట్ చేస్తున్నాం. ఇందులో మనం దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నాం. ఎన్టీఆర్ వైద్యసేవ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు సాయం చేస్తున్నాం. వైద్య ఖర్చుల విషయంలో

- (మిగతా వివరాలు 3లో)

చైతన్యరథం

## ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తుల మృతి

**- అన్నమయ్య జిల్లాలో ఘోరం**



ఓబులవారిపల్లె (చైతన్యరథం): అన్నమయ్య జిల్లాలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. ఓబులవారిపల్లె మండలం గుండాలకోన వద్ద భక్తులపై దాడి చేశాయి. ఈ ఘటనలో ముగ్గురు భక్తులు మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. శివరాత్రిని పురస్కరించుకుని రెండు రోజుల ముందు నుంచే లక్షలాది మంది భక్తులు శ్రీశైలం క్షేత్రానికి చేరుకుంటారు. మరికొందరు భక్తులు శేషాచలం అడవుల్లో నుంచి నడకమార్గంలో శ్రీశైలం చేరుకుని ఆ మహాశివుడిని దర్శించుకుంటారు. ఈ క్రమంలో వై.కోటకు చెందిన భక్తులు శ్రీశైలం ఆలయానికి నడుచుకుంటూ వెళ్తుండగా ఓబులవారిపల్లె మండలం గుండాలకోన అటవీ ప్రాంతంలో భక్తులపై ఏనుగులు దాడి చేశాయి. ఏనుగుల గుంపు ఒక్కసారిగా దాడి చేయడంతో భక్తులంతా భయాందోళనకు గురయ్యారు. ప్రాణాలు రక్షించుకునేందుకు భక్తులు పరుగులు తీశారు. అయినప్పటికీ ఏనుగులు వారి వెంట పడి మరీ ప్రాణాలు తీశాయి. విషయం తెలిసిన వెంటనే పోలీసులు, అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని తీవ్రంగా గాయపడిన వారిని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. అలాగే మృతదేహాలను రైల్వేకోడూరు ఆస్పత్రికి తరలించారు. మృతులను వంకాయల దినేష్, తుపాకుల మణమ్మ, చంగల్ రాయుడుగా గుర్తించారు.

# ఏనుగుల దాడిలో భక్తుల మృతి బాధాకరం

**- మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం**

**- మంత్రి నారా లోకేష్ భరోసా**



అమరావతి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా గుండాల కోన వద్ద ఏనుగుల దాడిలో వై.కోటకు చెందిన ముగ్గురు భక్తులు మృతి చెందారన్న వార్త తనను తీవ్రంగా కలచి వేసిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాల్సింది గా జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

### మంత్రి మండిపల్లి సంతాపం



అన్నమయ్య జిల్లాలో భక్తులపై ఏనుగుల దాడి ఘటనపై జిల్లాకు చెందిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అధికారులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. భక్తుల మృతి పట్ల మంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన వారి పరిస్థితిపై ఫోన్‌లో ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

### మంత్రి జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి



అన్నమయ్య జిల్లాలో ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తుల మృతిపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి వెళు _న్న భక్తులపై ఏనుగుల దాడి చేయడంపై జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం సహాయం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

### మంత్రి ఆనం ప్రగాఢ సానుభూతి




అన్నమయ్య జిల్లాలో భక్తులపై ఏనుగుల దాడి ఘటనపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. ఘటనపై ఉన్నతాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### భద్రత పెంచాలి: హోంమంత్రి అనిత



శ్రీశైల క్షేత్రంలో ఉత్సవాల నేపథ్యంలో అడవి మార్గంలో కాలి నడకన వచ్చే భక్తులకు భద్రత ఏర్పాట్లు పెంచాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు జారీ చేశారు. రాయలసీమ సహా అటవీ ప్రాంతాల్లోని శివాలయాల వద్ద భద్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలినడకతో కర్ణాటక సహా పలు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు సదుపాయాలతో పాటు వారి రక్షణ కోసం పోలీస్‌శాఖ అటవీ సిబ్బంది తో సమన్వయం చేసుకోవాలని హోంమంత్రి అని దిశా నిర్దేశం చేశారు.

## ఏనుగుల దాడిలో భక్తుల మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి




అమరావతి (చైతన్య రథం): అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం గుండాలకోన ఆలయం వద్ద ఏనుగుల దాడిలో భక్తులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదే దాడిలో మరికొందరు గాయపడిన ఘటనపై సీఎం విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం ప్రకటించారు.

# హామీల అమలు ఖాయం

(2వ పేజీ తరువాయి)

మధ్యతరగతి ఇబ్బందులు పడుతున్నారు. కనుక రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్కరికీ రూ.2.5లక్షల నుంచి రూ.25లక్షల వరకు ఆరోగ్యబీమా కల్పిస్తాం. ప్రీమియం చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునే బాధ్యత తీసుకుంటామని చంద్రబాబు ప్రకటించారు.

### సముద్రంలో వృథాగా కలిసే నీటిని వినియోగించుకుంటే అద్భుతం

పోలవరం ఏపీ జీవనాడి. తెలుగువారి కల. గోదావరిలో 2 వేల టీఎంసీ నీరు సముద్రంలోకి పోతోంది. ఈ ఏడాది 4 వేల టీఎంసీ నీరు సముద్రంలోకి పోయింది. 2014-19 మధ్య మేము 73 శాతం పోలవరం పనులు పూర్తిచేశాం. 2019లో మేమే అధికారంలోకి వస్తే పోలవరం పూర్తిచేసేవాళ్లం. గత ఐదేళ్లలో పోలవరాన్ని నిలిపేశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. పోలవరానికి రూ.12,150 కోట్ల నిధులిచ్చిన ప్రధాని మోదీని అభినందిస్తున్నాను. గత ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి రంగానికి ఒక్క పైసా ఖర్చు చేయలేదు. వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారే కానీ పూర్తి చేయలేదు. కుప్పానికి నీరు తెచ్చామని రెడీమేడ్ సినిమా సెట్టింగ్ వేశారు. నిజ జీవితంలోనూ సెట్టింగులు వేయొచ్చని గత పాలకులు నిరూపించారు. ఇలాంటి విన్యాసాలు చాలా చేశారు. కాంట్రాక్టర్ల కోసమే పనులు చేశారు కానీ ప్రజల కోసం కాదు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం రైట్ మెయిన్ కెనాల్ అనకాపల్లి వరకూ పూర్తి చేసి నీరు అందిస్తాం. వంశధార వరకూ పోలవరానికి అనుసంధానం చేస్తాం. సముద్రంలోకి పోయే నీరు సీమకు తీసుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. నాడు మేము ఏడు నెలల్లో గొల్లపల్లి పూర్తి చేయడంతో కియా పరిశ్రమ వచ్చింది. అనంతపురం అంటే ఎడారి అంటారు. దేశంలో తక్కువ వర్షపాతం ఉండే అనంతపురంజిల్లా నేడు రాష్ట్రంలోనే ఆర్థిక వ్యవస్థలో ఐదో జిల్లాగా నిలిచింది. సీమ హార్టికల్చర్ హబ్‌గా తయారైంది. పోలవరం-బనకచర్ల అనుసంధానంతో సీమలో కరువనే మాట వినబడదు. నీటి భద్రత లభిస్తుంది. ఇందుకోసం రూ.80వేల కోట్లు వ్యయమవుతుంది. కేంద్ర సాయంతో అవసరమైతే ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకెళతాం.

గత ఐదేళ్లలో రైతులు ధాన్యం ఇస్తే డబ్బులు ఇవ్వలేదు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 24గంటల్లోనే రైతులకు రూ.7,522కోట్లు చెల్లించి... 32లక్షల టన్నుల ధాన్యం సేకరించాం. ఏ రైతుకూ మోసం జరగకుండా చర్యలు తీసుకుంటాం. ఆక్వా రైతులను ఆదుకుంటాం. మైక్రో ఇరిగేషన్ ఇచ్చి రైతులకు చేయూత అందిస్తాం. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నాం. రైతుల పండించే పంటకు గిట్టుబాటు ధరలు అందిస్తున్నాం. సీమలో టమాటా రైతును ఆదుకుంటాం.

3 నెలల్లో రోడ్ల వేశాం. మార్చిలోగా రాష్ట్రంలో గుంతలులేని రోడ్లు వేస్తాం. జాతీయ రహదారుల కింద రూ.55 వేల కోట్లు, రైల్వేల కోసం రూ.75 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. మనకు తీరప్రాంతం వరం. పోర్టులు వస్తే ఉపాధి అవకాశాలు వస్తాయి. లాజిస్టిక్‌హబ్‌గా రాష్ట్రం తయావుతుంది. విజయవాడ, విశాఖ మెట్రో డీపీఆర్‌లు తయారయ్యాయి. ఈ రెండూ పూర్తిచేస్తాం. చెప్పిన మాట ప్రకారం కరెంటు చార్జీలు పెంచలేదు. గత ప్రభుత్వంలో ఎనిమిదిసార్లు కరెంటు చార్జీలు పెంచారు. ఒక్క పవర్ సెక్టార్‌లోనే రూ.లక్షా 10 వేల అప్పులు చేశారు. ఒక ప్రణాళిక లేకుండా ఇష్టానుసారంగా చేశారు. నేను 1995 నుంచి పవర్ సెక్టార్‌పై దృష్టి పెట్టేవాణ్ణి. వేసవి వచ్చిందంటే అసెంబ్లీలో కరెంటు పైనే చర్చ జరిగేది. దేశంలో విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చి రెగ్యులేటరీ కమిషన్ పెట్టింది టీడీపీ ప్రభుత్వమే. క్లీన్, గ్రీన్ ఎనర్జీగా హబ్‌గా ఏపీని తయారుచేస్తాం. పీఎం సూర్యఘర్ ద్వారా ప్రతి ఇంటిపై సోలార్ ప్లానల్స్ అమర్చుతున్నాం.

ప్రతి నెలా 3వ శనివారం స్వర్ణాంధ్ర చేపట్టాం. పంచాయతీ మంత్రి పవన్ కల్యాణ్‌ని అభినందిస్తున్నాను. పల్లె పండుగ కింద అన్ని పనులు ఒక్కరోజే మంజూరు చేసిన ఘనత ఏపీకే దక్కింది. పంచాయతీల పరిపుష్టికి చర్యలు తీసుకుంటున్నాను. ప్రతి పనికి టెక్నాలజీ అవసరం. 1995లో నేను ఐటీ అంటే 420 అనేవారు. 95లో ఐటీ... 2025లో ఏఐ. వాట్సాప్ గవర్నెన్స్‌తో 160 పౌర సేవలు అందిస్తున్నాము. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నాం. రాష్ట్రంలో గంజాయి అనే మాట వినడానికి వీల్లేదు. ఈగల్ ద్వారా కంట్రోల్ చేస్తాం. ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజవుతుంది. సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోం. దీనిపైనా దృష్టి పెడతాం. ఎక్కడ తప్పు జరిగినా చూస్తూ ఊరుకోం. లా అండ్ ఆర్డర్ కాపాడతాం. ల్యాండ్ రికార్డ్స్ ప్రక్షాళన చేస్తాం. ఇప్పటికే ఇసుక ఉచితంగా ఇస్తున్నాం. క్యూ ఆర్ కోడ్ పెట్టాం. ఎన్ని అడ్డంకులున్నా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా నడుపుతాం. ఇందుకోసం అందరం కలిసి పనిచేయాలి. ప్రజాసహకారం కావాలి. ఇప్పటికైనా అవతలి పార్టీ బాధ్యతగా వ్యవహరించాలి. ఇటీవల బీసీలకు స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. రూ.896 కోట్లు నిధులు విడుదల చేశాం. మత్స్యకారులను దెబ్బతీసే 217 జీవోను రద్దు చేశాం. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచి నీరు ఇవ్వాలని, అమృత్ పథకం ద్వారా పట్టణాల్లో ప్రతి ఇంటికి నీరివ్వాలని ప్రధాని ఆలోచించారు. ఇందుకోసం కేంద్రం నిధులిస్తే వాటినీ ఖర్చు చేయలేదు. జల్ జీవన్ కోసం రూ.80 వేల కోట్లు కావాల్సి ఉంటే... గత ప్రభుత్వం కేవలం రూ.20 వేల కోట్లు అడిగింది. ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్ర సుస్థిరాభివృద్ధి సాధ్యం. దేశంలో తలసరి ఆదాయంలో హైదరాబాద్ నెంబర్ వన్‌గా ఉందని చంద్రబాబు వివరించారు.

### గత ఐదేళ్లలో ఆర్థిక విధ్వంసం

గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని నాశనం చేశారు. ప్రజలు భరించలేకపోయారు. ఉద్యోగాలు లేవు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. అమరావతిని స్మశానం చేశామని ఆనందపడ్డారు. పోలవరం నిర్వీర్యం చేసి డయాఫ్రం వాల్‌ను గోదావరిలో కలిపేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రశ్నార్థకం చేశారు. రైల్వే జోన్ కోసం కనీసం స్థలం కూడా ఇవ్వలేదు. నేను గర్వంగా చెబుతున్నా... 8 నెలల్లో అసాధ్యం అనుకున్న ఈ నాలుగు పనులనూ సాధ్యం చేశాము. ఇందుకు ప్రధాని మోదీ సహకారం మరువలేనిది. గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేశారు. ఢిల్లీలో వాతావరణ కాలుష్యం, రాజకీయ కాలుష్యం పెద్ద సమస్యలు. ఢిల్లీలో ఉండలేము రాజధాని మార్చాలని చాలామంది అంటున్నారు. యమునా నది పరిస్థితి దయనీయం. బీజేపీ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఢిల్లీలో మనం గర్వపడే రాజధానిని తయారు చేస్తుందని నాకు నమ్మకం ఉంది. ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే 5వ ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని తయారుచేశారు. 2028- 2029 నాటికి మూడో ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. 2047నాటికి మన దేశం ఒకటి లేదా రెండో స్థానానికి చేరుతుంది. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా నెంబర్ వన్‌గా ఉండాలన్నది మా సంకల్పం. ఆహార భద్రతకు ప్రాధాన్యత ఇస్తాం. ఒక విజన్‌తో ముందుకెళ్తున్నాం. ఈ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత జీరో పావర్టీ. పేదరికం లేని సమాజమే మా లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాల కోసం

# కేంద్రానికి బేషరతుగా మద్దతు

- స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం, రైల్వే జోన్ తెచ్చుకున్నాం
- అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించాం
- దళితులను చంపి డోర్ డెలివరీ చేసిందెవరో అందరికీ తెలుసు
- శాసనమండలిలో వైసీపీ సభ్యుల వ్యాఖ్యలకు లోకేష్ సమాధానం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బేషరతుగా కేంద్రానికి మద్దతు ఇస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై శాసనమండలిలో మంగళవారం ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేష్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేస్తూ... మేం పదవులు అడగలేదు, రాష్ట్రాన్ని కాపాడాలని మాత్రమే కోరామని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు రూ.13వేల కోట్లు తెచ్చాం, స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం, రైల్వే జోన్ తీసుకువచ్చాం, పోలవరం, అమరావతికి నిధులు తెచ్చాం, పోలవరాన్ని వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేస్తే నిధులు తెచ్చాం, ఇదీ మా చిత్తశుద్ధి. ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చింది, కేంద్ర ప్రభుత్వ సహకారం ఏపీకి చాలా అవసరం. మేం అన్ కండీషనల్ గా ఎన్‌డీఏలో చేరాం. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం తీసుకురాలేని నిధులు మేం 9నెలల్లో తెచ్చాం. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 6.5లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం, ప్రాజెక్టులు గ్రౌండ్ అవుతున్నాయి. ఇప్పుడు పెట్టుబడులు పెడితే ఉద్యోగాలు వచ్చేసరికి రెండు, మూడు సంవత్సరాలు పడుతుంది. ఉద్యోగావకాశాలు కల్పించామని మాత్రమే మేం చెప్పాం, ఉద్యోగాలిచ్చామని ఇచ్చామని మేం చెప్పలేదని వివరణ ఇచ్చారు. దళితుల గొంతు నొక్కుతున్నారని వైసీపీ సభ్యులు చేసిన ఆరోపణలకు మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందిస్తూ... దళితులపై దాడులు చేసింది ఎవరో, చంపి డోర్ డెలివరీలు చేసిన వారు ఎవరో ప్రజలందరికీ తెలుసునని లోకేష్ చురకలు అంటించారు.

## బెదిరింపులు, భయపెట్టడం

# మీ అలవాటు, మాకు కాదు

- అనవసరమైన ఆరోపణలు వద్దు... వీసీలను బెదిరించామని నిరూపించండి
- ఆధారాలిస్తే విచారణ జరిపిస్తా
- గతంలో మాదిరి ఒకే వర్గానికి కట్టబెట్టలేదు
- విద్యావేత్తలనే వీసీలుగా నియమించాం
- ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపణలపై మంత్రి నారా లోకేష్ కౌంటర్



అమరావతి (చైతన్యరథం): విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లను బెదిరింపులకు గురిచేశారంటూ వైసీపీ ఎమ్మెల్సీ చేసిన ఆరోపణలపై శాసనమండలిలో మంగళవారం విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ప్రతిస్పందించారు. 19మంది వైస్ చాన్సలర్లలో ఒకేసారి 17మంది వీసీలను బలవంతంగా రాజీనామా చేయించారని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి లోకేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తూ... వైస్ చాన్సలర్లను మేం బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించామని ఆధారాలు ఇవ్వండి, ఇప్పుడే విచారణకు ఆదేశిస్తా, అనవసరమైన ఆరోపణలు చేయడం కాదు, ఆరోపణలు నిరూపించాలని మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. గవర్నర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలు నడుస్తాయి. ఎవరు బెదిరించారో చెప్పమనండి.

గతంలో ఏపీపీఎస్సీ చైర్మన్‌ను రూంలోకి వెళ్లకుండా తాళం వేశారు. మీరా మాట్లాడేది? మీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి. వీసీలు తప్పుచేశారు కనుకే రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఎవరు బెదిరించారో చెప్పండి, నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఏపీపీఎస్సీ చైర్మన్ ఎందుకు రాజీనామా చేశారో చెప్పండి. వీసీ పదవులకు కోసం 500 మంది దరఖాస్తు చేశారు, గత ప్రభుత్వం మాదిరి వీసీ పోస్టులను ఒకేవర్గానికి కట్టుబట్టలేదు. సామాజిక న్యాయం చేశాం. విద్యావేత్తలకు వీసీలుగా నియమించాం. గతంలో ఏపీపీఎస్సీ చైర్మన్ రూమ్‌కి తాళాలు వేశారు, బెదిరించడం, భయపెట్టడం, బయటకు పంపడం మీ అలవాటు, గతంలో ముఖ్యమంత్రి సభలకు మీలా మేం స్కూలు పిల్లలను పంపలేదని మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. పరదాలు కట్టుకొని తిరగడం, తీర్పులు చెప్పిన జడ్జిల భార్యలపై పోస్టులు పెట్టడం మీ వాళ్లకు అలవాటు, ఈ కేసులో ఇప్పటికే కొందరు జైలులో ఉన్నారని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

## అడ్డుకోవాల్సింది పోయి..

# కూర్చుని నవ్వుకుంటారా?

- సభలో జగన్ తీరుపై స్పీకర్ అయ్యన్న అసహనం
- గవర్నర్‌ను అవమానించేలా వైసీపీ సభ్యుల తీరు
- ప్రజాస్వామ్యంలో ఇది మంచి విధానం కాదు



అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీలో వైసీపీ సభ్యుల ప్రవర్తనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల రెండో రోజు మంగళవారం సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం సమయంలో సోమవారం వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి సభ్యత మరిచి ప్రవర్తించారని జగన్‌ను ఉద్దేశించి స్పీకర్ వ్యాఖ్యానించారు. గవర్నర్‌ని అతిథిగా ఆహ్వానించి ఆయనతో ప్రసంగం ఇప్పిస్తే సభ్య సమాజం అసహ్యించుకునేలా వైసీపీ వ్యవహరించిందని మండిపడ్డారు. ఉన్నతమైన వ్యక్తిని అగౌరవపరిచేలా ప్లకార్డ్స్ పట్టుకొచ్చారని.. పోడియంపై విసిరేశారని అన్నారు. ఇది ఏం సంప్రదాయమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్దతి కాదన్నారు. ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి సభ్యత మరిచి ప్రవర్తించారని స్పీకర్ మండిపడ్డారు. తన పార్టీ నేతలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ప్రసంగం పుస్తకాలు చించుతుంటే వారిని జగన్ నియంత్రించాల్సింది పోయి కూర్చుని నవ్వుకుంటారా అని స్పీకర్ ప్రశ్నించారు. బొత్స సత్యనారాయణ లాంటి సీనియర్ నేత పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పక పోవటం సరికాదని హితవు పలికారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఘటనలు జరగడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. ఇకపై అయినా విజ్ఞతతో వ్యవహరించాలని అన్నారు. రాజ్యాంగం ద్వారా కాకుండా సర్వ హక్కులు తనకే ఉన్నాయి అన్నట్లు ప్రవర్తించటం ఎవరికీ తగదని అన్నారు. వైసీపీ తీరును ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని స్పీకర్ అయ్యన్న పేర్కొన్నారు.

# 'సాక్షి' మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు



- సభాహక్కుల కమిటీ ముందుకి అసత్య కథనాలు
- కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు
- స్పీకర్ అయ్యన్న ప్రకటన
- సభాపతి నిధుల దుర్వినియోగం కథనాలు బాధించాయని మనస్తాపం

అమరావతి (చైతన్యరథం): అభూత కల్పనలు, అసత్యాలతో వండివార్చిన కథనాలు ప్రచురిస్తున్న 'సాక్షి' మీడియాపై శాసనసభ సీరియస్ అయింది.'సాక్షి' మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. సభా హక్కుల కమిటీకి ఆ పత్రిక కథనాలను రిఫర్ చేశారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు జరగకుండా రూ.కోట్లు వెచ్చించారంటూ తప్పుడు కథనం రాశారని నంది కొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య సభ దృష్టికి తీసుకొచ్చారు. సభాపతి నిధుల దుర్వినియోగం చేసారంటూ వచ్చిన కథనాలు రాసిన సాక్షి మీడియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో స్పీకర్ స్పందిస్తూ ఈవిషయాన్ని సభా హక్కుల కమిటీకి రిఫర్ చేశారు. శిక్షణ తరగతులు లేకుండా కోట్లాది రూపాయలు దుర్వినియోగం అంటూ వచ్చిన కథనాలు నన్ను బాధించాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఇలాంటి అసత్య కథనాలు ఉపేక్షించరాదని తేల్చిచెప్పారు. సభ్యుల కోరిక మేరకు సాక్షి అసత్య కథనాలపై చర్యలకు సభాహక్కుల కమిటీకిసిఫార్సు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సభా హక్కుల కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని వెల్లడించారు.

సాక్షి మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు జారీ చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అవినీతి డబ్బులనుంచి పుట్టుకొచ్చిన సాక్షి తొలి నుంచీ తప్పుడు ప్రచారాన్నే నమ్ముకుంది. నాడు నారాసుర రక్త చరిత్ర.. నుంచి నేటి వరకూ ఆపత్రిక రాజకీయ ప్రత్యర్థులపై అసత్యాలతో విషం చిమ్ముతూనే ఉంది. ఒక్క రోజు కూడా పాత్రికేయ విలువలు పాటించలేదు.

# తొలిరోజు వంశీ విచారణ

- 20కి పైగా ప్రశ్నలు సంధించిన పోలీసులు
- రిమాండ్ పొడిగింపు

విజయవాడ (చైతన్యరథం): దళిత యువకుడు సత్యవర్ధన్‌ను అపహరించిన కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని కస్టడీకి తీసుకున్న పోలీసులు మొదటి రోజు మంగళవారం రెండున్నర గంటలపాటు విచారించారు. వంశీని మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతిస్తూ విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

కిడ్నాప్ కేసులో పలు ఆధారాలను వంశీ ముందు ఉంచిన పోలీసులు.. తొలిరోజు 20కి పైగా ప్రశ్నలు సంధించినట్టు సమాచారం. కీలక ప్రశ్నలకు తనకు ఏమీ తెలియదని చెప్పిన వంశీ.. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుకు, తనకు ఏం సంబంధం లేదని బుకాయించే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. సత్యవర్ధన్ వాంగ్మూలం ఆధారంగా.. వంశీని ముగ్గురు ఏసీపీలు విచారించారు. మూడు రోజుల కస్టడీలో వంశీ నుంచి సరైన సమాధానాలు రాని పక్షంలో మరోసారి కస్టడీ పిటిషన్ వేసి విచారణ జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### రిమాండ్ పొడిగింపు..

మరోవైపు ఈ కేసుకు సంబంధించి మంగళవారంతో వంశీ రిమాండ్ ముగిసింది. దీంతో వంశీని జైలు నుంచే వర్చువల్‌గా మెజిస్ట్రేట్ ముందు అధికారులు హాజరుపర్చారు. వంశీ రిమాండ్ మార్చి 11 వరకు పొడిగిస్తూ విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు ఆదేశించింది.



## పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం

# జోడెద్దుల్లా అభివృద్ధి, సంక్షేమం!

- కక్షసాధింపు చర్యలు మా విధానం కాదు...
- అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి మా ధ్యేయం
- కలసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం
- స్వర్ణాంధ్ర సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు
- మూడేళ్లలో కోర్ క్యాపిటల్ నిర్మాణాలను పూర్తిచేస్తాం
- విద్యాసంవత్సరం ప్రారంభంలోగా టీచర్ పోస్టుల భర్తీ
- శాసనమండలిలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): పేదరికం లేని ఆంధ్రరాష్ట్రం ఎన్‌డీఏ ప్రభుత్వ లక్ష్యం.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తాం... సమస్యల పరిష్కరానికి చిత్తశుద్ధితో ఉన్నాం.. కక్షసాధింపు మా విధానం కాదు... రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిద్దాం, కలసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రభుత్వం తరపున మంగళవారం మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సాగునీటి ప్రాజెక్టులతోపాటు అన్నిప్రాంతాల సమగ్రాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని ఉద్ఘాటించారు. కర్నూలు జిల్లాలో నేను పాదయాత్ర చేసేటపుడు ఆలూరు నియోజకవర్గంలో 200 వాహనాల్లో కార్మికులు వలసలు వెళ్లటం కనిపించింది. సాగునీటి ప్రాజెక్టులు లేకనే ఆ జిల్లా వెనుకబడింది. ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేసి వలసల నివారణకు కృషి చేస్తున్నాం. 62 సంవత్సరాలు కష్టపడి ఉమ్మడి ఏపీని అభివృద్ధి చేసుకుంటే, ఒకే సంతకంతో రాష్ట్రాన్ని విభజించారు. 2014లో జీరో నుంచి ప్రయాణం ప్రారంభించాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని అప్పట్లో సీఎం చంద్రబాబు చెప్పారు, అమరావతికి సంపూర్ణ మద్దతు అని అసెంబ్లీలో నాటి ప్రతిపక్షనేత చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ వచ్చి రాజధాని అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రతిజిల్లాకు ఒక యాక్షన్ ప్లాన్ ఇచ్చాం. అనంతపురం జిల్లాకు కియా, రెన్యువల్ ఎనర్జీ ప్రాజెక్టులు, కడప, చిత్తూరుకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు తెచ్చాం. ప్రకాశం జిల్లాకు పేపర్ మిల్లు తెస్తే తర్వాత వచ్చిన వారు తరిమేశారు. ఉభయగోదావరి జిల్లాలకు ఆక్వా పరిశ్రమలు, విశాఖకు ఎఎంటిజడ్ తెచ్చారు. గతంలో ఐదేళ్లలో 2సార్లు డిఎస్సీ నిర్వహించి 18వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. కియా, హెచ్‌సిఎల్, కాండ్యుయంట్, జోహో వంటి ఎన్నో పరిశ్రమలు తెచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి పరిశ్రమల మంత్రి గౌతమ్ రెడ్డి శాసనసభ సాక్షిగా.. టీడీపీ ప్రభుత్వ హయాంలో 44వేల పరిశ్రమలు, 6లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చేముందుకు పెన్షన్ రూ.200 ఉండేది. చాలీచాలని పెన్షన్‌ను అప్పట్లోనే ఐదు రెట్లు పెంచి వెయ్యి చేశాం. ఆ తర్వాత రూ.2వేలు చేశాం. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. నిరుద్యోగ భృతి ఇచ్చాం. పసుపుకుంకుమ కింద నగదు సాయంతో మహిళలకు అండగా నిలచాం, ఆదరణ పథకం కింద బీసీలకు పనిముట్లు ఇచ్చాం. ఆక్వా రంగంలో రాష్ట్రాన్ని నెం.1గా నిలిపాం. నేను పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు 25వేల కి.మీ. సీసీ రోడ్లు నిర్మించాను. 35లక్షల వీధిదీపాలు ఏర్పాటుచేశా. భోగాపురం ఎయిర్ పోర్టు పనుల ప్రారంభంతోపాటు, విజయవాడ ఎయిర్ పోర్టు విస్తరణ పనులు చేపట్టామని మంత్రి లోకేష్ వివరించారు.

### ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రానికి తీరని నష్టం

2019లో ప్రజలు ఒక్క చాన్స్ మాయలో పడి వైసీపీకి అధికారం ఇవ్వడంతో రాష్ట్రం ఎంతో రాష్ట్రం నష్టపోయింది. గత ఐదేళ్లలో చెప్పుకోదగ్గ ఒక్క కంపెనీ కూడా రాష్ట్రానికి రాలేదు. ప్రైవేటు రంగంలో పెట్టుబడులు లేవు. ఐదేళ్లలో ఒక్క డిఎస్సీ ఇవ్వలేదు, మీరు మమ్మల్ని ప్రశ్నిస్తారా? జె-ట్యాక్స్ కోసం పీపీఏలు రద్దుచేశారు. అవి కొనసాగించి ఉంటే ఇప్పుడు కరెంటు చార్జీలు పెరిగేవికావు. పీపీఏల రద్దువల్ల ప్రధాన పెట్టుబడిదారులు పారిపోయారు. రాష్ట్రంలో అత్యధిక టాక్స్ చెల్లించే అమర్ రాజాను కక్షసాధింపుతో మూసివేసేయడానికి ప్రయత్నించారు. దీంతో లిథియం అయాన్ బ్యాటరీ యూనిట్ తెలంగాణాకు వెళ్లిపోయింది. తమిళనాడు, కర్నాటక, తెలంగాణాతో పోరాడి ఆ సంస్థను రాష్ట్రానికి తెచ్చాం. రాష్ట్రంలో సరైన కన్వెన్షన్ సెంటర్ లేదనే ఉద్దేశంతో టీడీపీ హయాంలో లులూ సంస్థకు విశాఖలో భూమి కేటాయించాం, ఆ ప్రాజెక్టును కొనసాగించి ఉంటే 25వేలమందికి ఉపాధి లభించేది. గత ప్రభుత్వం వచ్చాక దానిని రద్దు చేశారు. గత పాలకుల వేధింపులతో విసిగిపోయిన లులూ ప్రతినిధులు ఏపీలో తప్ప ఎక్కడైనా పెట్టుబడి పెడతామని చెప్పారు. విధ్వంసక విధానాల వల్ల అంతిమంగా రాష్ట్రం నష్టపోయింది. మేం కష్టపడి ఒక ఫార్చ్యూన్ 500 కంపెనీని తెచ్చాం. గత పాలకులు తీవ్రమైన ఆరోపణలు చేయడంతో అది రాష్ట్రం నుంచి వెళ్లిపోయింది. ఏకపక్ష నిర్ణయాలు, అవినీతి విధానాల వల్ల అనంతపురం నుంచి జాకీ పరిశ్రమ వెళ్లిపోయింది. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండి లాంటివి. అభివృద్ధి చేస్తే పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం అప్పులు తెచ్చి సంక్షేమం చేయడంతో 10లక్షల కోట్ల అప్పుల్లో మునిగాం. ఆ అప్పులపై ప్రస్తుతం నెలకు రూ. 5వేల కోట్లు వడ్డీ కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకటోతేదీ జీతాలు ఇవ్వడానికి కష్టపడాల్సి వస్తోంది. పెన్షన్, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటివి అమలుచేస్తూ సకాలంలో జీతాలు ఇస్తూనే, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెంచాల్సి ఉంది. మాటతప్పం అనిచెప్పి గత పాలకులు అమరావతిపై ప్లేటు ఫిరాయించారు. రాజధాని కోసం అమరావతి రైతులు 1631రోజులు ఆందోళనలు కొనసాగించారు. కొందరు పోలీసు అధికారులు మహిళలను బూటు కాళ్లతో తన్నారు. ఆ ఆందోళనల్లో మేం కూడా పాల్గొన్నాం, చాలా బాధేసింది. మాజీ సీఎం బయటకు రావాలంటే అడ్డంకులు సృష్టించారు. అమరావతిని సర్వనాశనం చేశారు. ఫలితంగా రాష్ట్రానికి చెందిన నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయారు. గత పాలకుల నిర్వాకంతో ఈ రోజు రోడ్లపై గుంతలు పూడ్చడానికే వేలకోట్లు ఖర్చుచేయాల్సి వస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.

### అడుగడుగునా తప్పుడు కేసులు

ఐదేళ్ల అరాచక పాలనలో రాష్ట్రప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ప్రతిపక్ష నాయకులపై ఇష్టారాజ్యంగా కేసులు పెట్టారు. గత ఎనిమిది నెలలుగా మేం ఒక్క తప్పుడు కేసుపెట్టలేదు. వైసీపీ హయాంలో ముఖ్యమంత్రి అసెంబ్లీకి రావాలంటే దారిపొడవునా పరదాలు కట్టేవారు. 80శాతం పోలీసు బందోబస్తు తగ్గించాం. ఎవరైనా దర్జాగా శాసనసభకు వచ్చేలా చేశాం. నాపై 23కేసులు పెట్టారు, హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు. పులివెందులలో దళిత మహిళను హత్యచేస్తే పరామర్శకు వెళ్లిన టీడీపీ నేతలు అనిత, ఎంఎస్ రాజులపై కేసులు బనాయించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీలపైనే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టారు. మాజీ సీఎం ఇంటిచుట్టూ ఐదేళ్లపాటు 144 సెక్షన్ అమలుచేశారు. ఈ రోజు చూడండి, మేం ఎంత సింపుల్ గా ఉంటున్నామో. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగే ప్రాంతాల్లో తప్ప ఎక్కడా 144 సెక్షన్ లేదు. కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు శ్రీశైలం వెళితే పోలీసులు పాత వాసనలు వీడక కమ్యూనిస్టులను గృహనిర్బంధం చేశారు. ఆ సంఘటనను నేను తీవ్రంగా ఖండించాను. హోంమంత్రితో మాట్లాడి వామపక్ష నేతలను స్వేచ్ఛగా వదలాలని కోరాను. గత పాలకులు తుపాకులతో బెదిరించి ఆస్తులు లాగేసుకున్నారు. కాకినాడ పోర్టు స్వాధీనం చేసుకున్న తీరే అందుకు ఉదాహరణ. మేం వచ్చాక కేసు పెడితే పరుగెత్తికొని వచ్చి తిరిగి ఇచ్చేశారు. ఐదేళ్లపాటు గత ప్రభుత్వం మాఫియా మాదిరిగా నడిచింది. మా సభ్యుడు కౌన్సిల్‌లో మాట్లాడినందుకు ఆయన భూములను 22ఎలో పెట్టారు. గత ఐదేళ్లలో లక్ష ఎకరాల భూములను దొంగచాటుగా లాగేసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములు కొట్టేయాలని చూశారు. టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా ప్రైవేటు వ్యక్తిని పెట్టి, కోర్టు పాత్రలేకుండా చేశారు. గతంలో ఒక జడ్జి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇస్తే సోషల్ మీడియాలో అవమానించారు. దీనిపై ఇప్పటికీ సీబీఐ విచారణ జరుగుతోంది. నా తల్లిని, నన్ను, శాసనమండలి చైర్మన్ షరీఫ్ ను అవమానించారు. నా వద్ద ఆధారాలు కూడా ఉన్నాయి. టీడీపీ కార్యకర్తలు దేవాలయంలా భావించే మా పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడిచేశారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడిచేసి కార్లను తగులబెట్టారు. ఐదేళ్లపాటు అడ్డగోలుగా దోచుకున్న మద్యం కుంభకోణంపై విచారణ జరుగుతోంది. కల్తీమద్యంతో పేదల ప్రాణాలతో చెలగాటమాడారు. కల్తీ మద్యం తాగి లివర్ పాడై గత ఐదేళ్లలో ఎంతోమంది చనిపోయారు. ప్రస్తుతం ఎంక్వయిరీ కొనసాగుతోంది. పూర్తిస్థాయి విచారణ జరిపి అన్ని వివరాలు బయటపెడతామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### ఎస్సీ, ఎస్టీ, బీసీలపై యథేచ్ఛగా దాడులు

గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాలపై విచ్చలవిడిగా దాడులు జరిగాయి. ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన కారుడ్రైవర్ ను చంపేసి డోర్ డెలివరీ చేశారు. మాస్క్ అడిగినందకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి, పిచ్చివాడ్ని చనిపోయేలా చేశారు. తన అక్కను వేధించవద్దన్నందుకు అమర్‌నాథ్ గౌడ్ అనే బీసీ బాలుడి నోట్లో కాగితాలు కుక్కి పెట్రోలు పోసి తగులబెట్టారు. ఇసుక గురించి మాట్లాడినందుకు వరప్రసాద్ అనే దళిత యువకుడికి గుండుకొట్టారు. కల్తీ మద్యంపై ప్రశ్నించినందుకు పుంగనూరులో ఓంప్రతాప్ అనే దళిత యువకుడ్ని హత్యచేశారు. ఇక బాబాయిని ఎలా చంపారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. నంద్యాలలో దొంగ అనే ముద్ర వేయడంతో అబ్దుల్ సలాం కుటుంబం మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుంది. ఇవన్నీ చూసి పారిశ్రామికవేత్తలు ఏపీలో అడుగుపెట్టాలంటే భయపడే పరిస్థితికి తెచ్చారు. ఎన్‌ఆర్‌ఐలు రాష్ట్రానికి రావాలంటే వణికిపోయారు. అప్పట్లో ఎంపీగా ఉన్న రఘురామకృష్ణరాజుపై దాడి ఘటనను రాష్ట్ర ప్రజలందరం కళ్లారా చూశాం. విధ్వంసక పాలనతో రాష్ట్రంలోని లక్షలాది యువత ఉద్యోగాల్లేక పొరుగు రాష్ట్రాలకు వలసలు వెళ్లారు. ఆ పరిస్థితుల్లో ప్రజలకు మేమున్నామని చంద్రబాబు, పవనన్న, నరేంద్రమోదీ భరోసా ఇవ్వడంతో 94శాతం ఓట్లు, 164 సీట్లతో ప్రజాప్రభుత్వం ఏర్పాటైంది. మాపై బాధ్యత పెరిగింది. అనునిత్యం ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నాం, ఎవరిపైనా దొంగకేసులు పెట్టడంలేదు. ఏపీ బ్రాండ్ పునరుద్ధరణకు అహర్నిశలు కష్టపడుతున్నాం. 2019లో జీరోతో పాలన ప్రారంభిస్తే, 2024లో మైనస్ నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభించాం. పెట్టుబడుల కోసం పారిశ్రామికవేత్తల వద్దకు వెళుతుంటే మళ్లీ జగన్ రారనే గ్యారంటీ ఇవ్వాలని అడుగుతున్నారని మంత్రి లోకేష్ వివరించారు.

### సూపర్ -6 హామీలను అమలుచేసి తీరుతాం

సూపర్ -6 హామీలపై నేను స్పష్టంగా చెబుతున్నా. ఇచ్చిన మాట ప్రకారం ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు సాధిస్తాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కల్పిస్తామని చెప్పాం. గత ఎనిమిది నెలల్లో 6.5లక్షల కోట్లు పెట్టుబడులు రప్పించాం. వీటిద్వారా 4.5 లక్షల ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇది తొలి అడుగు మాత్రమే. ఎన్‌టిపిసి, బిపిసిఎల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా రెన్యువబుల్ పవర్, నక్కపల్లి బల్క్ డ్రగ్, రైల్వే జోన్, రిలయన్స్ సిబిజి ప్లాంట్ వంటివి ముందుకొచ్చాయి. టిసిఎస్ రెండునెలల్లో విశాఖ మిలినీయం టవర్స్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. మెగా డిఎస్సీలో భాగంగా 16347 టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించాం. నిరుద్యోగ టీచర్లకు టెట్ నిర్వహించాం. కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా డిఎస్సీ నిర్వహణ జాప్యమైంది. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అయిన వెంటనే డిఎస్సీ నిర్వహిస్తాం. ఏప్రిల్, మేల్లో ఎంపిక ప్రక్రియ పూర్తిచేసి ఈ విద్యాసంవత్సరంలోనే కొత్త ఉపాధ్యాయులు స్కూళ్లకు వచ్చేలా చేస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లోకి అడుగుపెట్టాం. బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ కోసం ముఖ్యమంత్రి నేతృత్వంలో మేం దావోస్ వెళ్లాం. అక్కడ పారిశ్రామికవేత్తలు

- (మిగతా వివరాలు 6లో)

## పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం

# జోడెద్దుల్లా అభివృద్ధి, సంక్షేమం!

(5వ పేజీ తరువాయి)

మాజీ సీఎం జగన్ మళ్లీ రారని గ్యారంటీ ఇస్తే వస్తామని చెప్పారు. పెన్షన్ గురించి ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు, గత ప్రభుత్వం పెన్షన్ రూ.1000 పెంచడానికి ఐదేళ్లు తీసుకుంటే, మేం ఒకేసారి వెయ్యి పెంచాం. వికలాంగుల పెన్షన్ రూ.6వేలు చేశాం. పెన్షన్ల కోసమే రూ.50వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం, అదీ మా చిత్తశుద్ధి. ప్రతి ఏటా 3 ఉచిత గ్యాస్ సిలండర్ల పథకాన్ని ప్రారంభించాం, తొలివిడతలో కోటి కుటుంబాలకు ఉచిత సిలండర్లు ఇచ్చాం. అర్హులైన వారందరికీ ఉచిత గ్యాస్ అమలుచేసేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### తల్లికి వందనం అమలు చేస్తాం

ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే నెలల్లో తల్లికి వందనం అమలు చేస్తాం. ఇందులో ఎటువంటి అపోహలకు తావులేదు. గత ప్రభుత్వం 2019 మే లో అధికారంలోకి వచ్చినా ఒకట్రెండు మినహా అన్ని కార్యక్రమాలను తర్వాత సంవత్సరం ఏప్రిల్ లోనే అమలు చేసింది. హామీల విషయంలో మేం వెనకడుగు వేయం, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి తీరుతాం. మేం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలు రద్దు చేశాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, చెత్తపన్ను రద్దు చేశాం. జిఓ 117కి ప్రత్యామ్నాయం తెస్తున్నాం. ఐదున్నరగంటలపాటు టీచర్స్ యూనియన్లతో చర్చించాం. 99శాతం సమస్య పరిష్కరించాం. గత పాలకుల మాదిరిగా మేం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఉపాధ్యాయులతో చర్చించాకే ఏ నిర్ణయమైనా తీసుకుంటున్నాం. గత ప్రభుత్వం పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుచేసింది. అంతకుముందు మేం అమలుచేసిన ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేశారు. మళ్లీ మేం ఇటీవల ప్రారంభించాం. అత్యంత సున్నితమైన విద్యారంగంలో అనాలోచితమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఎలాంటి వివరాలు లేకుండా ఐబికి రూ.15కోట్లు ఇచ్చేశారు. ఇందుకు సంబంధించి షార్ట్ డిస్కషన్ పెడితే త్వరలో వివరాలు ఇస్తా. సిబిఎస్ఇ ఎగ్జామ్స్ కఠినంగా ఉంటాయి. అమలు చేయాలంటే మూడేళ్లు పడుతుంది. ఉపాధ్యాయులకు బేసిక్ ట్రైనింగ్ లేకుండా ఒకేసారి అమలుచేయడంతో 90శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. దీనిని ఏకపక్షంగా కొనసాగిస్తే ఆడపిల్లలను బడి మాన్పిస్తారు. విద్యాశాఖలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం తెచ్చింది నాడు టీడీపీనే. గత పాలకుల నిర్ణయాల వల్ల ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45లక్షల నుంచి 33.4లక్షల మందికి తగ్గిపోయింది. ప్రభుత్వ విద్యకు 12లక్షల మంది విద్యార్థులు దూరమయ్యారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? రాజకీయ నేతల ప్రమేయం లేకుండా టీచర్ల ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తెస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### పారదర్శకంగా విద్యావ్యవస్థలో సంస్కరణలు

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా విద్యావ్యవస్థలో సంస్కరణలు అమలుచేస్తున్నాం. 15ఏళ్ల తర్వాత ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు చేపట్టాం. కొన్ని నిర్ణయాలను ప్రజలు వద్దంటే వెనక్కి తీసుకున్నాం. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం అమలుచేస్తున్నాం. సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు సహా సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నాం. విద్యాశాఖను రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. ఎక్కడా రాజకీయనేతల ఫోటోలు ఉండకూడదని నిర్ణయం తీసుకున్నాం. నా ఫోటో, ముఖ్యమంత్రి ఫోటో కూడా ఉండకూడదని స్పష్టంగా ఆదేశాలిచ్చాం. గతంలో పిల్లలకు ఇచ్చే టెక్స్ట్ బుక్ లో కూడా ఫోటోలు ఉండేవి, అవన్నీ తీసేసాం. గతంలో మాదిరిగా కోడిగుడ్డు, బెల్టులపై మా పేర్లు లేవు. తప్పుడు ప్రచారానికి దిగుతున్న బ్లూమీడియాపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేశాం. తప్పుడు ప్రచారాలపై సీరియస్ యాక్షన్ తీసుకోవాల్సి ఉంది. రాష్ట్రంలో ఒక్క స్కూలు కూడా మూయకూడదని నిర్ణయం తీసుకున్నాం. ప్రతి పంచాయితీలో మోడల్ ప్రైమరీ స్కూలు ఉండాలని నిర్ణయించాం. త్వరలో లీడ్ స్కూల్స్ రాబోతున్నాయి. మొదటిది మంగళగిరిలో ప్రారంభిస్తాం. తర్వాత రాష్ట్రం మొత్తం అమలుచేస్తాం. ఒక క్లాస్‌కు ఒక టీచర్ తప్పనిసరిగా ఉండాలన్నది మా విధానం. ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలను రాబోయే ఐదేళ్లలో వరల్డ్ క్లాస్ స్కూళ్లుగా తయారుచేస్తాం. అద్భుతమైన టీచర్లు ఉన్నారు, సర్కారు విద్యను మెరుగుపర్చేందుకు ఉపాధ్యాయులు నిబద్ధతతో ఉన్నారు. గత ప్రభుత్వం టీచర్లను వేధించింది. ఇప్పుడు మాకు యూనియన్లు సహకరిస్తున్నాయి, ప్రభుత్వ విద్యావ్యవస్థకు పూర్వవైభవం తెస్తామని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

### యూనివర్సిటీలను రాజకీయవేదికగా మార్చారు

గత పాలకులు యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారు. ఆంధ్రావర్సిటీ మాజీ వీసీ ప్రసాదరెడ్డి, ఎఎన్‌యు వీసీ రాజశేఖర్ వైకాపా కార్యకర్తల్లా పనిచేశారు. విక్రమ సింహపురి వర్సిటీ వీసీ సుందరవల్లి.. రాజారెడ్డి బంధువు. శ్రీ వెంకటేశ్వర వర్సిటీలో పెద్దిరెడ్డి బంధువు శ్రీకాంత్ రెడ్డిని వీసీగా నియమించారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా. యూనివర్సిటీ వీసీ పదవులకు దేశవ్యాప్తంగా 500మంది దరఖాస్తు చేశారు. విద్యావేత్తలనే వీసీలుగా నియమించాం. ఆంధ్రా యూనివర్సిటీకి వీసీగా నియమితులైన రాజశేఖర్ ఐఐటి ఖరగ్ పూర్ నుంచి వచ్చారు. జెఎన్‌టియు కాకినాడ వీసీగా ఎన్ఐటి వరంగల్‌లో పనిచేసిన ప్రసాద్ వచ్చారు. యోగి వేమన యూనివర్సిటీకి హైదరాబాద్ వర్సిటీనుంచి ప్రకాష్ బాబు వచ్చారు. సింహపురి యూనివర్సిటీకి ఢిల్లీ టెక్నాలజికల్ యూనివర్సిటీ నుంచి శ్రీనివాసరావు విసిగా వచ్చారు. రాయలసీమ వర్సిటీకి సీనియర్ కెమికల్ ఇంజనీర్ బసవరాజ్‌ని వీసీగా నియమించాం. చరిత్రలో తొలిసారిగా నన్నయ వర్సిటీకి ఎస్టీ సామాజికవర్గానికి చెందిన ప్రసన్నశ్రీని వీసీగా నియమించాం. ఆమెను కేవలం సామాజికవర్గపరంగా మేం నియమించలేదు. ఆమె రాష్ట్రపతి అవార్డు గ్రహీత. సర్దార్ పటేల్ వర్సిటీలో పిహెచ్‌డి చేశారు. విద్యారంగంలో 38ఏళ్లు సేవలు అందించిన ఆమెను వీసీగా తీసుకున్నాం. జల్లెడబట్టి ప్రతిభకలవారిని ఎంపికచేశాం. ఇందులో ఎవరూ మా బంధువులు లేరు. ప్రభుత్వ వర్సిటీలకు పూర్వవైభవం తేవాలని, ప్రస్తుతం 9వ స్థానంలో ఉన్న ఎన్ఐఆర్ఎఫ్ 3వస్థానానికి తేవాలని, క్విఐఎస్ గ్లోబల్ ర్యాంకులో టాప్ 100లో స్థానం సంపాదించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఆ దిశగా మేం ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నాం. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కూల్ కిట్స్, తదితరాలకు సంబంధించి గత పాలకు రూ.4,300 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. ఆ బకాయిలు ఇవ్వబోమని మేం చెప్పడం లేదు. తొలివిడత ఫీజు రీయింబర్స్ ఇటీవల విడుదల చేశాం. త్వరలో పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేస్తాం. విదేశీ విద్య కార్యక్రమాన్ని అమలుచేస్తానని యువగళంలో హామీ ఇచ్చా. ఆ హామీకి నేను కట్టుబడి ఉన్నా. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలు బాగా చదవాలి, జీఆర్ రేషియో పెరగాలి, వారికి మంచి ఉద్యోగాలు రావాలన్నదే మా లక్ష్యం. వారికి రాష్ట్రంలోనే ఉద్యోగావకాశాలు కల్పించే బాధ్యత మేం తీసుకుంటామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం

మండలిలో ఒక సభ్యురాలు కేంద్రాన్ని కించపర్చేవిధంగా సభలో మాట్లాడారు, ఆమె మాట్లాడింది తప్పు. కేంద్ర సహకారం చాలా అవసరం. దారితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టే లక్ష్యంతో చంద్రబాబు, పవనన్న బేషరతుగా కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి ఈరోజు చర్చ జరగాలి. గతంలో వాజ్ పేయి ప్రధానిగా, చంద్రబాబు సీఎంగా



ఉన్నపుడు స్టీల్ ప్లాంట్ ను కాపాడింది ఎన్‌డిఎ ప్రభుత్వమే. రూ.1300 కోట్లు ఇచ్చి రక్షించారు. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అనే నినాదంతో స్టీల్‌ప్లాంట్ ఏర్పడింది. కేంద్రప్రభుత్వం రూ.11వేలకోట్లు, రాష్ట్రప్రభుత్వం రూ.2,800 కోట్లు కలిసి సుమారుగా రూ.14వేల కోట్లు ఇచ్చి రీ క్యాపిటలైజ్ చేసి స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకున్నాం. ఐదేళ్లపాటు అధికారంలో ఉన్నవారు ఏనాడు స్టీల్‌ప్లాంట్‌ను పట్టించుకోలేదు. నా శాఖ కాకపోయినప్పటికీ నేను కేంద్ర మంత్రి కుమారస్వామితో ఆరేడు సార్లు చర్చలు జరిపాను. అందరం కలసి సాధించుకున్నాం. అది ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. గత ప్రభుత్వ హయాంలో వరద వచ్చి పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయింది. మేం వచ్చాక ఆర్ అండ్ ఆర్ కింద పోలవరం నిర్వాసితులకు వెయ్యి కోట్ల రూపాయల రాబట్టాం. గతంలో మా ప్రభుత్వ హయాంలో 72శాతం ప్రాజెక్టు పనులు పూర్తిచేస్తే, గత ప్రభుత్వం కేవలం 5శాతం పనులు మాత్రమే చేసింది. అమరావతిలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభించేందుకు కేంద్రం నిధులు ఇచ్చింది, మూడేళ్లలో కోర్ క్యాపిటల్ ఏరియా నిర్మాణం పూర్తిచేస్తాం. కొత్త అసెంబ్లీ, కౌన్సిల్‌కు వెళ్లాలని అందరికీ ఉంది. గత పాలకులు రైల్వే జోన్‌కు కనీసం భూమి కేటాయించలేదు. ప్రజాప్రభుత్వం వచ్చాక భూములు కేటాయించాం. రైల్వేజోన్ పనులు ప్రారంభించాం. పవనన్న నేతృత్వంలో ఎప్పుడూ లేనివిధంగా గ్రామసభలు జరిగాయి. రికార్డు సృష్టించాం. వైసీపీ సర్పంచులకు ఉన్న గ్రామాలకు కూడా పవనన్న నిధులు ఇచ్చారు. అది మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌కు మ్యాచింగ్ నిధులు ఇవ్వకుండా ఆపేస్తే పవనన్న వెళ్లి కేంద్రంతో మాట్లాడి మళ్లీ దారిలో పెట్టే బాధ్యత తీసుకున్నారు. నేను ఇండియా, పాక్ మ్యాచ్‌కి దుబాయ్ వెళ్లా. దానిని కూడా ఎగతాళి చేశారు. అక్కడ ఐసీసీ చైర్మన్‌ను కలిశా. ఏపీలో క్రికెట్ అభివృద్ధి గురించి ఆయనతో చర్చలు జరిపా. అహ్మదాబాద్ తరహాలో అమరావతిలో అతిపెద్ద స్టేడియం నిర్మిస్తాం. అమరావతిలో స్పోర్ట్స్ సిటీ వస్తుంది. గ్రామస్థాయి నుంచి క్రికెట్, ఇతర క్రీడలను ప్రోత్సహిస్తాం. గ్రూప్ -2 విషయంలో మేం పోరాడాం. పరీక్షలు వాయిదా వేయాలని సీఎం లేఖ రాసినా ఏపీపీఎస్సీ పరీక్షలు యథావిధిగా నిర్వహించిందని మంత్రి లోకేష్ వివరించారు.

### వాట్సాప్ ద్వారా పౌరసేవలకు శ్రీకారం

పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వివిధ సర్టిఫికెట్ల కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా 161ప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారా అందించేలా విప్లవాత్మక చర్యకు శ్రీకారం చుట్టాం. రాబోయే రోజుల్లో ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా 500 రకాల సేవలను ఫోన్ ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటాం. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని నెక్స్ జన్ సంస్కరణలను అమల్లోకి తెస్తాం. మంగళగిరిలో ఎంపిటిసి ఎన్నికల్లో ఏకైక దూదేకుల మహిళ గెలిస్తే కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా వేధించారు. ఎంపిటిసిల్లో మెజారిటీ లేకపోయినా ఎంపిపి పదవి కైవసం చేసుకునేందుకు క్యాస్ట్ సర్టిఫికేట్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. ఇకపై ఇటువంటి ఇబ్బందులు ఉండకూడదని నేను ఆనాడే నిర్ణయం తీసుకున్నా. మున్ముందు ఒక యాప్‌తో ప్రజల సమస్యలు నేరుగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. ఇటీవల ఇంటర్ హాల్ టిక్కెట్లు వాట్సాప్ ద్వారా డెలివరీ చేశాం. విజనరీకి, ప్రిజనరీకి మధ్య తేడా సభ్యులకు తెలియాలి. విజన్ 2020 అంటే ఆ రోజుల్లో కొందరు ఎగతాళి చేశారు. ఇప్పుడు హైదరాబాద్ వెళ్లి చూడమనండి. శంషాబాద్ ఎయిర్‌పోర్టు, మెట్రో రైలు, ఐఎస్‌బి, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటివన్నీ విజన్ – 2020లో భాగంగా వచ్చినవే. నాయకుడికి విజన్ ఉంటేనే ఇలాంటివన్నీ సాధ్యం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా మొదటి సంవత్సరంలో 12.5 వృద్ధి రేటు చూపించామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### డబుల్ ఇంజన్ సర్కారు వల్లే అభివృద్ధి!

విజన్– 2047 ఎందుకు సాధ్యం కాదు, 15శాతం వృద్ధిరేటు సాధించి చూపిస్తాం. ప్రపంచంలో భారత్ ఒకటి లేదా రెండు స్థానాల్లో ఉండాలని ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని నిర్ణయించారు. సింగపూర్ అనేది ఒకప్పుడు చిన్న మత్స్యకార గ్రామం, ఈ రోజు ప్రపంచంలో నెం.1 అయింది. విజన్ – 2020 ఆలోచనే సింగపూర్ నుంచి వచ్చినదే. సీఎంగా పనిచేసిన వ్యక్తి విజన్‌ను ఎగతాళి చేస్తున్నారు. విజన్– 2020 ఫలితాలు ఆయనకు కన్పించడం లేదా? చంద్రబాబు ఆనాడు వేసిన పునాదే నేటి హైదరాబాద్ అభివృద్ధికి కారణం. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తూ పనిచేశాయి. అమరావతి విషయంలో గత పాలకుల చర్యలవల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. కర్నూలులో హైకోర్టు బెంచి కోసం మేం పనిచేస్తున్నాం. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు కర్నూలుకు హైకోర్టు బెంచి తెచ్చి తీరుతాం, అది మా నిబద్ధత. మాకున్న చిత్తశుద్ధి. నేను గర్వంగా చెబుతున్నా. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారు నడుస్తోంది. కేంద్రంలో మోదీ, ఇక్కడ చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోంది. ఎన్‌టిపిసి గ్రీన్, 90వేల కోట్ల బిపిసిఎల్ రిఫైనరీ.. డబుల్ ఇంజన్ సర్కారు వల్లే వచ్చాయి. ఎన్‌డిఎలో భాగస్వాములు కావడం వల్లే పెద్దఎత్తున అభివృద్ధి చేసుకోగలుగుతున్నామని మంత్రి లోకేష్ వివరించారు.

### ప్రతిపక్ష హెూదా ఎలా ఇవ్వమంటారు?

ప్రతిపక్ష హెూదా గురించి సభ్యులు చర్చకు తెచ్చారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్లమెంటు గైడ్ లైన్స్‌ను మనం అనుసరించాల్సి ఉంది. ఇందులో లోక్‌సభ స్పీకర్ డైరెక్షన్స్‌లో కండీషన్స్ ఫర్ రికగ్నిషన్ పేజి నెం.62లో 121సి పాయింట్లో టోటల్ నెంబర్ ఆఫ్ హౌస్‌లో పదో వంతు ఉంటేనే ప్రతిపక్షహెూదా ఇవ్వాలని స్పష్టంగా ఉంది. మాజీ ముఖ్యమంత్రికి పార్లమెంటు గురించి తెలియదేమో. అసెంబ్లీకి సంబంధించి కూడా అటువంటి నిబంధనలే ఉన్నాయి. పేజి నెం.19లో 56వ అంశంలో అదేతరహా నిబంధనలు పొందుపర్చబడి ఉన్నాయి. మాజీ ముఖ్యమంత్రి 2019 జూన్ 13న అసెంబ్లీలో మాట్లాడుతూ.. చంద్రబాబుకి 23మంది శాసనసభ్యులు ఉన్నారు, ఐదుగురిని లాగేస్తే 17లేదా 18మంది ఉంటారు, అప్పుడు ఆయనకు ప్రతిపక్ష నాయకుడి హెూదా ఉండదని సభ్యుల సాక్షిగా చెప్పారు. ఈ రోజు ఏవిధంగా మీరు ప్రతిపక్ష హెూదా అడుగుతారు? ప్రభుత్వ విధానాలతో విభేదించి గతంలో పలు సందర్భాల్లో మేం కూడా నిరసన తెలిపాం. గవర్నర్‌పై మేం కాగితాలు విసరలేదు. ఏపీ చరిత్రలో ఇలా చేయడం చరిత్రలో రెండోసారి. గతంలో ఏపీ విభజన సమయంలో అలా జరిగింది. గవర్నర్‌ను గౌరవంగా మనం పిలుచు కున్నాం, మన విజ్ఞప్తి మేరకు ఆయన ప్రసంగించారు. సమస్యలపై డిబేట్ చేయండి. ఈ రోజు వారు సభలో లేరు, పారిపోవడం కరెక్టుకాదు. వీసీల విషయంలో వారు కోరిన విధంగా ఫైళ్లు తెప్పించి పరిశీలిస్తా, ఆరోపణలు నిజమైతే విచారణ చేపడతాం. స్వప్రయోజనం కోసం తప్ప ప్రజాసమస్యలపై వారికి చిత్తశుద్ధి లేదు. చిన్నచిన్న తప్పులు జరిగితే సరిదిద్దుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అసెంబ్లీ, కౌన్సిల్ లో సమస్యలపై చర్చ జరగాలి. గవర్నర్ ప్రసంగంలో సూపర్ – 6 అంశాన్ని ప్రస్తావించారు. పేజి నెం.2లో ప్రజాసంక్షేమం కోసం సూపర్ – 6 అమలుచేస్తామని స్పష్టంగా చెప్పారు. పాదయాత్రలో విద్యాపరంగా ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం. రాబోయే రోజుల్లో స్వర్ణాంధ్ర సాధనకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# రిలయన్స్ సీబీజీ ప్లాంట్ల ప్రక్రియ వేగవంతం

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశం
- భూ కేటాయింపులు, మౌలిక వసతులపై సమీక్ష
- ప్లాంట్ల ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తాం
- తద్వారా 2.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు
- బంజర భూముల్లో రైతులకు అదనపు ఆదాయం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో మరిన్ని పెట్టుబడులు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయబోయే 500 కంప్రెస్ట్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు ఆదేశించారు. సీబీజీ ప్లాంట్ల నిర్మాణానికి సంబంధించి రిలయన్స్ ప్రతినిధులు, ఇంధన శాఖ అధికారులతో సచివాలయంలో మంగళవారం మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు. సీబీజీ ప్లాంట్ల నిర్మాణానికి సంబంధించి రూ.65,000 కోట్లు పెట్టుబడి పెట్టడానికి రిలయన్స్ సంస్థ గతంలోనే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో ప్లాంట్ల నిర్మాణం ప్రారంభానికి అవసరమైన సంస్థాగత చర్యలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో తొలి దశలో ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో బంజరు భూముల్లో సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని మంత్రి రిలయన్స్ ప్రతినిధులకు సూచించారు. ఈ క్రమంలో ప్రకాశం, పల్నాడు జిల్లాల కలెక్టర్లతో భూ కేటాయింపుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయానికి అనుకూలంగా లేని బంజర భూములను గుర్తించాలని కోరారు. ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం చేకూ రుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రిలయన్స్ ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు కావాల్సిన భూ అనుమతులకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కూడా చర్చించినట్లు చెప్పారు. క్లీన్ ఎనర్జీ దిశగా ఏపీని దేశంలోనే మొదటి స్థానంలో నిలపడానికి సంబంధించి రిలయ న్స్ సంస్థకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా వ్యాపార అనుకూలమైన ఇండస్ట్రియల్ పాలసీని తీసు కొచ్చామని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ప్లాంట్ల నిర్మా ణం వెంటనే ప్రారంభించాలని, దానికి అవసరమైన భూ కేటాయింపులు, మౌలిక వస తులతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

**ప్లాంటుతో 2.5 లక్షల మందికి ఉపాధి**

సీబీజీ ప్రాజెక్టుల నిర్మాణంతో రాష్ట్రంలోని 2.5 లక్షల నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని వివరించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా అన్ని అనుమతులు వేగంగా మంజూరు చేయడం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా నిలపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, రాష్ట్రంలోని అనుకూల పరిస్థితులతో రిలయన్స్‌తో పాటు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయని వివరిం చారు. పారిశ్రామిక అనుకూల పాలసీలతో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు వివిధ ప్రాజెక్టులను ఏపీలో ఏర్పాటు చేయడానికి వస్తున్నాయని వెల్లడించారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపే లక్ష్యంతో ముందుకు వెళ తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వ్యాపార అనుకూల సంస్కరణ లను అమలు చేస్తున్న నేపథ్యంలో రిలయన్స్ సంస్థ ఏపీలో ఏర్పాటు చేసే సీబీజీ ప్లాం ట్ల నిర్మాణ ప్రక్రియను సాధ్యమైనంత వేగవంతం చేయాలని ఆ సంస్థ ప్రతినిధులకు మరోసారి సూచించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ప్రతినిధులతో పాటు ఇంధన శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో చట్టసభలకు దొంగలు, మట్టి మాఫియా



- ఐదేళ్లలో వ్యవస్థలను సర్వ నాశనం చేశాడు
- ప్రతిపక్ష హోదా కోసం నేడు నినాదాలు సిగ్గుచేటు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన వారికి బుద్ధి చెబుదాం
- కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించుకుందాం
- గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర
- విద్యావంతుల గొంతు వినిపిద్దాం: మంత్రి వాసంశెట్టి

పామర్రు(చైతన్యరథం): శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించు కుని రాష్ట్రాన్ని అధ్వానంగా మార్చిన వారికి గుణపాఠం చెబుదామని గనులు, భూగర్భ వన రులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. పామర్రు నియోజకవర్గం తొట్లవ ల్లూరు మండల పార్టీ కార్యాలయం, అవనిగడ్డ చల్లపల్లి వివేకానంద డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి పాల్గొన్నారు. విభజన జరిగిన తర్వాత రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చేసిన ప్రయత్నాలను జగన్‌రెడ్డి నాశనం చేశాడని ధ్వజమెత్తారు. నదుల అనుసంధానంతో నీటిని కాపాడుకునేందుకు కట్టిన పట్టిసీమను దండగ అన్నారు. నాటి చంద్రబాబు చొరవతోనే నేడు కృష్ణా డెల్టా పచ్చగా ఉంది. పోలవరం, అమరావతి సహా అన్ని రకాల పనులను నిలిపివేసి అభివృద్ధికి విఘాతంగా మారాడని మండిపడ్డారు. బూత్‌ల వారీగా ఓటర్లను గుర్తించి ప్రతి ఓటు కూడా కూటమి అభ్యర్థికి నమోదు అయ్యే లా చూడాలని సూచించారు. చివరి ఓటు పోలయ్యే వరకు కూడా ఏజెంట్లు అందుబా టులో ఉండాలని చెప్పారు. విద్య, ఉద్యోగాల కోసం బయటకు వెళ్లిన వారిని స్వగ్రామా లకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు పంటను మిల్లుకు తర లించిన 24 గంటల్లోనే డబ్బులు జమచేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. కాలువలు, డ్రైన్ల పనులు ఇప్పటికే పూర్తి చేశాం. ఏప్రిల్లోనే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకు న్నాం. నీటి సంఘాలు ఏర్పాటు చేసుకుని రైతాంగానికి తోడుగా నిలుస్తున్నామని చెప్పా రు. కేసులు విచారిస్తున్న అధికారుల బట్టలు ఊడదీస్తానని జగన్ బెదిరించడం సిగ్గుచే టు. ప్రజలు గుడ్డలూడదీస్తే ప్రతిపక్ష హోదా కావాలంటూ అరిచి గగ్గోలు పెడుతున్నావ్. గవర్నర్ చదువుతున్నప్పుడు.. ప్రతిపక్ష హోదా కావాలంటూ బాయ్‌కాట్ చేయడం సిగ్గుచేటు. ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా అసెంబ్లీలో వచ్చి అడగడానికి సిగ్గుండాలని హితవు పలికారు. జగన్‌రెడ్డి హయాంలో అసెంబ్లీ లో బూతులు మాట్లాడే వారు.. బియ్యం దొంగలు, మట్టి మాఫియా లీడర్లను మండలికి పంపి జిల్లా ప్రతిష్టను దెబ్బతీశా రని మండిపడ్డారు. కానీ నేడు జిల్లాను, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో చంద్ర బాబు పనిచేస్తున్నారు. కృష్ణా డెల్టాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిం చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉంది. నదులన్నిటినీ అనుసంధానించేలా ప్రణాళిక రచిస్తున్నాం. గ్రామీణ ప్రాంతా ల్లో సిమెంట్ రోడ్లేశాం. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ లాంటి సంక్షేమ పథకాలను ప్రారంభించబోతు న్నట్లు చెప్పారు.

**విద్యావంతుల గొంతు మండలిలో వినిపిద్దాం**

మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా వంతుడైన ఆలపాటి రాజాను గెలిపించి పట్టభద్రుల గొంతును మండలిలో విని పిద్దామని పిలుపునిచ్చారు. ఆలపాటి రాజాను ఏవిధంగా గెలిపించాలి ఎన్నికల్లో ఎలాంటి వ్యూహాలు రచించాలి పట్టభద్రు లను ఏ విధంగా కలవాలి వంటి విషయా లపై అవగాహన కల్పించారు. అలాగే పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగుల సమస్య పరిష్కారానికి మండలిలో తన గొంతు ప్రభుత్వానికి వినిపించాలంటే రాజా గెలుపు ఎంతో అవశ్యమన్నారు. ఆయ నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రశ్నోత్తరాల సమాచారం సిద్ధం చేయాలి



- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- సచివాలయంలో అధికారులతో సమీక్ష

అమరావతి(చైతన్యరథం): ప్రస్తుతం అసెంబ్లీ జరుగుతున్న నేపథ్యంలో ప్రశ్నోత్తరా లకు సంబంధించిన సమాచారాన్ని సిద్ధం చేయాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనే యస్వామి సమీక్ష నిర్వహించారు. వెలగపూడి సచివాలయంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారులతో మంగళవారం మంత్రి సమావేశమై ఆ శాఖకు సంబంధించి పలు అం శాలపై చర్చించారు. ప్రస్తుతం అసెంబ్లీ జరుగుతున్న నేపథ్యంలో ప్రశ్నోత్తరాలకు సం బంధించిన సమాచారాన్ని సిద్ధం చేయాలని సూచించారు. గురుకుల విద్య, పీఎంఏజేవైపై నిధులు, ఉచిత డీఎస్సీ కోచింగ్ వంటి అంశాలపై మంత్రి సమీక్షించారు. వీటితో పాటు విజయవాడ నగరంలోని అంబేద్కర్ స్మృతి వనం పైనా ఏపీ ఐఐసీ అధికారులతో చర్చిం చారు. ఈ సమీక్షలో సాంఘిక సంక్షేమ శాఖ కార్య దర్శి ఎం.ఎం.నాయక్, డిప్యూటీ డైరె క్టర్ లావణ్య వేణి, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఫైబర్‌నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య



అమరావతి (చైతన్యరథం): ఏపీ ఫైబర్ నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సోమవారం ఫైబర్ నెట్ చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఫైబర్ నెట్ ఎండీ దినేష్ కుమార్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో కొత్త ఎండీగా ప్రవీణ్ ఆదిత్యను నియమించింది.

చైతన్యరథం

# 15 ఏళ్లు అధికారంలో ఎన్డీఏ కూటమి

- మేము విడిపోతే ప్రజలకు ద్రోహం చేసినట్లే
- బూతులు, గొడవలకు పర్యాయపదంగా వైసీపీ నేతలు
- వీళ్లను తట్టుకుని నిలబడ్డ చంద్రబాబుకు హ్యాట్సాఫ్
- వైసీపీ తీరుపట్ల గవర్నర్‌కు క్షమాపణలు చెబుతున్నాం
- శాసనసభలో డిప్యూటీ సీఎం పవన్



అమరావతి(చైతన్యరథం): వైసీపీ నేతలు గొడవలు, బూతులకు పర్యాయపదంగా మారిపోయారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సమయంలో వైసీపీ నేతల విధ్వంసం చూస్తే.. వివేకా హత్య గుర్తొచ్చిందని అన్నారు. గవర్నర్ ప్రసంగిస్తుంటే వైసీపీ నేతలు అలా ప్రవర్తించవచ్చా అని ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా మంగళవారం పవన్ మాట్లాడారు. ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబు ఎలా తట్టుకుని నిలబడగలిగారా అని.. సోమవారం నాటి ఘటన తర్వాత నాకనిపించింది. ఆయనకు హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి. సభలో గొడవ చేసిన వైసీపీ నేతలు.. గవర్నర్ ఇదే .. సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడగలిగేవారా అని పవన్ ప్రశ్నించారు. చట్టాలు చేయాల్సిన వారే వాటిని ఉల్లంఘిస్తే ఎలా? సభలో గొడవ చూస్తుంటే. వైసీపీ విధ్వంస విధానాలు గుర్తొచ్చాయి. ప్రజావేదిక కూల్చివేసిన తీరు, 200 పైచిలుకు ఆలయాలు కూల్చివేత, డాక్టర్ సుధాకర్ చనిపోయిన విధానం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు, సుప్రీంకోర్టు జడ్జికి వ్యతిరేకంగా లేఖ రాయడం, హైకోర్టు న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో విమర్శలు చేయడం, పత్రికాధిపతులపై దాడులు, మడ అడవుల విధ్వంసం, చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టిన విధానం, అమరావతి రైతులను రక్తం వచ్చేట్లు కొట్టి, కేసులు పెట్టిన తీరు, తిరుపతి కల్తీ లడ్డూ ఘటనలు గుర్తొచ్చాయి. అసెంబ్లీలోనే ఈ స్థాయిలో ప్రవర్తిస్తే.. బయట కూడా ఇలాంటి గొడవలే జరుగుతాయి. ఈ అరాచకాని ముగింపు పలకాలనే ఉద్దేశంతోనే ప్రజలు మనల్ని అత్యధిక మెజార్టీతో ఇక్కడ కూర్చోబెట్టారని పవన్ అన్నారు.

**ఎన్ని ఇబ్బందులు వచ్చినా కలిసే ఉంటాం..**

సంకీర్ణ ప్రభుత్వం సవాళ్లతో కూడుకున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం నిలబడి ఉన్నాం. ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. 15ఏళ్ల పాటు ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంటుంది. మేం కలిసి లేకుంటే ప్రజలకు ద్రోహం చేసినట్లే. మమ్మల్ని అగౌరవపరిచేలా మాట్లాడినా కలిసే ఉంటాం. గవర్నర్‌కి గౌరవం ఇవ్వని పార్టీ ఈ సభలోకి రాకూడదని అని పవన్ స్పష్టం చేశారు.

ఎన్డీఏ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు. వైసీపీ నేతల తీరుపట్ల.. గవర్నర్‌కు మేం క్షమాపణలు చెబుతున్నాం. మా తప్పు లేకున్నా గవర్నర్‌కు క్షమాపణలు చెబుతున్నాం. గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడింది. వారి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయి. మీ హయాంలో ఒకే రోజు 13,326 గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు నెలకొల్పాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 1800 కి.మీ సీసీ రోడ్లు వేసింది. మా ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే 4వేల కి.మీకు పైగా సీసీ రోడ్లు వేశాం. 22వేలకు పైగా గోకులాలు నిర్మించాం.

గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేసింది. వైసీపీ హయాంలో అటవీశాఖమంత్రి 77 ఎకరాల అటవీభూమి ఆక్రమించారు. రాష్ట్రంలో ఎర్రచందనం కొట్టి తరలిస్తుంటే కర్ణాటక అటవీ అధికారులు పట్టుకున్నారు. ఆ ఎర్రచందనం వేలం వేస్తే కర్ణాటకకు రూ.185 కోట్ల ఆదాయం వచ్చింది. సీఎం చంద్రబాబు కృషి వల్లే విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించుకున్నాం. గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి ప్లాట్లు వేసేందుకు సిద్ధపడిందని పవన్ విమర్శించారు.

## 60 శాతం తగ్గిన విద్యుత్ కొనుగోళ్ల భారం



- దీర్ఘకాలిక ప్రణాళికలతో మిగులు రాష్ట్రంగా ఏపీ
- జగన్ తుగ్లక్ చర్యలతో ఆ రంగం సర్వనాశనం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంతో పోల్చితే విద్యుత్ కొనుగోళ్లను 60 శాతం మేర తగ్గించినట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. విద్యుత్ కొనుగోళ్లు, పంపిణీపై అధికారులతో మంత్రి గొట్టిపాటి సచివాలయంలో మంగళవారం సమీక్షించారు. విద్యుత్ రంగానికి సంబంధించి అనేక అంశాలపై చర్చించారు. జగన్ తుగ్లక్ చర్యలతో సంక్షోభంలో కూరుకుపోయిన విద్యుత్ రంగాన్ని గట్టెక్కించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఉన్నతాధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తితో విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని 60 శాతానికి తగ్గించినట్లు వివరించారు. ఇటీవల రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసిన జెన్‌కో సంస్థ ఉన్నతాధికారులను మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తోనే సంక్షోభంలో ఉన్న రాష్ట్ర విద్యుత్ రంగాన్ని అతి కొద్దినెలల్లోనే పూర్వవైభవం దిశగా తీసుకెళ్లామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలతోనే ఆంధ్రప్రదేశ్‌ను మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలుపుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే వేసవి విద్యుత్ వినియోగాన్ని దృష్టి లో ఉంచుకుని పారిశ్రామిక, గృహ అవసరాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికా రులు ప్రణాళికతో ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. ప్రతి సంవత్సరం సుమా రు 6 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందని దీనికి అనుగుణంగా చర్యలు చేపట్టా లన్నారు. వైసీపీ ప్రభుత్వ చర్యలకు భిన్నంగా వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది లూ లేకుండా చూడాలని ఆదేశించారు. పునరుత్పాదక విద్యుత్ కూడా అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తిపై మరింత దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సమీక్షలో ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చేకూరి, జాయింట్ సెక్రటరీ కుమార్‌రెడ్డి, అధికా రులు పాల్గొన్నారు.

## ప్రయాగ్‌రాజ్‌లో రెండోరోజూ నారాయణ బృందం


- త్రివేణి సంగమానికి బోటులో ప్రయాణం
- స్నాన ఘాట్లలో పారిశుధ్య నిర్వహణ పరిశీలన

అమరావతి(చైతన్యరథం): మహా కుంభమేళా ఏర్పాట్ల అధ్యయనానికి ప్రయాగ్‌రాజ్ వెళ్లిన మంత్రి పొంగూరు నారాయణ బృందం పర్యటన మంగళవారం రెండో రోజూ కొనసాగింది. బోటులో త్రివేణి సంగమం వరకూ ప్రయాణించి ఘాట్లను పరిశీలించారు. అక్కడ పారిశుధ్య సమస్య లేకుండా తీసుకున్న జాగ్రత్తలు, చెత్త నిర్వహణతో పాటు ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. జూలై 2027లో జరిగే గోదావరి పుష్క రాల ఏర్పాట్లకోసం మహాకుంభమేళాలో ఏర్పాట్లను అధ్యయనం చేస్తున్నారు. మంత్రి వెంట ప్రయాగ్ రాజ్ వెళ్లిన మున్సిపల్‌శాఖ డైరెక్టర్ సంపత్‌కుమార్, రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ ఉన్నారు. సోమవారం ప్రయాగ్ రాజ్‌లో కుంభమేళా అథారిటీ ఆఫీసు, కమాండ్ కంట్రోల్ సెంటర్లను బృందం పరిశీలించిన విషయం తెలిసిందే.



అటవీ ప్రాంతాల్లోని ఆలయాలకు వెళ్లే..

## భక్తులకు రక్షణ కల్పించాలి



- డిప్యూటీ సీఎం పవన్ ఆదేశం
- ఏనుగుల దాడి నేపథ్యంలో అధికారులతో సమీక్ష

అమరావతి (చైతన్యరథం): మహా శివరాత్రి సందర్భంగా అటవీ ప్రాంతాల నుంచి శివాలయాలకు వెళ్లే భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను డిప్యూటీ సీఎం, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలోని గుండాలకోనలో ముగ్గురు భక్తులు ఏనుగుల తొక్కిసలాటలో దుర్మరణం చెందడం బాధాకరమన్నారు. ఇలాంటి దుర్ఘటనలు నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి సందర్భంగా అటవీ ప్రాంతాల్లోని ఆలయాలకు వెళ్లేవారి రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని, పోలీసు, దేవాదాయ, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా కోడూరు అటవీ రేంజిలోని గుండాల కోన దగ్గర ఏనుగులు తొక్కేయడంతో ముగ్గురు మృతి చెందడంపై పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అటవీ శాఖ ఉన్నతాధికారులు, అన్నమయ్య జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఏనుగులు సంచరించే ప్రాంతాల్లోని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ రక్షణ కల్పించాలని పవన్ సూచించారు. కర్ణాటకలో ఏఐ పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారని, అదే విధంగా ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని, విధానాలను పరిశీలించి అమలు చేయాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు ఉన్న ప్రాంతాలలో బారికేడింగ్ చేయాలన్నారు. ఏనుగుల కదలికను ట్రాక్ చేయడానికి రేడియో కాలరింగ్, ఇతర అధునాతన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక నివాసితులతోపాటు, అటవీ ప్రాంతాల్లోని ఆలయాలకు వెళ్లే యాత్రికులకు ఏనుగుల ప్రవర్తన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. మానవుల భద్రత-వన్యప్రాణుల సంరక్షణ.. రెండు అంశాలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం**

అన్నమయ్య జిల్లాలోని గుండాలకోనలో ఏనుగుల దాడి ఘటనపై డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ ఘటనలో ముగ్గురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు, తీవ్రంగా గాయపడినవారికి రూ.5లక్షల పరిహారం ప్రకటించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే శ్రీధర్‌ను వెంటనే వై. కోటకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. అసెంబ్లీ నుంచి హుటాహుటిన అక్కడికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించాలన్నారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని అటవీశాఖ అధికారులను పవన్ ఆదేశించారు.

# దమ్ముంటే జగన్ అసెంబ్లీకి రావాలి

- ఉన్న సీటు పోతుందని వచ్చి పోవడం సరికాదు
- సమస్యలపై పోరాడని మీకు ప్రతిపక్ష హొదానా
- అసెంబ్లీలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఫైర్

అమరావతి(చైతన్యరథం): గవర్నర్ ప్రసంగంతో రైతులు, ఉద్యోగులకు ఒక నమ్మ కం ఏర్పడింది..ఉద్యోగం, ఉపాధి, వ్యవసాయం, నీటి పారుదల శాఖలన్నీ ఒక ట్రాక్‌లో పడతాయన్న భరోసా కలిగిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో ఆయన ప్రసంగిం చారు. జగన్ దమ్ముంటే అసెంబ్లీకి రావాలి..పులివెందులకు ఎక్కడ బై ఎలక్షన్ వస్తుం దోనని, వస్తే ఆ సీటు కూడా పోతుందని 60 రోజులకు ఒకసారి అసెంబ్లీకి వచ్చి కని పించడం సరికాదని హితవుపలికారు. జగన్ అసెంబ్లీకి వస్తే ప్రతిపక్ష హొదా లేక పోయినా ప్రతిపక్ష హొదా నాయకుడికి వచ్చే బెనిఫిట్స్ అన్నీ తాము చందాల రూపంలో ఇస్తాం..విమానం టికెట్లు, రైల్వే టికెట్లు, పీఏ జీతాలు, వాహనాల డీజిల్ అన్నీ తాము అందిస్తామని తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన వైసీపీ 11 మంది ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గానికి ప్రతినిధులుగా ఉండి సమస్యలపై అసెంబ్లీలో పోరాడకుండా నిబంధ నలకు విరుద్ధంగా తమ నాయకుడికి ప్రతిపక్ష హొదా కావాలనడం విడ్డూరంగా ఉంద న్నారు. పదేపదే ప్రతిపక్ష హొదా కావాలంటున్న ఆయనకు నిబంధనలు తెలుసుకోవాల న్నారు. 2010లో తమిళనాడులో ఏడీఎంకే, డీఎండీకే కలిసి పోటీ చేస్తే ఏడీఎంకేకు 0, డీఎండీకేకు 29 సీట్లు వచ్చాయని వచ్చాయని గుర్తు చేశారు. విజయకాంత్‌కు ప్రతిపక్ష హొదా ఇచ్చారని, అయితే ఎనిమిది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడంతో ఆయన ప్రతిప క్ష హొదా కోల్పోయారన్నారు. అలాగే 2014లో కాంగ్రెస్ 543 స్థానాల్లో 44 స్థానాలు సాధించినా ప్రతిపక్ష హొదా రాలేదని, ఆ తర్వాత 2019లో 52 స్థానాలు వచ్చినా ప్రతిపక్ష హొదా ఇవ్వలేదని గుర్తుచేశారు. 2024లో 99 సీట్లు రావడంతో ప్రతిపక్ష హొదా ఇచ్చారని తెలిపారు. 2024లో రాహుల్‌గాంధీ సుప్రీంకోర్టుకు వెళ్లినా ప్రతిపక్ష హొదా కోసం సుప్రీంకోర్టు రిజెక్ట్ చేసిన సందర్భాలను గుర్తుచేశారు. ఇదే జగన్ 23 స్థానాలు సాధించిన చంద్రబాబును గతంలో ఆరు స్థానాలు లాక్కుంటే మీకు ప్రతిపక్ష హొదా కూడా పోతుందని వ్యంగ్యంగా అసెంబ్లీలో హేళన చేసిన విషయాన్ని గుర్తు చేశా రు. బీజేపీ నాయకులు, సీపీఎం, ఎంఐఎం నాయకులు ఫ్లోర్ లీడర్లుగానే పనిచేస్తారని గుర్తు చేశారు. జగన్‌కు ప్రతిపక్ష హొదాలో లభించే బెనిఫిట్స్ కావాలంటే విమానం టికె ట్లు, రైలు టికెట్లు, పీఏ జీతాలు, వాహనాల డీజిల్ అన్ని చందాలు వేసుకుని ఇస్తామన్నా రు. అసెంబ్లీకి రాకుంటే పులివెందులకు ఉపఎన్నికలు వస్తాయని, 60 రోజులకు ఒకసా రి జగన్ అసెంబ్లీలో కనిపించి వెళుతున్నారని, వైసీపీ అధికారంలోకి రాగానే అందరినీ బొక్కలో వేస్తామని



బెదిరిస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే జగన్ శాసనసభకు రావా లని సూచించారు.

నీటిపారుదల, వ్యవసాయం, జలజీవన్ మిషన్‌ను జగన్ ప్రభుత్వం మూసేసిందని, రోడ్లను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. ప్రజలకు, రైతాంగానికి ఉపయో గపడే ప్రాజెక్టుల వ్యయాలను 50 శాతం కంటే తగ్గించి నిధులు లేవని చూపారు..మైక్రో ఇరిగేషన్, బిందు తుంపర్ల సేద్యం, యాంత్రీకరణను మూసేశారు.. నాబార్డ్ నిధులు కూ డా లేవన్నారని మండిపడ్డారు. డ్రిప్ ఇరిగేషన్, అమరావతి రాజధాని, రోడ్ల మరమ్మతు లు, పోలవరం, కొత్త ప్రాజెక్టులు మొత్తం కూటమి ప్రభుత్వంలో ప్రారంభమవుతున్నాయ న్నారు. వేల కోట్ల పెట్టుబడులతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి రావడం శుభసూచిక మన్నారు. ఒక్క మంత్రి కూడా జగన్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గడప తొక్కలేకపోయార న్నారు. అలాగే గత ప్రభుత్వంలో భూ కుంభకోణాలు భారీగా జరిగాయి..భూములను ఫ్రీ హొల్డ్ చేసి అమాయకుల పొట్ట కొట్టి ఆ భూముల పట్టాలు సాధించి వైసీపీ నాయకులం తా యజమానులు అయ్యారని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేయడం గొప్ప వరమని, కూటమి ప్రభుత్వములో పీఎం మోదీ అండ, పవన్‌కళ్యాణ్ ఫోర్స్, చంద్రబాబు దార్శినికతతో రాష్ట్రం ముందుకెళుతుందని స్పష్టం చేశారు.

# కబ్జానుంచి భూమిని విడిపించండి

## ప్రజావినతుల్లో బాధితురాలి ఫిర్యాదు - అర్జీలు స్వీకరించిన వెంకటశివుడు, రాంప్రసాద్





మంగళగిరి(చైతన్యరథం): తన మామ నుంచి వారసత్వంగా తన భర్తకు రావాల్సిన భూములు పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో ఉన్నాయని..వాటిని తన చిన్నమామ కుమారుడు కబ్జా చేసి విక్రయిస్తున్నాడని టి.శారదావతి ఫిర్యాదు చేసింది. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని...తమకు రావాల్సిన ఆస్తులను అన్యా క్రాంతం కాకుండా తమకు దక్కేలా చూడాలని కోరింది. ఈ మేరకు టీడీపీ కేంద్ర కార్యా లయంలో మంగళవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ ఇచ్చింది. అనం తపురం టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ అర్జీలు స్వీకరించారు.

– తమ భూమిని 22ఏలో పెట్టారని.. దీన్ని తొలగించమని సబ్‌రిజిస్ట్రార్ తహసీ ల్దార్‌ను ఆదేశించినా పట్టించుకోవడం లేదని కృష్ణా జిల్లా పెనమలూరు మండలం చోడ వరం గ్రామానికి చెందిన జగదీష్‌బాబు తెలిపారు. తమ భూమిని 22ఏ నుంచి తొల గిం చి తమ సమస్యను పరిష్కరించాలని అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

– తమ వ్యవసాయ భూమిలో శ్రీ సిటీకి చెందిన వారు అక్రమంగా మట్టిని తోలుకు వెళుతున్నారని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన ఏ.కరుణాగరన్ ఫిర్యాదు చేశారు విచారించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

– తమ జేజినాయన నుంచి తమకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్‌లైన్ చేయ మంటే తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రకాశం జిల్లా కంభం మండలం తురిమెళ్ల గ్రామానికి చెందిన కె.రామ్‌ప్రసాద్ ఫిర్యాదు చేశారు. సబ్ కలెక్టర్ ఉత్తర్వులను కూడా పక్కన పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తమ భూమిని ఆన్‌లైన్ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

– సత్యసాయి జిల్లా బత్తులపల్లి మండలం పోట్లమర్రి గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలుగుయువత మండల అధ్యక్షుడు మోహన్ తెలిపారు. దయచేసి తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు వేయించాలని కోరారు. అలాగే గ్రామంలో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి కాలువల నిర్మాణం చేపట్టాలని విన్నవించారు.

– తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిని అగ్ర కులస్తులు ఆక్రమించుకుని కంచె వేశారని కడప జిల్లా సీకే దిన్నె మండలానికి చెందిన తిరుపాల్‌నాయక్ తెలిపారు. అధికారులు విచారించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

# డేటా అనుసంధానంతో అద్భుత ఫలితాలు

- సమగ్ర సమాచారం అందజేయాలి
- సీడీటీఓల నియామకాలు ఇంకా చాలా చోట్ల జరగలేదు
- వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలి
- ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ఆదేశం



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వంలోని అన్ని శాఖలు, విభాగాలు తమ వద్ద ఉన్న డేటాకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అందజేయాలని అధికారులను రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ఆదేశించారు. డేటా అనుసంధానంతో డేటా లేక్ రూపొందించి అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఆయన అన్నారు. కొన్ని శాఖల నుంచి అసమగ్ర డేటా, సమాచారం ఇస్తున్నారని అది సరికాదని సూచించారు. ఆర్టీజీఎస్ ఏర్పాటు చేస్తున్న డేటా లేక్, డేటా అనుసంధాన ప్రక్రియలో భాగంగా ఆయన మంగళవారం సచివాలయంలో వివిధ శాఖలు, విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ శాఖలో, విభాగాల్లో ఒక చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ని (సీడీటీఓ) నియమించుకోవాలని గతంలోనే అన్ని శాఖలను ఆదేశించామన్నారు. అయితే ఇప్పటికి కేవలం 202 విభాగాల్లోనే ఈ అధికారులను నియమించుకున్నారని, ఇంకా 136 విభాగాల్లో సీడీటీఓ నియామకం జరగలేదన్నారు. వెంటనే ఈ నియామకం జరగాలన్నారు. తద్వారా డేటా అనుసంధాన ప్రక్రియకు సంబధించి ఆ శాఖతో ఆర్టీజీఎస్ సమన్వయం ఏర్పరచుకోవడంలో ఇబ్బందులుండవన్నారు. కొన్ని శాఖల నుంచి కొంత అసమగ్ర సమాచారం, అసమగ్ర డేటా పంపుతున్నారని, అలా కాకుండా వారివద్ద ఉన్న డేటాను సమగ్రంగా అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి కమ్యూనిటీ డేటాను కూడా పూర్తి స్థాయిలో అందజేయాలని సూచించారు. ప్రభుత్వం ఒక సదాశయంతో డేటా అనుసంధాన ప్రక్రియ నిర్వహిస్తోందన్నారు. తద్వారా ప్రభుత్వ శాఖల పనితీరు ఎంతో మెరుగవుతుందని, ప్రజలకు ఎలాంటి జాప్యం లేకుండా సత్వర సేవలందించేలా శాఖల పనితీరు మెరుగుపరచాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. వివిధ శాఖల మధ్య ఉన్న డేటా అనుసంధానం వల్ల పాలన మెరుగుపరచడానికి, ప్రభుత్వ సేవలు సులభంగా అందించడానికి యూస్ కేసెస్ రూపొందించవచ్చన్నారు. శాఖల మధ్య సమన్వయ లేమితో కొన్ని సార్లు పనులు జాప్యం అవుతున్నాయన్నారు. కొన్ని సార్లు ఒక పని కావాలంటే ప్రభుత్వంలో రెండు మూడు నెలల సమయం కూడా పడుతోందని, అయితే డేటా అనుసంధానం వల్ల రూపొందించే యూస్ కేసెస్‌తో ఆ పని ఎలాంటి జాప్యం లేకుండా కేవలం ఒక క్లిక్ తో పూర్తి చేయగలమని, టెక్నాలజీలో ఆ సౌలభ్యముందని, దాన్ని ప్రభుత్వ శాఖలన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### సత్వర సేవలు

ప్రభుత్వ శాఖలు తమ వద్ద ఉన్న డేటాను ఆర్టీజీఎస్ డేటా లేక్‌తో అనుసంధానం చేయడంతో పాటు సేవలందించడంలో, పనీతీరు మెరుగుపరచుకోవడంలో తమకు ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలు ఏంటీ వాటికి ఎలాంటి పరిష్కారాలు ఆశిస్తున్నారో కూడా తెలియజేస్తే ఆర్టీజీఎస్ ఆ దిశగా యూస్ కేసెస్ రూపొందించి ఆయా శాఖలకు అందజేసి సహకరిస్తుందన్నారు. రోజువారి ఆయా శాఖలు నిర్వహించే కార్యకలాపాలు సులభంగా సరళతరంగా నిర్వహించడానికి వీలుగా ఈ యూస్ కేసెస్ ఉపయోగపడతాయన్నారు.

### ఆర్టీసీలో జీపీఎస్ ప్రకియ వేగవంతం చేయాలి

ఆర్టీసీ బస్సుల్లో జీపీఎస్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆశయమని, అందుకు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు కూడా ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. గూగుల్ సంస్థతో ఆర్టీసీ అధికారులు సంప్రదించి త్వరితగతిన అవగాహన ఒప్పందం చేసుకోవాలన్నారు. ఈ నెలాఖరులోపు ఈ ప్రక్రియ పూర్తయితే వెంటనే గూగుల్ సంస్థ సహకారంతో ఆర్టీసీ బస్సుల్లో జీపీఎస్ వ్యవస్థ ఏర్పాటు ప్రక్రియ మొదలుపెట్టవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో హోంశాఖ ఐటీ సెల్ ఐజీ శ్రీకాంత్, ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటికి మద్దతు ఇవ్వాలి

- కూటమి ప్రభుత్వంలోనే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు న్యాయం
- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి ప్రచారం



అమరావతి (చైతన్యరథం): ఎన్డీఏ కూటమి తరపున ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి మద్దతు కోరుతూ విజయవాడలోని అయోధ్యనగర్ 32వ వార్డు సచివాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి ప్రసాద్ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి చివరిరోజు మంగళవారం నాడు 228, 229, 230, 231, 232 వార్డుల్లోని సచివాలయాల సిబ్బంది వద్దకు వెళ్లి ఆలపాటిని గెలిపించాలని కోరారు. సచివాలయ ఉద్యోగుల మద్దతు ఇస్తే కూటమి అభ్యర్థికి మరింత బలం చేకూరుతుందని విజ్ఞప్తి చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గునుపే రాజేష్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి రామ్ అజయ్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుద్దేటి విజయ గాంధీలతో చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సచివాలయ ఉద్యోగులను కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలకు అన్ని వర్గాలు బలైపోయాయని.. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు మరింత నష్టపోయారని గుర్తు చేశారు. రెండు సంవత్సరాలు ప్రోహిబిషన్ కాలం అని చెప్పి రూ.15,000 జీతంగా నిర్ణయించి ఆపై 9 నెలలు వారితో వెట్టి చాకిరీ చేయించుకుని జీతం పెంచకుండా ఉద్యోగులను జగన్ రెడ్డి మోసం చేసిన తీరును వివరించారు. సచివాలయ శాఖలో ప్రమోషన్ ఛానల్ కల్పించకపోవడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇలా అనేక విధాలుగా నష్టపోయిన ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం భరోసాగా నిలిచిందని.. సీఎం చంద్రబాబు పాలనతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జీవితంలో వెలుగులు నిండాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అందుతున్న అన్ని ఫలాలు.. కూటమి ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు సైతం కల్పిస్తుందని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాలను అవసరం మేరకు అందుబాటులో ఉంచి మిగులు ఉద్యోగులను వారి మాతృ శాఖలకు పంపడం చంద్రబాబు పాలన దక్షతకు నిదర్శనం అన్నారు.

ఉన్నత విద్యావంతుడు, అపార రాజకీయ అనుభవం ఉన్న ప్రతిభావంతుడు అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలి. పేదరిక నిర్మూలన, యువతకి ఉపాధి కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలకు కట్టుబడి 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పట్టభద్రుల తరపున గళం వినిపించడానికి, ఉద్యోగ, ఉపాధి కల్పనకు ఆలపాటి గెలుపు దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అద్యక్షులు కుంభా రమణ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, తెలుగుదేశం పార్టీ గిరిజన నాయకులు నివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి విజయానికి కృషి చేద్దాం

- విజయవాడ సెంట్రల్ నేతల సమావేశం



విజయవాడ (చైతన్యరథం): ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం పోలింగ్ ఏజెంట్లు, కూటమి నేతలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరావు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల సెంట్రల్ నియోజకవర్గం పార్టీ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు, కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఏఎంసీమాజీ డైరెక్టర్ గంటా కృష్ణమోహన్, ఎమ్మెల్సీ ఎన్నికల రాష్ట్ర పార్టీ కార్యాలయ అబ్జర్వర్ రామకృష్ణ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఒకటో నెంబర్ గుర్తుపై ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసేలా పట్టభద్ర ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కోరాలని సమావేశంలో నిర్ణయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపేట వేస్తున్న విషయాన్ని పట్టభద్రులకు వివరించి ఓటు అభ్యర్థించాలన్నారు. గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా చేసిన అనుభవజ్ఞుడు, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతలను వివరించాలన్నారు. అంతేకాకుండా ప్రముఖ న్యాయవాది, విద్యావేత్త ఆలపాటి ఎమ్మెల్సీగా గెలిచి శాసనమండలిలోకి వెళితే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందనే అంశాన్ని ఓటర్లకు వివరించాలన్నారు.

పోలింగ్ ఏజెంట్లు, రిలీవ్ ఏజెంట్లను ఎంపిక చేసి వారికి మార్గనిర్దేశం చేశారు. పార్టీ నేతలు పోలింగ్ కేంద్రాలకు సమీపంలో టెంట్లు ఏర్పాటు చేసుకొని ఎమ్మెల్సీ ఓటర్ లిస్టులు, ఓటరు స్లిప్పులతో ఓటర్లకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా సహకరించాలన్నారు. ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు సూచనల మేరకు సెంట్రల్ నియోజకవర్గంలోని 21 డివిజన్ల పరిధిలో ఉన్న 17225 ఓటర్లలో ఎక్కువ శాతం ఓట్లు పోలింగ్ జరిపించే విధంగా కృషి చేయాలని సూచించారు.

# అసత్య కథనాలతో బురదజల్లొద్దు

- టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి



తిరుపతి (చైతన్యరథం): అసత్య కథనాలతో టీటీడీపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో మంగళవారం మధ్యాహ్నం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాతృశ్రీ తరిగొండ అన్నప్రసాద కేంద్రంలో తొక్కిసలాటలో ఓ బాలుడు మృతి చెందినట్లు ఓ టీవీ ఛానల్‌లో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. ఈ ఘటనపై సీసీ కెమెరా ఫుటేజ్‌ను ఆయన మీడియాకు చూపించి వాస్తవాలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలోని ఏ ప్రాంతంలోనైనా తొక్కిసలాటకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు. బాలుడు మంజునాథ మృతి ఘటనపై సీసీ కెమెరాల ద్వారా అన్ని దృశ్యాలను పరిశీలించామని చెప్పారు.

మంజునాథ అనే బాలుడు తన కుటుంబ సభ్యులతో కలిసి అన్నప్రసాద కేంద్రానికి వచ్చాడని, ఈ క్రమంలో భవనంలో ర్యాంప్‌పై పరిగెత్తుతూ ఒక్కసారిగా కింద పడిపోయాడని చెప్పారు. వెంటనే అప్రమత్తమైన టీటీడీ విజిలెన్స్ సిబ్బంది బాలుడికి సీపీఆర్ చేసి టీటీడీ అంబులెన్స్ ద్వారా అశ్వినీ ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు. చికిత్స అందించిన వైద్యులు బాలుడిని మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారన్నారు. బాలుడి ప్రాణం కాపాడేందుకు టీటీడీ అన్ని విధాలా ప్రయత్నించినప్పటికి బాలుడు చనిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాలుడికి తొమ్మిది సంవత్సరాల వయస్సులోనే గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స జరిగిందని తెలియజేశారు. బాలుడి తల్లిదండ్రులే తమ బిడ్డకు గుండె సంబంధిత సమస్య ఉందని ఒప్పుకుని పోస్టుమార్టం కూడా వద్దని మృతదేహాన్ని తీసుకెళ్తామని చెప్పారన్నారు. అయినప్పటికి ఓ టీవీ ఛానల్‌లో వాస్తవాలకు దూరంగా టీటీడీ పై బురదజల్లే విధంగా తొక్కిసలాటలో బాలుడు మృతి చెందినట్లు కథనాలు రావడం బాధాకరమని అన్నారు. అసత్య కథనాలతో టీటీడీపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాకలపాటి రఘువర్మకే మొదటి ప్రాధాన్యత ఓటు



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలంలో పలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, జియ్యమ్మవలస, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె కూటమి ప్రభుత్వం బలపరిచిన పాకలపాటి రఘువర్మకి మీ మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తికి గౌరవాన్ని ఇచ్చే కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్, నియోజకవర్గ కాపు సంఘం అధ్యక్షులు లంక గోపాలం, దంగభద్ర సర్పంచ్ జోగి భుజంగరావు, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి నందివాడ కృష్ణబాబు, దాసరి రామారావు నాయుడు, ఒట్టిగెడ్డ ప్రాజెక్ట్ చైర్మన్ మూడడ్ల సత్యం నాయుడు, సోములు మాస్టర్, అడ్డాకుల సుందర్ రావు, ఆరిక చలపతి రావు, బుజ్జి, వెంపటాపు భారతమ్మ, కద్రక కళావతి, రొబ్బా లోవరాజు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి రఘువర్మ గెలుపు తథ్యం




పాలకొండ (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గెలుపు తథ్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి వ్యాఖ్యానించారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏపీటీఎఫ్ యూనియన్ నాయకులతో పాలకొండలోని ఓ ప్రైవేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కూటమి పార్టీలు బలపరిచిన రఘువర్మకు మొదటి ప్రాధాన్యతా ఓటేయాలని కోరారు. రఘువర్మ ఎంతో వ్యక్తిత్వం కలిగిన మంచిమనసు ఉన్నవారని, నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు ఖండాపు వెంకటరమణమూర్తి, మాజీ పాలకొండ టౌన్ అధ్యక్షులు గుమ్మిడి సింహాద్రి, రెండవ వార్డు కౌన్సిలర్ చైర్మన్ అభ్యర్థి ఆకుల మల్లేశ్వరి, రెండో వార్డు కౌన్సిలర్ ప్రతినిధి ఆకులకుమార్, ప్రైవేట్ జూనియర్ కాలేజ్ సంఘం అధ్యక్షులు వెంకటరమణ, టీడీపీ నాయకులు శ్రీకోట దుర్గమ్మ వారి ఆలయ చైర్మన్ శాశపు సర్వారావు, సాసబిల్లి బుజ్జి, పిన్నింటి, వై.శ్రీనివాసరావు, లాస్ గణపతి, గుమ్మిడి గోవిందరావు, పక్కి రవికుమార్, తదితర నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు రఘువర్మకే వేయండి: తెదేపా

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మండల తెదేపా అధ్యక్షులు పెంకి వేణుగోపాలనాయుడు కోరారు. మండలంలోని అరసాడ, బలిజిపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగి ఉన్న ఉపాధ్యాయులను ఆయన రఘువర్మకు మద్దతు తెలిపాలని అభ్యర్థించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి తరఫున తెదేపా నాయకులు ప్రచారం నిర్వహించి ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా క్లస్టరు ఇన్చార్జి రాంబాబు, సింహాచలంనాయుడు, కేవీనాయుడు పాల్గొన్నారు.

## పీచేముడ్ అన్నట్లుగా జగన్ వ్యవహారం : గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం): ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యులు ప్రవర్తించిన తీరు ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్ నిలిచింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పిన జగన్ పీచేముడ్ అన్నట్లుగా సోమవారం శాసనసభకు వచ్చారు. కానీ గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు గందరగోళం సృష్టించినప్పటికీ జగన్ నవ్వుతూ కూర్చున్నారే తప్ప వారిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. సభలో జగన్ ప్రవర్తించిన తీరుపట్ల అధికారపక్షం తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. కేవలం అటెండెన్స్ కోసమే జగన్ అసెంబ్లీకి వచ్చారని ధ్వజమెత్తుతోంది. ఈ వ్యవహారంపై తాజాగా మాజీ మంత్రి గంటా శ్రీనివాస్‌రావు స్పందించారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సీనియర్ మోస్ట్ రాజకీయ నాయకులని.. జగన్‌కు చంద్రబాబు సమకాలీకుడు కాదని ఆయన గ్రహించాలన్నారు. 11 సీట్లు వచ్చిన జగన్ అసెంబ్లీలో సమయం ప్రకారం మాట్లాడాలన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతించకుండా జగన్ వ్యవరిస్తున్న తీరు సరికాదన్నారు. జగన్ ప్రజల సమస్యలు గాలికొదిలేసి ప్రతిపక్ష హోదా కోసం ఆరాటపడుతున్నారని మండిపడ్డారు. 11 సీట్లు ఉన్న జగన్‌కు ప్రతిపక్ష హోదా అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. ఆనాడు అసెంబ్లీలో చంద్రబాబు మీద, ప్రతిపక్ష హోదాపై జగన్ మాట్లాడిన వీడియో క్లిప్పును ఈ సందర్భంగా గంటా మీడియా సమావేశంలో ప్రదర్శించారు. జగన్ వైఖరి నచ్చకపోవడం వల్లనే విజయ సాయి రెడ్డి వెళ్లి పోయారని... ఇంకా ఎంతో మంది పార్టీ వీడడానికి రెడీగా ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి జగన్ నిన్న అసెంబ్లీకి వచ్చారని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎన్నికల విధులపై అప్రమత్తం... డీఆర్వో ఎం. వెంకటేశ్వరరావు




శ్రీకాకుళం (చైతన్యరథం): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులను అప్రమత్తంగా నిర్వహించాలని సహాయ ఎన్నికల అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు సిబ్బందికి ఆదేశించారు. ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు జడ్పీ సమావేశ మందిరంలో.. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విధులపై పీవో, ఏపీవోలకు రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బ్యాలెట్ బాక్సు ఆపరేటింగ్, బ్యాలెట్ పేపర్ల పరిశీలన, పీవో డైరీ నిర్వహణ తదితర ముఖ్యమైన ఘట్టాలని వివరించారు. డీఆర్వో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ '27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. చెక్‌లిస్టును జాగ్రత్తగా పరిశీలించి పోలింగ్ మెటీరియల్ తీసుకోవాలి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి జిల్లాలో 5,035 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 3416 మంది, మహిళలు 1619 మంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పకడ్బందీగా, నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలి' అని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాకుళం, టెక్కలి, పలాస రెవెన్యూ డివిజన్ అధికారులు సాయిప్రత్యూష, కృష్ణమూర్తి, జి.వెంకటేష్, ఉప కలెక్టర్ అప్పారావు

## మహా శివరాత్రి విశిష్టత తెలుసుకోండి !



మన ముఖ్యమైన పండుగల్లో మహా శివరాత్రి ఒకటి. ఏటా మాఘ బహుళ చతుర్దశిని శివరాత్రిగా జరుపుకుంటాం. ప్రతి నెలా కృష్ణ చతుర్దశి మాస శివరాత్రి. ఆవేళ కూడా ప్రార్థనలు చేసినప్పటికీ మహా శివరాత్రి మరింత ప్రత్యేకమైనది. దీన్ని అత్యంత విశిష్టమైనదిగా, పరమ పవిత్రమైనదిగా భావిస్తారు. శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, జాగారం చేస్తే పాపాలన్నీ నశిస్తాయని, పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం. ఉదయాన్నే లేచి తలస్నానం చేసి పూలూ ఫలాలతో శివునికి పూజ చేస్తారు. ఈరోజున ప్రతి దేవాలయమూ కిక్కిరిసి ఉంటుంది. ఇక శివాలయాల సంగతి చెప్పనవసరమే లేదు. ఇసుక వేస్తే రాలనట్టు భక్తుల రద్దీ కనిపిస్తుంది. అభిషేకాలు, పూజలతో పరమశివుని ఆరాధిస్తారు. భక్తుల పాలిట కల్పతరువు అయిన శివునికి ఈ విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరుపుతారు. రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంటాయి. పూజలు, భజనలతో శివనామం మారుమోగుతుంటుంది. ఈ పర్వదినాన లింగాష్టకం , శివ పంచాక్షరి జపిస్తారు. దీపారాధన చేసి, భక్తిప్రపత్తులతో రుద్రాభిషేకం చేస్తారు. శివపార్వతుల కల్యాణం చేస్తారు. రోజంతా పరమేశ్వరుని ప్రార్థనలతో, చింతనలో గడిపి, రాత్రి జాగారం చేస్తారు. శివరాత్రి పర్వదినానికి ఉపవాసం, జాగారం ముఖ్యం. భక్తులు ఈరోజున పరమేశ్వరుని ఆరాధించడమే కాకుండా ఏ తప్పులూ చేయకూడదని, అబద్ధాలు చెప్పకూడదని విశ్వసిస్తారు. ఏడాది పొడుగునా ఏ పూజలూ చేయనివారు కూడా మహా శివరాత్రి నాడు ఈశ్వరుని ప్రార్థించి శివ సన్నిధి పొందినట్లు పురాణాలలో ఎన్నో కథలు ఉన్నాయి. ఆఖరికి పాపాత్ములు కూడా శివరాత్రి రోజున అనుకోకుండా నియమాలు పాటించినా సరే ముక్తి లభిస్తుంది అంటారు. గుణనిధి కథ ఇందుకు సాక్ష్యం. శివుని ప్రసన్నం చేసుకోవడం చాలా తేలిక. అందుకే "భక్తవశంకర" అన్నారు.

బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన గుణనిధికి ఏ ఆచారాలూ పట్టవు. దుర్గుణాలన్నీ అలవరచు కుంటాడు. అన్ని విధాలుగా పతనమైన అతను మహా శివరాత్రి నాడు కావాలని కాకున్నా, అన్నం దొరక్క ఉపవాసం ఉంటాడు. ప్రసాదం దొరుకుతుందనే ఆశతో దేవాలయానికి వెళ్తాడు. చీకటిలో కనిపించక అవసరం కోసం దీపం వెలిగిస్తాడు. జాగారంలో తూగుతున్న భక్తుల అలికిడికి భయపడి పారిపోబోయి అనుకోకుండా శివ సన్నిధిలో ప్రాణాలు విడుస్తాడు. ఆవిధంగా ముక్తి పొందుతాడు. అదీ సంగతి. శివరాత్రి మహత్యం అంతటిది.

**ముస్తాబవుతున్న ఆలయాలు**

మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని శివాలయాలు ముస్తాబవుతున్నాయి. విజయవాడ యనమలకుదురులో రామలింగేశ్వర ఆలయంలో అధికారులు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని హేమావురం సిద్దేశ్వరాలయం శివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం సిద్ధమవుతోంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా వారం రోజులపాటు జాతర నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కోనసీమ జిల్లా ముక్తేశ్వరం ఆలయంలో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. తొగరపాయ వద్ద భక్తులు స్నానాలు చేసేందుకు వీలుగా నీటి సౌకర్యం కల్పించారు. శివరాత్రి రోజు రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు.

మీ అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు.
ఈ పండుగ మీకు సర్వ శుభాలూ చేకూర్చాలని ఆశిస్తాం.

## పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించండి : దాసరి శ్యామ్ చంద్ర శేషు



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): పేరాబత్తుల రాజశేఖరంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యాం చంద్రశేషు పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చివరిరోజున జంగారెడ్డిగూడెంలోని బాలికల హైస్కూలు నందు ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి ముఖ్య భూమిక పోషించిన వారిలో టీచర్లు, అంగన్వాడీ వర్కర్లు ముందు వరుసలో ఉన్నారని అన్నారు. అదే స్ఫూర్తితో కూటమి తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖరంను నిలబెట్టామని మీ మొదటి ప్రాధ్యాన ఓటు వేసి గెలిపించాలని కోరారు. భవిష్యత్తులో మీకు జీతాలను పెంచే యోచన ప్రభుత్వం చేస్తుందని మీ డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని శేషు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి వెంకటేశ్వరరావు, వీరమళ్ల పోసిబాబు, ప్రాజెక్ట్ లీడర్స్ లక్ష్మీదేవి, విమల అత్యధిక సంఖ్యలో గ్రాడ్యుయేట్ ఓటర్లు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్ పేపర్ 2లో సత్తా చాటిన తూగో కుర్రోడు.. జాతీయ స్థాయిలో ఫస్ట్ ర్యాంక్!



జనవరి 30వ తేదీన నిర్వహించిన జేఈఈ (మెయిన్) పేపర్ 2 పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఫలితాల్లో పీడబ్ల్యూబీడీ కేటగిరీలో ఏపీకి చెందిన శ్రీసాయి హిమినేష్ 99.53 పర్సంటైల్ స్కోర్ చేసి ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచాడు. రోజుకు 12 గంటలకు పైగా పరీక్షకు ప్రిపరేషన్ సాగించానని, అందుకే ఈ ఫలితం వచ్చిందని ఆనందం వ్యక్తం చేశాడు.. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యా సంస్థల్లో బీఆర్క్, బీప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జనవరి 30వ తేదీన నిర్వహించిన జేఈఈ (మెయిన్) పేపర్ 2 పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలైన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 15న ప్రిలిమినరీ కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన అధికారులు 22వ తేదీన తుది కీ విడుదల చేశారు. తాజాగా ఫలితాలు జారీ చేశారు. జేఈఈ మెయిన్ సెషన్ 1 పేపర్ 2 ఫలితాల్లో పీడబ్ల్యూబీడీ కేటగిరీ విజేత శ్రీసాయి హిమినేష్ 99.53 పర్సంటైల్ స్కోర్ చేసి టాపర్‌గా నిలిచాడు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంకు చెందిన ఇమిడి శ్రీసాయి శ్రీసాయి హిమినేష్ ఆదివారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ బీఆర్క్, బీప్లానింగ్ పరీక్ష (పీడబ్ల్యూబీడీ) విభాగంలో జాతీయ టాపర్‌గా నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. రోజుకు 12 గంటలకు పైగా పరీక్షకు ప్రిపరేషన్ సాగించానని, అందుకే ఈ ఫలితం వచ్చిందని హిమినేష్ అంటున్నాడు. జాతీయస్థాయిలో అగ్రస్థానంలో నిలవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా హిమినేష్ మాట్లాడుతూ.. ఈ విజయం నాది మాత్రమే కాదు. ఇది మా నాన్నది కూడా. నాకు, నా తమ్ముడికి మంచి విద్యను అందించడానికి ఆయన చేసిన అవిశ్రాంత కృషి ఫలితం ఇది. నాన్నది చిరువ్యాపారం. చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి నన్ను, తమ్ముడిని చదివించారు. ఇద్దరం చిన్నప్పటి నుంచే అన్ని క్లాస్‌లలో మొదటిస్థానంలో ఉన్నాం. నాన్న కష్టానికి ప్రతిఫలం ఈ గుర్తింపు. దేశంలోనే అత్యున్నత ఐఐటీలో చదవాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో నూతన ఆవిష్కరణలు చేయాలనేది నా కల' అంటూ జేఈఈ మెయిన్ బీఆర్క్, బీ ప్లానింగ్ ఫలితాల్లో పీడబ్ల్యూబీడీ కేటగిరీలో జాతీయస్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన హిమినేష్ తెలిపాడు.

## పేరాబత్తులకే మొదటి ప్రాధాన్యత ఓటు : ఆదిరెడ్డి

పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం 42వ డివిజన్‌లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఓటర్లను కలిసి కరపత్రాలు అందించారు. రాజశేఖరం విజయానికి ఉపాధ్యాయులంతా సహకరించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక లూథరన్ హైస్కూల్, డీఎంహెచ్ స్కూల్, చున్నిలాల్ జాజు హైస్కూల్, మునిసిపల్ టౌన్ హైస్కూళ్లలో పర్యటించి ఉపాధ్యాయులను కలిశారు. రాజశేఖరంను గెలిపించాలని టీడీపీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి దారా యేసురత్నం కోరారు. కాపునాడు కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డి మణి, పరిశీలకులు బత్తుల తాతబాబు, బొల్లా వెంకట కృష్ణప్రసాద్, నాయకులు బుడ్డిగ గోపాలకృష్ణ, బత్తుల కిరణ్‌బాబు, చాపల చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.



## తూర్పుగోదావరి జిల్లాలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు




తూర్పుగోదావరి జిల్లాలో మహా శివరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. జిల్లాలోని శివాలయాలన్నీ శివరాత్రి కోసం సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివరాత్రి ఉపవాసాలు, జాగారం రాత్రి కార్యక్రమాల కోసం జిల్లాలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. ఒక్కో ఆలయంలో ఒక్కోరీతిలో శివ లింగాలను ఏర్పాటు చేశారు. ఆ అద్భుత శివలింగాలను చూసిన భక్తులు ఆశ్చర్యపోతున్నారు.

3 యూనిట్ల ఇసుకతో సైకత శిల్పం

హర హర మహాదేవ శంభో శంకర మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక అతి ముఖ్యమైన పండగ శివరాత్రి శివ,పార్వతుల వివాహం రోజు కాబట్టి మహాశివుడు తాండవిస్తాడని భక్తుల విశ్వాసం. దానికి అనుగుణంగా తూర్పుగోదావరి జిల్లా రంగంపేటలో శివపార్వతుల సైకత శిల్పాన్ని రూపొందించాడు దేవినేని శ్రీనివాస్ అనే భక్తుడు..

## కూటమి అభ్యర్థిని గెలిపించండి : బూరుగుపల్లి



నిడదవోలు (చైతన్యరథం): పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పట్టణంలో కూటమి పార్టీల నేతలతో కలిసి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక ఏకేఆర్‌జీ హై స్కూల్, ఎన్టీఆర్ హై స్కూల్, ఎస్ఎఫ్ఎస్ జూనియర్ కళాశాల, లిటిల్ ప్యారడైజ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తదితర విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా పట్టభద్రులంతా తమ ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించాలని కోరారు. కూటమితో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, దోచుకోవడమే లక్ష్యం సాగిన వైసీపీని ప్రజలు తిప్పికొట్టారని అయినా ఏమాత్రం జగన్‌లో సిగ్గలేదన్నారు. సభ్యత్వం ఎక్కడ రద్దు అవుతుందోనన్న భయంతోనే జగన్ అసెంబ్లీకి రావడం జరిగిందని ప్రజా సమస్యల పట్ల వైసీపీ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ బూరగడ్డ వేదవ్యాస్, నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో మద్దిపాటి ఎన్నికల ప్రచారం



గోపాలపురం (చైతన్యరథం): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించి రాష్ట్రాభివృద్ధిలో మేధావుల పాత్రను భాగస్వామ్యం చేయాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కోరారు. మంగళవారం నియోజకవర్గంలోని దేవరపల్లి బీహెచ్ఎస్ఆర్ అండ్ వీఎల్ఎం, అనంద్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్డీయే కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కూటమి అభ్యర్థి విజయంతో యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధిలో మేధావుల పాత్రను భాగస్వామ్యం చేయండి



కొవ్వూరు (చైతన్యరథం): ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో మేధావుల పాత్రను భాగస్వామ్యం చేయాలని పట్టభద్రుల ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపుపై సిబ్బందికి అధికారుల అవగాహన

ఏలూరు (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపులో అప్రమత్తంగా ఉండాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. ఓట్ల లెక్కింపు విధానంపై సిబ్బందికి స్థానిక సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ ఇచ్చారు. వెట్రిసెల్వి, ఎన్నికల పరిశీలకుడు శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓట్లను లెక్కించాలన్నారు. మార్చి 3వ తేదీ ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని, సిబ్బంది, ఏజెంట్లు ఉదయం 6 గంటలకే కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. లెక్కింపు ప్రక్రియ 3 రోజులపాటు కొనసాగే అవకాశం ఉందన్నారు. మొత్తం 28 బల్లలపై 17 రౌండ్లు ఓట్లను లెక్కించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. జేసీ ధాత్రిరెడ్డి, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఆర్డీవో అచ్యుత అంబరీశ్, డీఆర్డీఏ పీడీ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి'కి అఖండ విజయం చేకూర్చాలి : మంత్రులు సుభాష్, రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీనియర్ నాయకుడు, మాజీ విద్యాశాఖ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు అఖండ విజయం చేకూర్చాలని మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్రలు పిలుపునిచ్చారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం అధ్యక్షతన, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం తోట్లవల్లూరులో ఎమ్మెల్సీ ఎన్నికలపై కూటమి నాయకులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి శ్రేణులు అనుసరించాల్సిన వ్యూహాలపై మార్గనిర్దేశం చేశారు. సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్ తీరుపై మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీకి వచ్చిన జగన్ అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష హోదా కోసమే పోరాటం చేశారే తప్ప, ప్రజాసమస్యలను గురించి సభలో ప్రస్తావించాలన్న ఆలోచన లేదన్నారు. గత అయిదేళ్లలో విధ్వంసపాలన సాగించిన జగను ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వాలేదని, కేవలం 11 సీట్లకే వైసీపీని పరిమితం చేశారని, ప్రజాతీర్పును గౌరవించి సభలో హుందాగా నడుచుకోవాల్సిన జగన్, వైకాపా సభ్యులు గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవటం ఆ పార్టీ సభ్యుల తీరును తెలియజేస్తోందన్నారు. వైసీపీకి రాష్ట్ర ప్రజలు, రాష్ట్ర అభివృద్ధి పట్టదన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోను అభివృద్ధిపథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత డీఎస్సీ ప్రకటన ఉంటుందని, ఇప్పటికే వివిధ కంపెనీల ద్వారా రాష్ట్రంలో 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విజయం చారిత్రక అవసరమని, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు తొలి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని గడిచిన 8 నెలల కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, జరగబోయే స్థానిక సంస్థలను కైవసం చేసుకునేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు ప్రభావితం చేస్తుందన్నారు. ఏపిఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికలను ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా అంతే సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. ప్రతి ఓటరునూ పార్టీశ్రేణులు నేరుగా కలవాలని, సోషల్ మీడియాను పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని, పట్టణ ప్రాంతాల్లో ఉండే పట్టభద్రులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

## ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమే : నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): ఏ గ్రామంలో ఎన్ని ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓట్లు ఉన్నాయి? ఎంతమంది ఓటు వేయడానికి వస్తున్నారు? ఇంకా రావాల్సిన వాళ్ళు ఎంతమంది ఉన్నారు? అనే విషయంపై గ్రామ స్థాయి నాయకులు భాధ్యత తీసుకొని పోలింగ్‌బూత్ వద్దకు తీసుకొచ్చి ఓటేయించే భాధ్యత తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వేమూరి నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. పోల్‌మేనేజ్‌మెంట్‌ను పక్కా నిర్వహించాలని, ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమేనన్నారు. నియోజకవర్గం నుంచే అత్యధిక మెజార్టీ ఓటింగ్ పోల్ అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ మేరకు మంగళవారం అమర్తలూరులోని ఆర్యవైశ్య కల్యాణ మండపం, చుండూరులోని బాబు కల్యాణ మండపం, భట్టిప్రోలులోని ఆర్యవైశ్య కల్యాణ మండపం, కొల్లూరులో ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్, వేమూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, బూత్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్కరూ మరో 48 గంటలు కష్టపడాలని, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించి శాసన మండలికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యలు పరిష్కరించగల సమర్థుడు ఆలపాటి

- ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం



విజయవాడ (చైతన్యరథం): ఉపాధ్యాయులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలి చర్చించటమే కాకుండా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో మాట్లాడి ఆ సమస్యలను పరిష్కరించగల సత్తా వున్న నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఉమ్మడి - కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పశ్చిమ నియోజకవర్గం స్వాతి రోడ్‌లోని సెయింట్ జోన్స్ స్కూల్ ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజాకి వేయాలని కోరుతూ బ్యాలెట్ పత్రంపై మొదటి ప్రాధాన్యత ఓటు ఏ విధంగా వేయాలో కూడా వివరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో భారీ మెజార్టీతో ప్రజా ప్రభుత్వం ఏర్పడటానికి ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించారన్నారు. గత ప్రభుత్వం వైఖరి వల్ల రాజధాని అమరావతి ప్రాంతం చాలా నష్టపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో వచ్చిన తర్వాత రాజధాని నిర్మాణం పరుగులు పెట్టించటంతో పాటు పరిశ్రమలను తీసుకువచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రతిసారి కూడా ఉపాధ్యాయుల గౌరవం నిలబెట్టేందుకు కృషి చేశారని గత ప్రభుత్వం ఉపాధ్యాయులను పట్టించుకోలేదన్నారు. విద్యార్థులు భవిష్యత్తుకి పునాదులు వేసే ఉపాధ్యాయులు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఎలాంటి ఆటంకం లేకుండా సాగేందుకు ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్ల ప్రకటించారు. మరో రెండేళ్లలో పుష్కరాలు రాబోతున్నాయి. అంతకంటే ముందే వెస్ట్ లో రోడ్లన్నీ సుందరంగా తయారు చేస్తామన్నారు. అభివృద్ధి చేయటమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమన్నారు. పోరాటం చేసే వ్యక్తులు చాలా మంది వుంటారు కానీ ప్రజా ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులతో పాటు నాయకులు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ... శాసనమండలిలో ఆలపాటి లాంటి సమర్ధుడైనా నాయకుడు వుంటే పట్టభద్రుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## నాడు ప్రత్యేక హోదా.. నేడు ప్రతిపక్ష హోదా అంటున్నాడు : అర్థమైందా రాజా !

•మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎద్దేవా



పొన్నూరు (చైతన్యరథం): ఐదేళ్లు సీఎంగా ప్రజలను ఎన్నో రకాలుగా మోసం చేస్తూ వచ్చిన జగన్, అధికారం కోల్పోయిన తర్వాత తన సహజసిద్ధమైన స్వభావాన్ని వదులుకోలేకపోతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. మంగళవారం నాడు గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ పెదకాకాని మండల కార్యాలయంలో కూటమి నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ తన మోసపూరిత బుద్ధిని వదులుకోలేక పోతున్నాడని ఆరోపించారు. అక్రమాలు, అరాచకాలు.. దుర్మార్గాలు చేసిన వ్యక్తులంతా కట కటాల పాలే! అని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆనందంగా ఉన్నారని, బకాయిలు పెట్టి వెళ్లిపోయిన జగన్ రైతులకోసం ఏం మాట్లాడతారని విమర్శించారు. మాట్లాడడానికి ప్రతిపక్ష హోదా కావాలని జగన్ పరాకాష్టకు నిదర్శనం అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ముందు రోజు శివరాత్రి పండుగ నేపథ్యంలో మరుసటి రోజు జరిగే ఎన్నికల్లో ప్రతి ఓటరూ వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా కూటమి నాయకులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల రోజు పరిస్థితిని ఎప్పటికప్పుడు కేంద్ర కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ పర్యవేక్షిస్తారని తెలిపారు. శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర నేతృత్వంలో కూటమి నాయకులంతా కలిసికట్టుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కృషి చేయాలని కూటమి నేతలకు పిలుపునిచ్చారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మీ తొలి ప్రాధాన్యత ఓటేయండి : విజయవాడ టీడీపీ నేతలు

విజయవాడ (చైతన్యరథం): ఎన్డీయే కూటమి తరపున పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఒకటో నెంబర్ గుర్తుపై ప్రథమ ప్రాధాన్యతతో కూడిన ఒకటో నెంబర్ ఓటును ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ సెంట్రల్ నియోజకవర్గం పార్టీ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు కోరారు. మంగళవారం సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, మాజీ డైరెక్టర్ గంటా కృష్ణమోహన్, ఎమ్మెల్సీ ఎన్నికల రాష్ట్ర పార్టీ కార్యాలయ అబ్జర్వర్ రామకృష్ణ లతోపాటు ఎన్నికలకు ఏజెంట్లను, రిలీవ్ ఏజెంట్లను ఎంపిక చేసే కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని 21 డివిజన్ల పరిధిలో ఉన్న 17,225 ఓటర్లలో ఎక్కువ శాతం ఓట్లు పోలింగ్ చేపించే విధంగా కృషి చేయాలని, ఆ ఓట్లు వేసే వారు కూడా రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం పెద్దపేట వేసిన ఎన్డీయే నాయకత్వంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరింత అభివృద్ధి చేసేందుకు ఇప్పుడు పోటీ చేస్తున్న ఆలపాటి రాజా మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా చేయటమే కాకుండా విద్యా వ్యక్తిని విద్యావేత్తని విద్యాసంస్థలు ఉన్నాయని, ప్రముఖ న్యాయవాది అని అటువంటివారు శాసనమండలిలోకి వెళితే అధికారంలో ఉన్న ఎన్డీఏ కోటమి కూడా పూర్తిగా సహకరిస్తుందని తద్వారా పట్టభద్రుల సమస్యలు అన్నీ కూడా తీర్చడానికి అవకాశం ఉంటుంది అని ఆ రకమైనటువంటి పని విధానంతో 27న జరగబోయేటువంటి ఎన్నికలలో టిడిపి జనసేన బిజెపి సెంట్రల్ నియోజకవర్గం కృషి చేయాలని నేతలు కోరారు.



# శ్రీకాళహస్తీశ్వరునికి పట్టువస్త్రాల సమర్పణ

### మంత్రి ఆనం రామ నారాయణరెడ్డితోపాటూ పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల, కలెక్టర్



శ్రీకాళహస్తి, (చైతన్యరథం): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారికి ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ విష్ణు వర్ధన్ రాజు, రెవిన్యూ డివిజన్ అధికారి భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గండవరంలో శివరాత్రి సంబరాలు

ఎడ్ల బలప్రదర్శనలు ప్రారంభం కొడవలూరు, (చైతన్యరథం): కొడవలూరు మండలం గండవరం గ్రామంలోని శ్రీ గంగా పార్వతీ సమేత ఉదయ కాళేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎద్దుల బల ప్రదర్శనలను వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం వీక్షించేందుకు వేలాదిగా చుట్టుపక్కల గ్రామ ప్రజలు తరలివచ్చారు. పై కార్యక్రమం సర్పంచ్ బొచ్చు రాజకుమారి, ఉపసర్పంచ్ ఆలం మాల కొండయ్య, నీటి సంగం ప్రెసిడెంట్ కంచి ఈశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగింది.



## శ్రీహరాశరేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు

### సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

### పూర్ణకుంభంతో స్వాగతం

### పాల్గొన్న అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు

తిరుపతి, (చైతన్యరథం): రూరల్ మండలం పరిధిలోని యోగి మల్లవరం గ్రామంలో వెలసిన శ్రీ హరాశరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మేళ తాళాలతో, పూర్ణకుంభంతో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, వసంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి వేద పండితుల ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# బాగా చదవాలి.. ఉన్నతంగా ఎదగాలి

### విద్యార్థులకు టీడీపీ నేత డాక్టర్ మండిపల్లి పిలుపు

సంబేపల్లి, (చైతన్యరథం): విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాయచోటి నియోజకవర్గం టీడీపీ నేత డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సంబేపల్లి మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల 11వ స్కూల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదవాలని ఎన్నో ఆశలు ఉంటాయని వారి ఆశలు నెరవేర్చేందుకు ఇప్పటి నుంచే విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్లాలన్నారు. సంబేపల్లి మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల 11వ స్కూల్ డే సెలబ్రేషన్స్‌కు తాను రావడం ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలలో గెలుపొందిన విజేతలకు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డిని స్కూల్ యాజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించింది.





### పరువుగా బతకడానికి చదువొక్కటే మార్గం

గిద్దలూరు, (చైతన్యరథం): వంద మందిలో మీకు ఒక ప్రత్యేకత కలిగి ఉండాలంటే చదువు ఒక్కటే మార్గమని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు సోమవారం గిద్దలూరు పట్టణంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాలులో సాహితీ జూనియర్ కాలేజ్ ఫేర్వెల్ డే వేడుకల సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థానం కలగాలంటే విద్య ఒకటే ఒక మార్గం అని, సాధారణ వ్యక్తులను సైతం ప్రపంచం గర్వించే స్థాయికి విద్య చేరుస్తుందని, జీవితమన్నది పరీక్షల కంటే ఎంతో విలువైనదని, ఆత్మవిశ్వాసముతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. కేవలం పరీక్షల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ఏదో ఒక అంశాన్ని నేర్చుకోవటం ద్వారా గెలుపును చేరుకోవటం సులభతరం అవుతుందని, ఇతరులతో పోటీ పడే కంటే మీతోనే మీరే పోటీపడి గతము కంటే మిన్నగా, వేగంగా రాణించి అద్భుత ఫలితాలు సాధించాలన్నారు. ప్రతి విద్యార్థిలో కళలు నిద్రాణమై ఉంటాయని, వాటిని వెలికి తీసి, వారి ప్రతిభను ప్రపంచానికి చాటేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో స్టేట్ ,డిస్ట్రిక్ ,టౌన్ ర్యాంకులు సాధించిన ఆరుగురు విద్యార్థులకు నగదు రూపంలో ప్రోత్సాహక బహుమతులు అందచేశారు.

## మంచి మార్కులు సాధించాలి

### టెన్త్ విద్యార్థులకు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పిలుపు

### సొంత నిధులతో స్కూల్ గేటు, ఆర్చి నిర్మాణం

రాయచోటి, (చైతన్యరథం): పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుల డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లి మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 60వ వార్షకోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాయచోటి నియోజకవర్గం డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది సంబేపల్లి మండలంలో చదివే పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించి సంబేపల్లి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. త్వరలో పదవ తరగతి పరీక్షలు జరుగునున్న సందర్భంగా విద్యార్థులు ఇప్పటినుంచే బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్కూల్ గేటు, ఆర్చినిర్మాణం చేపట్టాలని డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారిని ఉపాధ్యాయులు కోరగా వెంటనే ఆయన స్పందించి తన సొంత నిధులు ఖర్చు చేసి ఆర్చి నిర్మాణం, గేటు ఏర్పాటు చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సే కాంపిటీషన్లో విజేతలకు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.



### నాడు వైసీపీ హయాంలో హాస్టళ్లన్నీ నరకానికి నకళ్ళు

# నేడు కూటమి నీడలో వసతుల వాకిళ్ళు



నెల్లూరు, (చైతన్యరథం): వైసీపీ హయంలో కళావిహీనంగా ఉన్న హాస్టళ్ళు, నేడు టీడీపీ హయంలో సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతున్నాయని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల తరువాత సాంఘిక సంక్షేమ హాస్టళ్ళకు టీడీపీ ప్రభుత్వం రూ .143 కోట్లతో కనీస సౌకర్యాల కల్పన, మరమ్మతులు చేపట్టింది. వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టిన స్కాలర్ షిప్స్ కోసం కూటమి ప్రభుత్వం రూ.788కోట్లు విడుదల చేసిందన్నారు. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి యువమంత్రి లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కోవూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరులు సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలు ఉండే సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో, వైసీపీ ప్రభుత్వం తన ఐదు సంవత్సరాల పాలనలో కనీస సౌకర్యాల కూడా కల్పించలేదన్నారు. హాస్టళ్ల మరమ్మతులు చేపట్టలేదన్నారు. బాలికలు ఉన్న హాస్టళ్లలో టాయిలెట్స్‌కు తలుపులు కూడా సరిగా లేని పరిస్థితిలో మగ్గిపోయాయన్నారు. అక్కడ ఉంటున్న పిల్లలు నిత్యం దోమల్తో యుద్ధం చేస్తూ, అరాకొర వసతులతో విద్యను అభ్యసించవలసిన పరిస్థితుల్లో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు నరకానికి నకళ్ళుగా మారాయన్నారు. తెలుగుదేశం నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు దుస్థితిని చూసి, అక్కడ ఉంటున్న విద్యార్థులు పడుతున్న అవస్థలు చూసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చలించిపోయారన్నారు. పేద పిల్లలు ఉండే సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాల కల్పన, మరమత్తులు కోసం వెంటనే రూ.143 కోట్లను ముఖ్యమంత్రి కేటాయించారన్నారు. దీనితో శిథిలావస్థకు చేరిన ఎస్సీ హాస్టళ్ల భవనాలకు మరమత్తులు చేపట్టడంతో పాటు అధ్వానంగా ఉన్న హాస్టళ్లలో కనీస సౌకర్యాల కల్పన యుద్ధ ప్రాతిపదికన జరుగుతుందని వెల్లడించారు. నాడు వైసీపీ ప్రభుత్వం హయంలో కళావిహీనంగా ఉన్న హాస్టళ్ళ, నేడు కూటమి హయంలో సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతున్నాయన్నారు. వైసిపి ప్రభుత్వం బకాయిలు పెట్టిన స్కాలర్ షిప్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.788 కోట్లు విడుదల చేసి పేద విద్యార్థులను అదుకుంటోందన్నారు. నాటి వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని రాజకీయ ప్రయోగశాలగా మార్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నారా లోకేష్ గారు విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నా నారా లోకేష్ గారు విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు రీయింబర్స్‌మెంటు, ఉపకార వేతనాల బకాయిలు చెల్లించారన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.



మహా శివరాత్రి పర్వదినాల సందర్భంగా...

## పురాతన మల్లేశ్వరునికి ఒడిబియ్యం సమర్పణ

**పాల్గొన్న ఎమ్మెల్యేలు పరిటాల, అమిలినేని తదితరులు**

అనంతపురం, (చైతన్యరథం): అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, కంబదూరు మండల కేంద్రంలో కొలువై ఉన్న పురాతన మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ గారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కుటుంబ సభ్యులు, పరిటాల సునీతమ్మ కుటుంబ సభ్యులు శివపార్వతులకు పట్టువస్త్రాలు సమర్పించడంతో పాటు, పరిటాల జ్ఞాన పార్వతీదే కి ఒడిబియ్యం సమర్పించారు.

## పుట్టపర్తి ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు

**మాజీమంత్రి డాక్టర్ పల్లె, ఎమ్మెల్యే సింధూర రెడ్డి**



పుట్టపర్తి, (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం శివరాత్రి పండుగ జరుపుకునే ప్రతీ ఒక్కరూ సుఖసంతోషాలతో శివరాత్రి పర్వదినాన్ని ఆనందగా కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలపై ,ఈ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పార్వతీ పరమేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

## నూతన భవనాలు ఏర్పాటు చేయండి

**- మంత్రి లోకేష్‌కు చెరుకూరి రవి కుమార్ విన్నపం**



పోరుమామిళ్ల, (చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గం యువ నాయకుడు చెరుకూరి రవి కుమార్ నాయుడు సోమవారం సచివాలయంలో మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గం సమస్యల గురించి విన్నవించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నియోజకవర్గంలో చాలా చోట్ల ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, డిగ్రీ కళాశాల శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి పునరుద్ధరణకు త్వరితగతిన నిధులు కేటాయించి కొత్త భవనాలు నిర్మించాలని మంత్రిని కోరడం జరిగింది. అలాగే కార్యకర్తల పరిస్థితి ని కూడా ఆయన దృష్టికి తీసుకుపోవడం జరిగింది అన్నారు. మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని రవికుమార్ అన్నారు.

# ఏనుగుల దాడిలో.. మృతుల కుటుంబాలకు భారీ సాయం

**స్పందించిన డిప్యూటీ సీఎం పవన్**
**ప్రభుత్వ తరుపున రూ. పది లక్షల పరిహారం**



రైల్వేకోడూరు,(చైతన్యరథం) కోడూరు మండలం ఉర్లగడ్డ పోడు గ్రామానికి చెందిన ప్రమాదశాత్తు ఏనుగుల దాడిలో మరణించిన వంకాయల దినేష్ కుమార్ కుటుంబానికి కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి . ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయలు అందజేశారు. అనంతరం అంత్యక్రియలకు ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ముక్కా వరలక్ష్మి బుడుగుంట పల్లి పంచాయతీఎస్టీ కాలనీకి చెందిన తుపాకుల మణెమ్మకు 20,000/. అదే గ్రామానికి చెందిన తిరుపతి చెంగల్రాయుడుకు 20.000/ తక్షణ ఆర్థిక సహాయం చేశారు. చనిపోయిన వంకాయల దినేష్ కుమార్, తుపాకుల మణెమ్మ, తిరుపతి చెంగల్రాయుడుల భౌతిక కాయాలకు ముక్కా వరలక్ష్మి రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

**స్పందించిన డిప్యూటీ సీఎం పవన్**

ఘటన గురించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రభుత్వ విప్,రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, కుడా చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి వివరించారు. వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు,



గాయపడిన వారికి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముక్కా వరలక్ష్మి రాజంపేట డీఎఫ్‌వో, డీఎఫ్‌వో ఇతర అధికారులు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

# గవర్నర్ ప్రసంగ సమయంలో వైసీపీ దిగజారుడు ప్రవర్తన



## హుందాగా వ్యవహరించిన కూటమి సభ్యులు

**ఐదేళ్ల రాక్షస పాలన వెలగబెట్టావు కదా**
**నా పాలన మీకు నచ్చితేనే నాకు ఓటెయ్యండన్ని చేతులెత్తి అడుక్కున్నావు కదా**
**వివేకవంతులైన జనం నీ పాలనను అర్థం చేసుకుని గుణపాఠం చెప్పి**
**మాజీ స్థానం ఇచ్చారు కదా.. చాలదా అసెంబ్లీలో మాట్లాడడానికి.**
**నువ్వు మాజీ ముఖ్యమంత్రివా దారిన పోయే దానయ్యవా..**
**దానితో మాట్లాడడానికి నీకేమొచ్చిందయ్యా..**
**హెూదా అడుక్కుంటే ఇచ్చేది కాదని తెలిసీ**
**ప్రజలను తప్పుదోవ పట్టించే కుయుక్తులు..**
**జగన్ రెడ్డివి కాదు నువ్వు జగత్కంత్రీవి!**

శాంతిపురం, (చైతన్యరథం): ఐదేళ్ల రాక్షస పాలన వెలగబెట్టినందుకు జగన్‌రెడ్డికి ప్రజలు మాజీ ముఖ్యమంత్రి అనే హెూదా ఇచ్చారు. జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి, ప్రజా సమస్యలపై సభలో మాట్లాడడానికి అంతకంటే ఏదోకావాలని పిచ్చెక్కినట్లు గుక్క పట్టి ఏడ్వడాన్ని ఎమనుకోవాలో వైసీపీ నేతలంతా ఒక అభిప్రాయానికి వచ్చి ప్రజలకు, ఉభయ సభలకు చెబితే ఆ పార్టీ ఉనికి తెలుస్తుందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు హితవు పలికారు.

గవర్నర్ ప్రసంగం సమయంలో ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యులు వ్యవహరించిన తీరు సమంజసంగా లేదని విమర్శించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం ఈ 8 నెలల్లో కూటమి ప్రభుత్వం ఏ చేసింది, భవిష్యత్‌లో చేయబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి దశ, దిశను ఇవ్వడం జరిగిందన్నారు. శాసనసభ సభ్యులు హుందాగా ప్రవర్తించి ఆదర్శంగా నిలవాలన్నారు. కానీ అందుకు విరుద్ధంగా సభలో వైసీపీ నేతలు వ్యవహరించారన్నారు. వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరును ఖండిస్తున్నాం. 5 కోట్ల ప్రజల మనోభీష్టాలను ప్రతిబింబించే దేవాలయం లాంటి చట్ట సభలో జగన్ రెడ్డి మరోసారి తన అరాచకత్వం చూపారు.చట్టాలను చేసే చట్ట సభలను రాజకీయ ప్రయోజనాల కోసం వేదికగా మార్చుకుని కుట్రలకు పాల్పడుతున్నారు. వైసీపీ హయాంలో సహజవనరుల దోపిడీ, ఎక్సైజ్, ఇసుకలో లోపభూయిష్ట విధానాలతో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని గవర్నర్ కూడా నిర్ధారించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ భారతదేశానికే కాదు, ప్రపంచానికే అభివృద్ధిలో మార్గదర్శిలా నిలిచేలా చేద్దామని గవర్నర్ చట్టసభల్లో చెపుతుంటే మరోవైపు వైసీపీ నేతలు వారి తీరులో ఎటువంటి మార్పు చేసుకోకుండా రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నారు.రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పాలసీలను ప్రభుత్వం ప్రకటించి ప్రజోపయోగ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది.గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ కంపెనీ, టాటా పవర్, బీపీసీఎల్, టీసీఎస్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రానికి క్యూ కట్టయన్న విషయం మరోసారి గవర్నర్ గారి వ్యాఖ్యల ద్వారా స్పష్టమైంది. రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు, 4 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది.స్వర్ణాంధ్ర ఏ2047 సాధించడానికి అవసరమైన రోడ్ మ్యాప్ ను కూడా అమలు చేస్తోంది. 15% వృద్ధి రేటుపై దృష్టి సాధించి సంపన్న ఆరోగ్యకరమైన, సంతోషకరమైన రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గడిచిన 8 నెలల్లో 64 లక్షల మందికి లబ్ది చేకూర్చేలా ఎన్‌టిఆర్ భరోసా కార్యక్రమాన్ని అమలు చేస్తూ ఇప్పటివరకు రూ.29,281 కోట్లు మొత్తాన్ని ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు.

పేదల ఆకలి తీర్చే రూ.5 లకే కడుపునిండా అన్నం పెట్టే 204 అన్న క్యాంటీన్లు పునరుద్ధరించాం. 2029 చివరి నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికీ శాశ్వత గృహాలను నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. గడిచిన 8 నెలల్లో రూ.642 కోట్ల వ్యయం చేసి పి ఎం ఎవై అర్బన్ కింద 76,585 గృహాలు, పి ఎం ఏ వై రూరల్ కింద 37,746, పీఎం జన్ మన్ కింద 305 మొత్తం 1.14 లక్షల గృహాలను పూర్తి చేయడం జరిగింది.ప్రతిపక్ష హెూదా లేకున్నా అగ్రనేతలెందరో హుందాగా వ్యవహరించి రాణించారన్నారు. ఉమ్మడి ఏపీ అసెంబ్లీలో వెంకయ్యనాయుడు, జయపాల్ రెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి నేతలెందరో ప్రజా సమస్యల్ని సమర్థవంతంగా సభ దృష్టికి తేగలిగారన్నారు. లోక్ సభలో వాజ్ పాయ్ ప్రతిపక్ష హెూదా లేకున్నా దేశ సమస్యల్ని సమర్థవంతంగా సభ దృష్టికి తెచ్చారన్నారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 స్థానాలే గెలిచింది. ప్రతిపక్ష హెూదా రావాలంటే 55 ఎంపీలు అవసరం ప్రతిపక్ష హెూదా లేకున్నా రాహుల్ గాంధీ లోక్ సభకు హాజరై దేశ సమస్యలు సభ దృష్టికి తెచ్చారు. ప్రజల సమస్యలపై ధ్యాస వున్నా, చట్ట నిబంధనలపై గౌరవం వున్నా జగన్ అసెంబ్లీకి హాజరయ్యేవారు. జగన్ కు కావాల్సింది హెూదా తప్ప ప్రజా సమస్యలు కాదు. అందుకే అసెంబ్లీకి రాకుండా వితండవాదం చేస్తున్నారు. శాసనసభా సభ్యత్వం పోతుందనే భయంతోనే జగన్ శాసనసభకు హాజరవుతున్నారన్నారు. ప్రజలిచ్చిన హెూదాను కోరుకోవడం ఆయన నియంత ధోరణిని స్పష్టం చేస్తున్నదన్నారు.

చైతన్యరథం

# నేటితో ముగియనున్న మహా కుంభమేళా

## - 60 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు



ప్రయాగ్‌రాజ్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళా బుధవారంతో ముగియనుంది. గత జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళాలో ఇప్పటికి 60 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. బుధవారంతో ఈ ఆధ్యాత్మిక వేడుక ముగుస్తుండడం, మహా శివరాత్రి కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందులోభాగంగా మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా మారుస్తున్నామని ప్రకటించారు. ఈ ఆంక్షలు ప్రయాగ్రాజ్ మొత్తం అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. స్థానికుల కోసం నిత్యావసరాలను తీసుకొచ్చే వాహనాలను మాత్రమే అనుమతిస్తామని తెలిపారు. ప్రజలకు ఉచిత ఆహార, వైద్య సదుపాయాలు ఏర్పాటుచేశామన్నారు. భక్తులు తమకు సమీపంలోని ఘాట్లలోనే పుణ్యస్నానాలు ఆచరించాలని సూచించారు. కొన్నిరోజుల క్రితం మౌని అమావాస్య, వసంత పంచమి వంటి ముఖ్యమైన రోజుల్లో భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో ప్రయాగ్రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవునా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో భక్తులు 24 గంటల పాటు ట్రాఫిక్ లో చిక్కుకుపోయారు. రద్దీని నివారించడానికి కొన్ని గంటల పాటు భక్తులు ఎవరూ కుంభమేళాకు రావద్దని అధికారులు ప్రకటించారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీంతో మళ్లీ అలాంటి పరిస్థితి తలెత్తొద్దనే ఉద్దేశంతో ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఇప్పటివరకు పవిత్ర త్రివేణి సంగమంలో 60 కోట్ల మందికి పైగా పుణ్యస్నానాలు ఆచరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.

### గిన్నిస్ రికార్డ్

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా సందర్భంగా ఒక గిన్నిస్ రికార్డు నమోదయింది. 15 వేల మంది కార్మికులు చీపురు చేతపట్టి క్లీన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ప్రయాగ్‌రాజ్ మేయర్ గణేశ్ కేసర్వాని, మహాకుంభ్ ప్రత్యేక ఈవో ఆకాంక్ష రాణా పర్యవేక్షించారు. రికార్డుకు సంబంధించిన తుది నివేదిక మూడు రోజుల్లో వెలువడనున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇక, 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళాలో 10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్నారు.

## మరో భాషా యుద్ధానికి సిద్ధం: స్టాలిన్



చెన్నై: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు. ఈ అంశం దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తి అని వ్యాఖ్యానించారు. చెన్నైలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించేందుకు మార్చి 5న అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేయనున్నామని తెలిపారు. జనాభాను నియంత్రించడం భారత్ ముందున్న అతిపెద్ద లక్ష్యం, ఇందులో తమిళనాడు విజయం సాధించింది. అయితే.. తక్కువ జనాభా ఉండడం వల్ల పార్లమెంట్ సీట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని రాష్ట్రం ఎదుర్కొంటోంది. ఒకవేళ సీట్లు తగ్గితే.. 39 కాకుండా 31 మంది ఎంపీలు మాత్రమే ఉంటారని స్టాలిన్ పేర్కొన్నారు.

జాతీయ విద్యావిధానం (ఎస్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు–కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని ఉద్దేశిస్తూ స్టాలిన్ మరోసారి మాట్లాడారు. మరో భాషా యుద్ధం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కాగా.. నూతన విద్యావిధానం ద్వారా హిందీని బలవంతంగా రుద్దుతున్నారంటూ.. రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపివేశారని గతంలో స్టాలిన్ ప్రభుత్వం ఆరోపించింది. భాషలను రాజకీయ కోణంలో చూడవద్దంటూ కేంద్రాన్ని కోరింది. తమిళనాడుతో పెట్టుకోవద్దంటూ స్టాలిన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఇటీవల స్పందించిన ప్రధాని మోదీ.. భారతీయ భాషల మధ్య మంటలు పెట్టొద్దంటూ హితబోధ చేశారు. దేశ భాషల మధ్య ఎన్నడూ వైరం లేదని.. అవన్నీ పరస్పరం చేయూతనందించుకుంటూ సుసంపన్నమయ్యాయని తెలిపారు.

## కేంద్రమంత్రి గోయల్‌తో శశిథరూర్ సెల్ఫీ

### - కాంగ్రెస్‌కు గుడ్‌బై చెబుతారనే ఊహాగానాలు



ఢిల్లీ: కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఆ పార్టీని వీడే అవకాశం ఉన్నట్లు కొద్దిరోజులుగా ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ఆయన వ్యవహరించిన తీరును థరూర్ ప్రశంసించడం, కేరళలో సీపీఎం సర్కారు విధానాలను మెచ్చుకుంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఈ వార్తలకు కారణమవగా తాజాగా సోషల్ మీడియాలో ఆయన చేసిన పోస్ట్ వీటికి బలం చేకూర్చుతున్నట్లు ఉంది. భారత్–యూకే వాణిజ్య ఒప్పందంపై చర్చల తర్వాత శశిథరూర్ కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, బ్రిటన్ సెక్రటరీ ఆఫ్ ట్రేడ్ జోనాథన్ రేనాల్డ్స్ కలిసి తీసుకున్న సెల్ఫీ ఫొటోను షేర్ చేశారు. ఇరుదేశాల మధ్య చాలాకాలంగా నిలిచిపోయిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పునరుద్ధరణ జరిగిందని, ఇది స్వాగతించదగిన పరిణామమని రాసుకొచ్చారు. వారిని కలవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

గతకొద్ది రోజులుగా శశిథరూర్ తీరు కాంగ్రెస్‌కు దూరమవుతున్నట్లు ఉందని పలు మీడియా కథనాలు వెలువడుతున్నాయి. త్వరలో ఆయన కాషాయ జెండా కప్పుకోనున్నారని.. అందువల్లే అమెరికా పర్యటన సమయంలో ప్రధాని మోదీకి మద్దతిస్తూ మాట్లాడారని పేర్కొన్నాయి. కాగా ఈ వార్తలను కాంగ్రెస్ నేత కొట్టిపడేశారు. ఎల్లప్పుడూ పార్టీ ప్రయోజనం కోసం మాత్రమే మాట్లాడలేమని... దేశ ప్రయోజనాలను కూడా దృష్టిలో ఉంచుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. అలాగే తాను సీపీఎం ప్రభుత్వ విధానాలను మెచ్చుకోలేదని.. స్టార్టప్ రంగంలో కేరళ ప్రగతిని ప్రజలకు వివరించానని అన్నారు. శశిథరూర్ ఆదివారం ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓ సందేశం పంపారు. పార్టీకి తన అవసరం లేదనుకుంటే చెప్పాలని తన ముందు చాలా ప్రత్యామ్నాయాలు ఉన్నాయన్నారు. "పార్టీ నన్ను కోరుకుంటే. పార్టీ కోసం నేనుంటాను. లేకపోతే నా పనులు నాకు చాలానే ఉన్నాయి. సమయం గడిపేందుకు నాకు వేరే ప్రత్యామ్నాయాలు లేవనుకోకండి. పుస్తకాలు.. ప్రసంగాలు.. సదస్సుల కోసం ప్రపంచం నలుమూలల నుంచి ఆహ్వానాలు.. ఇవన్నీ ఉన్నాయి" అని పేర్కొన్నారు. దీంతో ఆయన పార్టీ మారనున్నారనే వార్తలు వస్తున్నాయి.

## ఢిల్లీ మద్యం విధానంతో రూ. 2వేల కోట్ల నష్టం

### - అసెంబ్లీ ముందుకు కాగ్ నివేదిక



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో గత ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానంపై కాగ్ నివేదిక పెనుదుమారం రేపింది. ఈ నివేదికను తాజాగా బీజేపీ సర్కారు అసెంబ్లీలో ప్రవేశపెట్టి అందులోని అంశాలను బయట పెట్టింది. 2021–22లో తీసుకొచ్చిన మద్యం విధానం కారణంగా ఢిల్లీ ప్రభుత్వానికి రూ.2000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాగ్ తేల్చింది. నిపుణుల అభిప్రాయాలు తీసుకోకపోవడం. ఫిర్యాదులు వచ్చినా బిడ్డింగును అనుమతించడం, ఉల్లంఘనలకు జరిమానా వేయకపోవడం, విధానాల రూపకల్పనలో పారదర్శకత లేకపోవడం వంటివి చోటుచేసుకున్నాయని కాగ్ నివేదికలో తెలిపింది. కొత్త మద్యం విధానం కారణంగా అప్పటి ప్రభుత్వం రూ.941.53 కోట్ల ఆదాయం కోల్పోయిందని నివేదికలో పేర్కొంది. ఇక, లైసెన్సు ఫీజుల కింద మరో రూ.890.15 కోట్లు నష్టపోయినట్లు తెలిపింది. లైసెన్సుదారులకు మినహాయింపుల రూపంలో మరో రూ.144 కోట్లు కోల్పోయినట్లు వెల్లడించింది.

ఈ నూతన మద్యం విధానాన్ని అప్పటి కేజ్రీవాల్ సర్కారు తీసుకొచ్చింది. దీనిపై విమర్శలు రావడంతో కొన్ని నెలలకే దాన్ని వెనక్కి తీసుకుంది. అనంతరం ఈ వ్యవహారంపై ఈడీ, సీబీఐ కేసులు నమోదయ్యాయి. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మరో సీనియర్ నేత మనీశ్ సిసోదియా జైలుకెళ్లి బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే.

ఆప్ ఎమ్మెల్యేల సస్పెన్షన్..

మరోవైపు, మంగళవారం నాటి సభా కార్యకలాపాల నుంచి ఆప్ ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. సీఎం కార్యాలయం నుంచి బీఆర్ అంబేడ్కర్, భగత్ సింగ్ ఫొటోలు తొలగించారంటూ ప్రతిపక్ష ఆప్ నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఉదయం సభ ప్రారంభం కాగానే లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతుండగా.. ఆప్ నేతలు నిరసనలు చేపట్టారు. దీంతో స్పీకర్ విజేందర్ గుప్తా వారిని సభ నుంచి సస్పెండ్ చేశారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేత అతిశీ సహా 12 మంది విపక్ష ఎమ్మెల్యేలను ఒకరోజంతా అసెంబ్లీకి రాకుండా సస్పెండ్ చేస్తున్నట్లు సభాపతి వెల్లడించారు.

మద్యం కుంభకోణంపై కాగ్ ఇచ్చిన నివేదికపై ప్రజల దృష్టిని మరల్చేందుకు ఆప్ నిరసనలకు పాల్పడుతోందని అధికార బీజేపీ ఆరోపించింది. ముఖ్యమంత్రి కార్యాలయంలో మహాత్మాగాంధీ, అంబేద్కర్, భగత్ సింగ్, రాష్ట్రపతి, ప్రధానమంత్రుల చిత్రపటాలు ఉన్నాయని పేర్కొంటూ ఇప్పటికే ఓ ఫొటోను విడుదల చేసింది.

## భారత్‌పై ఆరోపణలు తగవు

### - బంగ్లాదేశ్‌కు విదేశాంగమంత్రి జైశంకర్ హితవు



ఢిల్లీ: బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వంలోని నాయకులు తరచూ భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ మండిపడ్డారు. ప్రతిదానికి భారతదేశమే కారణమంటూ ఆరోపించడం మానుకోవాలని ఆ దేశానికి సూచించారు. ఇటీవల మస్కట్లో ఆ దేశ విదేశాంగ సలహాదారు తౌహిద్ హుస్సేన్‌తో జైశంకర్ భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జైశంకర్ ఈ మేరకు వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 1971 నుంచి బంగ్లాదేశ్‌తో మంచి సంబంధా లు ఉన్నాయి. ఇటీవల అక్కడి మధ్యంతర ప్రభుత్వ నాయకులు ప్రతిదానికి భారత్‌ను నిందిస్తున్నారు. అవి చూస్తే.. చాలా హాస్యాస్పదం గా ఉంటున్నాయి. రెండు ప్రధాన కారణాలతో ఈ ద్వైపాక్షిక సంబంధా ల్లో సమస్యలు తలెత్తాయి. అందులో మొదటిది.. మైనారిటీలపై మతపరమైన దాడులు. దీనిపై ఆ దేశ నాయకులతో అనేకసార్లు చర్చలు జరిపాం. కాగా.. రెండోది ఆ దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు.మా వరకు బంగ్లాతో మంచి సంబంధాలు కోరుకుంటు న్నాం. వారు ఎలాంటి సంబంధాలు కావాలనుకుంటున్నారో వారే నిర్ణయించుకోవాలని ఓ బహిరంగ కార్యక్రమంలో జైశంకర్ స్పష్టం చేశారు.

బంగ్లాదేశ్‌లో జర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఇటీవల బంగ్లాలో మళ్లీ ఆందోళనలు మొదలయ్యాయి. వీటిని ఢాకా అధికారులు ఖండిస్తూ.. ఆమె చేస్తున్న తప్పుడు ప్రకటనలను నిరోధించాలని బంగ్లాదేశ్‌లోని భారత తాత్కాలిక హైకమిషనర్‌ను కోరారు.

## పంజాబ్‌కి పాకిన బుల్‌డోజర్ సంస్కృతి

### - మాదక ద్రవ్యాల మాఫియా సభ్యుల ఇళ్లు ధ్వంసం



చండీగఢ్: బుల్‌డోజర్ సంస్కృతి పంజాబ్‌కు కూడా విస్తరించింది. వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారి ఆస్తులు ధ్వంసం చేసేందుకు పలు రాష్ట్రాలు బుల్డోజర్‌ను ప్రయోగించి వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా పంజాబ్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో వెళ్తున్నట్లు కనిపిస్తోంది. మాదకద్రవ్యాల మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు చర్యలు తీసుకుంటున్న అక్కడి 'ఆప్' ప్రభుత్వం.. నిందితులపై 'బుల్డోజర్'ను ప్రయోగించింది. నిందితులు అక్రమంగా నిర్మించిన ఇళ్లను నేలమట్టం చేయడంతోపాటు వారి వాహనాలనూ స్వాధీనం చేసుకునే పనిలో నిమగ్నమైంది. తాల్వాండీ గ్రామానికి చెందిన సోనూ అనే వ్యక్తి మూడేళ్లుగా మాదక ద్రవ్యాల మాఫియాలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఇతడిపై ఆరు ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. చర్యలకు ఉపక్రమించిన పంజాబ్ పోలీసులు అక్రమంగా నిర్మించిన అతడి ఇంటిని నేలమట్టం చేశారు. లూధియానాకు చెందిన రాహుల్ హన్స్ కూడా డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో ఇటీవల అరెస్టయ్యాడు. ఇతడి విలాసవంతమైన భవంతిని కూడా అధికారులు కూల్చివేశారు. ఈ చర్యలపై పోలీసు ఉన్నతాధికారులు స్పందిస్తూ... మాదకద్రవ్యాలను విక్రయించగా వచ్చిన సొమ్ముతోనే ఈ ఇళ్లను నిర్మించినట్లు గుర్తించామన్నారు. వారి వాహనాలను కూడా సీజ్ చేస్తున్నామని చెప్పారు. కేవలం లూధియానా కమిషనరేట్ పరిధిలోనే దాదాపు 78 మంది డ్రగ్స్ విక్రేతలను గుర్తించామని, రానున్న రోజుల్లో వారికీ ఇటువంటి చర్యలు తప్పవని హెచ్చరించారు.

### రష్యా-ఉక్రెయిన్ మధ్య

# త్వరలోనే కాల్పుల విరమణ: మేక్రాన్



రష్యా- ఉక్రెయిన్ మధ్య పోరు ముగింపుదశకు చేరుకున్న సంకేతాలు బలంగా వెలువడుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమావేశం ముగిసిన అనంతరం ఫ్రాన్స్ అధినేత ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ 'ఫాక్స్ న్యూస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మరికొన్ని వారాల్లో రష్యా- ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సాధ్యమేనని పేర్కొన్నారు. కానీ, ఇందుకోసం మాస్కోనుంచి బలమైన సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరమని వెల్లడించారు. దీంతోపాటు చర్చల సమయంలో క్రెమ్లిన్‌తో ట్రంప్ సహా మిగిలిన నేతలు మొత్తం అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

"2014నుంచి మనకు రష్యాతో కాల్పుల విరమణ ఒప్పందం ఉంది. దానిని ప్రతిసారి ఉల్లంఘించారు. ఏ శాంతి ఒప్పందంలోనైనా ఉక్రెయిన్ పూర్తిగా లొంగిపోకూడదు. పుతిన్‌తో ఏ ఒప్పందానికైనా వెనుక సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరం.

ట్రంప్ రెండో విడత ఎంపికై శ్వేతసౌధంలో అడుగుపెట్టడమే కీలక మలుపు. కొన్ని వారాల్లో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ సాధ్యమని నమ్ముతున్నాను. మరో 30మంది ఐరోపా నేతలు, మిత్రులతో చర్చలు జరిపాను. వారు కూడా ఉక్రెయిన్‌కు సెక్యూరిటీ గ్యారెంటీ విషయంలో సానుకూలంగా ఉన్నారు. బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌తో కలిసి ఆ ప్రాంతంలోకి దళాలను పంపడంపై పనిచేస్తున్నాం. అవి సరిహద్దుల్లోకి వెళ్లవు. యుద్ధంలో పాల్గొనవు. కానీ, ఒప్పందం ప్రకారం కొన్ని ప్రాంతాల్లో మాత్రం శాంతిని కొనసాగించడానికి అవి ఉంటాయి" అని మేక్రాన్ పేర్కొన్నారు. యుద్ధాన్ని వీలైనంత వేగంగా ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధినేత మేక్రాన్ చర్చలు జరిపారు.

# ఇరాన్ షాడో ట్యాంకర్లపై అమెరికా ఆంక్షలు

**- జాబితాలో భారత కంపెనీల పేర్లూ ఉన్నాయి**



ఇరాన్‌నుంచి చమురును ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు సరఫరా కాకుండా అడ్డుకొనేందుకు అమెరికా చర్యలు చేపట్టింది. దీంతో షాడో ట్యాంకర్లు, వాటి ఆపరేటర్లు, మేనేజర్లను అమెరికా టార్గెట్ చేస్తూ తాజాగా ఆంక్షలు విధించింది. ఈ విషయాన్ని అగ్రరాజ్య విదేశాంగ శాఖ ప్రకటించింది. వివిధ దేశాలకు చెందిన 30మంది వ్యక్తుల పేర్లు, ట్యాంకర్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఇందులో భారతీయుల పేర్లూ చేర్చినట్టు తెలుస్తోంది. వీరంతా ఇరాన్ చమురు విక్రయాలు, బ్రోకరేజీల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. హాంకాంగ్, యూఏఈలోని చమురు బ్రోకర్లు, నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీలు ఉన్నాయి.

"ఇరాన్ తరచూ లక్షల పీపాల చమురును ఎగుమతి చేయడానికి రహస్య ట్యాంకర్లు, షిప్పింగ్ కంపెనీలు, బ్రోకర్లపై ఆధారపడుతోంది. ఇలా వచ్చిన నిధులను ఇతర దేశాలను అస్థిరపరిచే చర్యలకు వాడుతోంది. ఇరాన్ చమురు సరఫరా గొలుసుకట్టు వ్యవస్థలను దెబ్బతీయడానికి అమెరికా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగిస్తోంది. ఎవరైనా ఇరాన్‌తో ఆయిల్ డీల్స్ చేస్తే తమ ఆంక్షల పరిధిలోకి వస్తారు" అని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ వెల్లడించారు.

ఈ సరికొత్త ఆంక్షల పరిధిలోకి భారత్‌లోని కొన్ని కంపెనీలు రానున్నాయి. వీటిల్లో బీఎస్ఎం మారిటైమ్ లిమిటెడ్ లైబిలిటీ పార్టనర్షిప్, ఆస్టిన్షిప్ మేనేజ్మెంట్ ప్రైవేటు లిమిటెడ్, కాస్మోస్ లైన్స్ ఐఎన్సీ సంస్థలున్నాయి. ఇవన్నీ ఉద్దేశపూర్వకంగానే ఇరాన్‌తో కలిసి చమురు రవాణా, కొనుగోలు, మార్కెటింగ్‌వంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు అమెరికా పేర్కొంది.

వీటితో పాటు ఫ్లక్స్ మారిటైమ్ ఎల్ఎల్‌పీ సంస్థ ఓ నౌకకు టెక్నికల్ మేనేజర్‌గా పనిచేసింది. ఆ ఓడ లక్షల టన్నుల ఇరాన్ ముడి చమురును రవాణా చేసిందని అమెరికా ట్రెజరీ డిపార్ట్మెంట్ పేర్కొంది. ఈసారి ఆంక్షల జాబితాలో ఇరాన్‌కు చెందిన ఆయిల్ టెర్మినల్స్ కంపెనీని కూడా చేర్చారు. ఈ సంస్థ వ్యాపారానికి సంబంధించిన మొత్తం కార్యకలాపాలను పర్యవేక్షిస్తుందని పేర్కొంది.

ఇరాన్‌పై వీలైనంత ఆర్థిక ఒత్తిడిని సృష్టించాలని ట్రెజరీ సెక్రటరీని ఆదేశిస్తూ ఈనెల మొదట్లో ట్రంప్ ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌పై సంతకం పెట్టాడు. ఇదేవిధంగా విదేశాంగ శాఖను కూడా ఆయన ఆదేశించారు. ఇరాన్ చమురు ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయేలా చూడాలన్నారు.

### సిబ్బందిపై చేయి వేసినందుకు..

# మంత్రి పదవి ఊడింది!



తన మంత్రి పదవికి రాజీనామా చేసినట్టు న్యూజిలాండ్ నేత ఆండ్రూ బేలీ వెల్లడించారు. ఒక చర్చలో భాగంగా సిబ్బంది భుజంపై చేయి వేసినందుకు ఆయన పదవి ఊడింది. ఆ సమయంలో తన ప్రవర్తన అహంకారపూరితమైనదేనని బేలీ అంగీకరించారు. "అలా ప్రవర్తించినందుకు క్షమించండి. చర్చలో మునిగిపోయి.. సిబ్బంది భుజంపై చేయి వేశాను. అది సరైంది కాదు. ఈ వ్యవహారంపై కేసు కూడా నమోదైంది" అని బేలీ మీడియాకు వెల్లడించారు.

క్రిస్టోఫర్ లక్సన్ నేతృత్వంలోని న్యూజిలాండ్ ప్రభుత్వంలో కామర్స్ మంత్రిగా బేలీ పనిచేశారు. ఫిబ్రవరి 18న ఈ ఘటన జరిగింది. ఇప్పటికే ఆయన రాజీనామాను ఆమోదించినట్టు లక్సన్ తెలిపారు. ఇక తాను మంత్రి పదవికి రాజీనామా చేసినప్పటికీ.. ఎంపీగా కొనసాగుతానని ఆండ్రూ బేలీ వెల్లడించారు. ఇదిలాఉంటే కొన్ని నెలల క్రితం కూడా అమర్యాదపూర్వక ప్రవర్తనకు సంబంధించిన విమర్శలు ఎదుర్కొన్నారు. గత అక్టోబర్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి ఆయన తాగి వచ్చారని, కించపరిచేలా మాట్లాడారని ఒక వర్కర్ ఫిర్యాదు చేశారు. "నా మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారు. ఆ సమయంలో నేను తాగలేదు" అంటూ ఈ నేత క్షమాపణలు చెప్పాల్సివచ్చింది.

# ఒహాయో గవర్నర్ బరిలో వివేక్



భారత సంతతి అమెరికన్, సిన్సినాటిలో జన్మించిన బయోటెక్ పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామి (39) ఒహాయో గవర్నర్‌గా పోటీ చేసేందుకు సర్వసన్నద్ధమయ్యారు. తన ప్రచారాన్ని సిన్సినాటిలో ప్రారంభించనున్నారు. ఒహాయో అటార్నీ జనరల్ దవే యోస్ట్ కూడా ఈ పదవికి పోటీ పడుతున్నట్టు జనవరిలో ప్రకటించారు. అపలాచియాకు చెందిన నల్లజాతి పారిశ్రామికవేత్త హీథర్ హిల్, వైద్య విభాగం మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎమీ ఏక్టన్ (డెమోక్రాట్) గవర్నర్ పదవి బరిలో దిగుతున్నారు.

***వివేక్.. మా మద్దతు మీకే: ట్రంప్, మస్క్***

భారత సంతతికి చెందిన అమెరికన్ వివేక్ రామస్వామి ఒహాయో గవర్నర్ అభ్యర్థిత్వానికి వేగంగా మద్దతు సమకూరుతోంది. తాజాగా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డోజ్ సారథి ఎలాన్ మస్క్‌లు అతనికి అండగా నిలిచారు. రామస్వామి ఒహాయోను కచ్చితంగా ఉన్నతస్థానంలో ఉంచుతారని విశ్వాసం వ్యక్తంచేశారు.

ట్రూత్ సోషల్‌లో ట్రంప్ స్పందిస్తూ.. "గొప్ప రాష్ట్రమైన ఒహాయో గవర్నర్ పదవికి వివేక్ రామస్వామి పోటీపడుతున్నారు. అతడు నాకు బాగా తెలుసు. ప్రత్యర్థిగా ఉన్నాను కూడా. రామస్వామిలో ఏదో ప్రత్యేకత ఉంది. కుర్రాడు, తెలివైనవాడు. మన దేశాన్ని నిజంగా ప్రేమించే చాలా మంచి వ్యక్తి వివేక్. అతడు ఒహాయోకు గొప్ప గవర్నర్ అవుతాడు. రాష్ట్రాన్ని ఎప్పుడూ వెనకపడనీయడు. నా సంపూర్ణ మద్దతు అతడికి ఉంది" అని పేర్కొన్నారు.

మరోవైపు ఎలాన్ మస్క్ కూడా రామస్వామికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "గుడ్లక్, నీకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది" అని పేర్కొన్నాడు. దీనికి వివేక్ స్పందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. బయోటెక్ పారిశ్రామికవేత్త అయిన రామస్వామి 2024 అధ్యక్ష ఎన్నికల బరిలోదిగి అమెరికా దృష్టిని ఆకర్షించారు. కానీ, మధ్యలో వైదొలిగి ట్రంప్‌నకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత డోజ్ సంయుక్త సారథిగా ఆయనను ట్రంప్ ప్రకటించారు. కానీ, వివిధ కారణాలతో ఆ బాధ్యతలు స్వీకరించకుండా ఒహాయో గవర్నర్ పదవిపై ఆసక్తి కనబర్చాడు. తాజాగా తన అభ్యర్థిత్వాన్ని బహిరంగంగానే ప్రకటించారు.

# 29 మిలియన్ డాలర్లు ఎప్పుడిచ్చారు?

**యూఎస్ ఎయిడ్ నిధుల వివాదంపై బంగ్లాదేశ్**




భారత్‌లో ఓటింగును పెంచేందుకు బైడెన్ హయాంలో అమెరికా చేసిన సాయంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదే పదే విమర్శలు చేస్తున్నారు. యూఎస్ఎయిడ్ ద్వారా అందిన 21 మిలియన్ డాలర్ల (మన కరెన్సీలో దాదాపు రూ.182 కోట్లు) నిధులపై రాజకీయంగా పెను దుమారం కొనసాగుతోంది. బంగ్లాదేశ్‌కూ యూఎస్ ఎయిడ్ ద్వారా రూ.251 కోట్లను (29 మిలియన్ డాలర్లు) సాయంగా అందించామని, ఆ నిధులతో వారు కమ్యూనిస్టులకు ఓటేశారని ట్రంప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా బంగ్లాదేశ్ స్పందించింది.

"ఆ నిధులు మా రికార్డుల్లో నమోదు కాలేదు. ఏయే ఎన్జీవోల ప్రమేయం ఉందని వారు చెప్తే.. మేం వాటిని గుర్తిస్తాం. మా పరిధి దాటి వారు నిధులు ఎలా పంపుతున్నారో మాకు తెలియదు" అని బంగ్లాదేశ్ ఎన్జీవో వ్యవహారాల బ్యూరో చీఫ్ వెల్లడించారు. అలాగే 75 ఎన్జీవోలకు విదేశీ నిధులు అందుతున్నాయని తెలిపారు. విదేశీ దాతలు నమోదిత ఎన్జీఓలకు విరాళం ఇస్తే.. ఆ వివరాలు తమ రికార్డులో ఉంటాయన్నారు. యూఎస్ ఎయిడ్ నుంచి ప్రభుత్వానికి అందిన నిధులు ఏజెన్సీలకు బదిలీ అయితే ఆ లెక్కలు తమ దగ్గర ఉండవని తెలిపారు.

మన దేశం కూడా ఈ నిధుల గురించి స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. యూఎస్ ఎయిడ్ ద్వారా భారత్‌లోని ఏడు ప్రాజెక్టులకు 2023-24లో రూ.6,498 కోట్ల (750 మిలియన్ డాలర్లు) నిధులు వచ్చాయని, అయితే అవి ఎన్నికల్లో ఓటింగును పెంచడానికి కాదని కేంద్ర ఆర్థికశాఖ స్పష్టం చేసింది. భారత ప్రభుత్వంతో కలిసి యూఎస్ ఎయిడ్ కొన్ని ప్రాజెక్టులపై పని చేస్తోందని వెల్లడించింది. అమెరికా సాయంపై రాజకీయ దుమారం చెలరేగుతున్నవేళ కేంద్ర ఆర్థికశాఖ ఈ వివరణ ఇచ్చింది. అంతేకాని ఎన్నికల్లో ఓటింగును పెంచడానికి ఎటువంటి నిధులు రాలేదని స్పష్టం చేసింది.

# పసిపిల్లల్నీ వదల్లేదు..

**- 299మందిపై వైద్యుడి అత్యాచారం**

**- ఫ్రాన్స్‌లో బయటపడిన దారుణం**





పవిత్రమైన వైద్య వృత్తిలోవున్న వ్యక్తి విచక్షణ మరిచి క్రూరంగా ప్రవర్తించాడు. రోగులకు వైద్యం చేయాల్సింది పోయి.. వారిపై అకృత్యాలకు ఒడిగట్టాడు. మూడు దశాబ్దాల కాలంలో ఏకంగా 299మంది రోగులపై అత్యాచారానికి పాల్పడ్డాడు. వీరిలో అధికశాతం చిన్నారులే కావడం మరింత దారుణం. ఫ్రాన్స్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన కేసులో నిందితుడైన 74 ఏళ్ల జోయెల్ లిస్నార్కెక్‌పై విచారణ కొనసాగుతోంది.

***నిందితుడి ఇంట్లో 3 లక్షల ఫొటోలు..***

ఫ్రాన్స్‌లోని బ్రిటానీ ప్రాంతంలో నిందితుడు జోయెల్ ఓ ఆసుపత్రిలో సర్జన్‌గా పని చేసేవాడు. 30ఏళ్లపాటు తన వద్దకు వచ్చే రోగులపై అతడు ఈ దారుణాలకు పాల్పడ్డాడు. వారు మత్తులో ఉండగా లైంగిక దాడికి పాల్పడేవాడు. అయితే, అతడి అకృత్యాలు బయటపడింది మాత్రం 2017లో తన పొరుగింట్లో ఉన్న ఓ ఆరేళ్ల చిన్నారిపట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో జోయెల్‌పై కేసు నమోదైంది. కేసు దర్యాప్తు నిమిత్తం పోలీసులు ఇంట్లో సోదాలు చేపట్టగా ఏకంగా 3 లక్షలకుపైగా ఫొటోలు బయటపడ్డాయి. 650కి పైగా అశ్లీల వీడియోలు గుర్తించారు. నిందితుడి మానసిక ప్రవర్తన చూసి పోలీసులు నిర్ఘాంతపోయారు.

చిన్నారులు, జంతువులకు ఎక్కువగా ఆకర్షితుడై శృంగార కార్యకలాపాలు నెరుపుతున్నట్టు అతడి డైరీల్లో చూసి అధికారులు షాకయ్యారు. ఎవరెవరిపై లైంగిక దాడి జరిపిన విషయాలను ఎప్పటికప్పుడు నోట్ చేసుకున్నట్టు గుర్తించారు. ఆ ఘటన తర్వాత మరో నలుగురు చిన్నారులు కూడా అతడి బాధితులని తేలడంతో 2020లో కోర్టు జోయెల్‌ను దోషిగా తేల్చి 15ఏళ్ల జైలు శిక్ష విధించింది. కేసును మరింత లోతుగా దర్యాప్తు చేయగా.. అతడి పాపాల చిట్టా బయటపడింది. అయితే, బాధితుల్లో చాలామందికి తాము అత్యాచారానికి గురైన విషయం కూడా తెలియకపోవడం గమనార్హం. జోయెల్ డైరీలో తమ పేర్లను చూసే తాము ఈ విషయం తెలుసుకున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

***299 మందిపై దారుణాలు..***

నాలుగు నెలలుగా ఈ కేసులో విచారణను ముమ్మరం చేయగా.. తాజాగా అతడు కోర్టులో నేరాన్ని అంగీకరించాడు. 1989 నుంచి 2014 మధ్య 158మంది అబ్బాయిలు, 141మంది అమ్మాయిలపై అతడు అత్యాచారానికి పాల్పడినట్టు న్యాయస్థానంలో తెలిపాడు. వీరిలో అత్యధికులు చిన్నారులేనని పేర్కొన్నాడు. "నేను చాలా క్రూరమైన పనులు చేశా. ఆ పిల్లల మనసుకు అయిన ఈ గాయం ఎన్నటికీ మానదని తెలిసినా అలా ప్రవర్తించా. నా చర్యలకు పూర్తి బాధ్యత వహిస్తున్నా" అని జోయెల్ తెలిపాడు. ప్రస్తుతం దీనిపై విచారణ కొనసాగుతోంది. ఒకవేళ అతడిని దోషిగా తేలిస్తే మరో 20ఏళ్లు శిక్షపడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది..



# రచిన్ అరుదైన రికార్డ్

**- వన్డే ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ అరంగేట్ర మ్యాచ్‌ల్లో సెంచరీ**

గాయం కారణంగా వన్డే సిరీస్‌కు దూరమైన న్యూజిలాండ్ యంగ్ క్రికెట్ రచిన్ రవీంద్ర తాజాగా అదిరిపోయే ఇన్నింగ్స్‌తో సత్తా చాటాడు. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే సెంచరీతో చెలరేగిపోయాడు. అలా తన కమ్‌బ్యాక్‌ను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నాడు.

237 పరుగుల లక్ష్యాన్నిఛేదించే క్రమంలో 15 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయి కుప్పకూలిన కివీస్‌ను రచిన్ తన ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. టామ్ లాథమ్, డెవాన్ కాన్వేతో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అలా 95 బంతుల్లో సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. అయితే ఆ మ్యాచ్‌లో ఓవరాల్‌గా 105 బంతులు ఎదుర్కొన్న రచిన్, 12 ఫోర్లు, అలాగే ఓ సిక్సర్‌తో 112 పరుగులను స్కోర్ చేసి పెవిలియన్ బాట పట్టాడు.

అయితే తన సూపర్ సెంచరీతో జట్టును గట్టెక్కించడం వల్ల కివీస్ తమ లక్ష్యాన్ని 5 వికెట్లు కోల్పోయి 46.1 ఓవర్లలోనే ఛేదించింది. అందుకుంది. దీంతో తమ సెమీస్ బెర్త్‌ను న్యూజిలాండ్ ఖారారు చేసుకుంది. ఇక ఈ మ్యాచ్‌లో శతకొట్టిన రవీంద్ర పలు అరుదైన ఘనతలను తన పేరిట లిఖించుకున్నాడు.

రచిన్ ఖాతాలో పడ్డ రికార్డులు ఇవే!

వన్డే ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ ఇలా రెండింటిలోనూ అరంగేట్రంలోనే సెంచరీ సాధించిన ఏకైక బ్యాటర్‌గా రచిన్ చరిత్రకెక్కాడు. ఐసీసీ వన్డే వరల్డ్‌కప్–2023లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే అతడు సెంచరీ కొట్టాడు. ఆ తర్వాత తాజాగా బంగ్లాతో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ తొలి మ్యాచ్‌లోనూ శతకంతో చెలరేగిపోయాడు.

వన్డే ప్రపంచకప్ చరిత్రలో ఇప్పటివరకు 19 మంది మాత్రమే తమ అరంగేట్ర మ్యాచ్‌లో సెంచరీ సాధించారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో 15 మంది ప్లేయర్లు తమ ఫస్ట్ మ్యాచ్‌లోనే 100 పరుగులు తమ ఖాతాలో వేసుకున్నారు. అయితే ఈ రెండు ఈవెంట్ల అరంగేట్ర మ్యాచ్‌ల్లో సెంచరీ స్కోర్ చేసిన తొలి ప్లేయర్‌గా రచిన్ రికార్డుకెక్కడం విశేషం.

ఇదిలా ఉండగా, రచిన్ తన కెరీర్‌లో నాలుగు వన్డే సెంచరీలు సాధించగా, అవన్నీ ఐసీసీ వేదికలపైనే నమోదు కావడం మరో విశేషం. ఈ క్రమంలో ఐసీసీ వన్డే ఈవెంట్లలో అత్యధిక సెంచరీలు సాధించిన కివీస్ బ్యాటర్‌గానూ రచిన్ మరో అరుదైన ఘనతను సాధించాడు. అయితే ఇప్పటివరకు ఆ రికార్డు న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్(3) పేరిట ఉండేది.

# వర్షం కారణంగా ఆస్ట్రేలియా-సౌతాఫ్రికా మ్యాచ్ రద్దు

## రసవత్తరంగా సెమీస్ పోరు!




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఆస్ట్రేలియా–సౌతాఫ్రికా మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. షెడ్యూల్ ప్రకారం మంగళవారం జరగాల్సిన ఈ గ్రూప్–బీ మ్యాచ్ ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షం కారణం ఒక్క బంతి పడకుండానే ముగిసింది. దాంతో ఇరు జట్లకు అంపైర్లు చెరో పాయింట్ కేటాయించారు. దాంతో గ్రూప్–బీలో సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా మూడేసి పాయింట్స్‌తో టాప్–2లో కొనసాగుతున్నాయి. తమ తదుపరి మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోనున్నాయి. తమ చివరి లీగ్ మ్యాచ్‌ల్లో అఫ్గానిస్థాన్‌తో ఆస్ట్రేలియా.. ఇంగ్లండ్‌తో సౌతాఫ్రికా తలపడనున్నాయి.

ఆస్ట్రేలియా–సౌతాఫ్రికా తాజా మ్యాచ్ రద్దవ్వడంతో గ్రూప్–బీ సెమీస్ క్వాలిఫికేషన్ రసవత్తరంగా మారింది. ఈ గ్రూప్‌లో టాప్–2లో నిలిచిన జట్లు సెమీస్‌కు చేరనున్నాయి. ఓటమితో ఈ టోర్నీని ప్రారంభించిన ఇంగ్లండ్, అఫ్గానిస్థాన్‌లు.. మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

**సెమీస్ అవకాశాలు ఏంటంటే..?**

**సౌతాఫ్రికా..**

గ్రూప్–బీ టాపర్‌గా ఉన్న సౌతాఫ్రికా.. సెమీఫైనల్ చేరాలంటే.. ఇంగ్లండ్‌తో జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో విజయం సాధించాలి. అప్పుడు ఎలాంటి సమీకరణం లేకుండా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తోంది. ఓడితే మాత్రం.. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.

**ఆస్ట్రేలియా**


గ్రూప్–బీలో రెండో స్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియా సెమీఫైనల్ చేరాలంటే.. అఫ్గానిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో విజయం సాధించాలి. అప్పుడు ఎలాంటి సమీకరణం లేకుండా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తోంది. ఓడితే మాత్రం.. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. సౌతాఫ్రికా చేతిలో ఇంగ్లండ్, ఇంగ్లండ్ చేతిలో అఫ్గానిస్థాన్ ఓడిపోవాలి. అప్పుడే మూడు పాయింట్లతో సెమీస్‌కు అర్హత సాధిస్తోంది.

***ఒక్కటి ఓడనా ఇంగ్లండ్, అఫ్గాన్ ఇంటికే..***

ఓటమితో ఈ టోర్నీని ప్రారంభించిన ఇంగ్లండ్.. అఫ్గాన్, సౌతాఫ్రికాతో జరిగే తమ చివరి రెండు లీగ్ మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. ఒక్క మ్యాచ్ ఓడినా టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది. అఫ్గానిస్థాన్‌ది కూడా ఇదే పరిస్థితి. ఆ జట్టు సెమీఫైనల్ చేరాలంటే ఇంగ్లండ్, ఆస్ట్రేలియాను ఓడించాలి. అప్పుడే 4 పాయింట్లతో సెమీస్ చేరుతోంది.

# లక్ష్యసేన్‌కు ఊరట

## ఎఫ్ఐఆర్ విషయంలో కర్ణాటక హైకోర్టు నిరాకరణపై సుప్రీంలో స్టే



బర్త్ సర్టిఫికేట్లను నకిలీ చేశారంటూ స్టార్ షట్లర్ లక్ష్య సేన్, అతని కుటుంబం అలాగే కోచ్ విమల్ కుమార్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయడానికి చేసిన అభ్యర్థనను తాజాగా కర్ణాటక హైకోర్టు నిరాకరించింది. అయితే తాజాగా కర్ణాటక హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు మంగళవారం నిలిపివేసింది. కర్ణాటక హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది.

**కోర్టును ఆశ్రయించిన లక్ష్యసేన్**

బెంగళూరులోని ఎనిమిదో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ లక్ష్యసేన్, కుటుంబ సభ్యులు ఫిబ్రవరి 19న పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్?ను న్యాయమూర్తి జస్టిస్ ఎంజీ ఉమా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఈ ఎఫ్ఐఆర్?లను కొట్టేయలేమని తీర్పునిచ్చారు.

**'లక్ష్యసేన్‌ను వేధించడానికి కేసులు'**

లక్ష్యసేన్‌ను వేధించడానికే ఫిర్యాదుదారులు ఉద్దేశపూర్వకంగా ఈ కేసులు పెట్టారని ఆయన తరపు న్యాయవాదులు కోర్టు ఎదుట వాదించారు. లక్ష్యసేన్?పై ఫిర్యాదు నిరాధారమైనదని ఆరోపించారు. అయితే, కంప్లైంట్ చేసిన వ్యక్తి డాక్యుమెంటరీ ఆధారాలను సమర్పించారని, ఈ దశలో కేసును కొట్టివేయడం సరికాదంటూ హైకోర్టు వెల్లడించింది. ఈ క్రమంలో హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు లక్ష్యసేన్ తరపు న్యాయవాదులు.

బ్యాడ్మింటన్ టోర్నమెంట్లకు అర్హత సాధించడానికి, ప్రభుత్వ ప్రయోజనాలను పొందడానికి లక్ష్య సేన్ తన వయసును రెండున్నర ఏళ్లు తగ్గించుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక బ్యాడ్మింటన్ అసోసియేషన్?కు తప్పుడు సమాచారంతో ఫేక్ ఏజ్ సర్టిఫికెట్‌ను సమర్పించాడని అని గోవియప్ప నాగరాజా అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి సమాచార హక్కు చట్టం ద్వారా లక్ష్యసేన్ వయసుకు సంబంధించిన అధికారిక పత్రాలను పొందారు. దీని ఆధారంగా ఏసీఎంఎం కోర్టు హైగ్రౌండ్స్ పోలీసులను లక్ష్యసేన్, ఇతరులపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. అలాగే ఈ విషయంపై దర్యాప్తు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని లక్ష్యసేన్ కోర్టును ఆశ్రయించగా ఆయనకు కోర్టులో చుక్కెదురైంది.

**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025**

# ఇంగ్లండ్‌కు అగ్ని పరీక్ష.. ఓడితే ఇంటికే!




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఇంగ్లండ్ కీలక పోరుకు సిద్దమైంది. గ్రూప్–బీలో భాగంగా బుధవారం లాహోర్ వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే ఇంగ్లండ్ సెమీస్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. ఓడితే లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది. ఈ క్రమంలోనే ఇంగ్లండ్‌కు ఈ మ్యాచ్ అగ్ని పరీక్షగా మారింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఓటమిపాలైన విషయం తెలిసిందే. దాంతో సెమీస్ చేరాలంటే చివరి రెండు మ్యాచ్‌లను మెరుగైన రన్‌రేట్‌తో తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మరోవైపు అఫ్గానిస్థాన్ పరిస్థితి కూడా అదే. సౌతాఫ్రికాతో తొలి మ్యాచ్‌లో ఆ జట్టు చిత్తుగా ఓడింది. ఈ క్రమంలోనే ఈ రెండు జట్ల మధ్య పోరు ఆసక్తికరంగా మారింది. గ్రూప్–బీలో సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా టాప్–2లో కొనసాగుతున్నాయి.

ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 352 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేసినా విజయం సాధించలేకపోయింది. డ్యూ రావడంతో ఆసీస్‌కు ఛేజింగ్ ఈజీ అయ్యింది. ఈ క్రమంలోనే అఫ్గాన్‌పై విజయం సాధించి సెమీస్ రేసులో నిలవాలంటే పట్టుదలతో ఇంగ్లండ్ ఉంది. బౌలింగ్ ఆల్‌రౌండర్ బ్రైడన్ కార్స్ గాయంతో ఈ టోర్నీ నుంచి తప్పుకోవడం ఆ జట్టుకు ఎదురు దెబ్బే. అతని స్థానంలో లెగ్ స్పిన్నర్ రెహాన్ అహ్మద్‌ను జట్టులోకి తీసుకున్నారు.

బెన్ డకెట్, జోరూట్ సూపర్ ఫామ్‌లో ఉండగా.. ఫిల్ సాల్ట్, బట్లర్, హ్యారీ బ్రూక్ కూడా రాణిస్తే ఆ జట్టుకు తిరుగుండదు. అయితే బౌలింగ్ విభాగం ఇంగ్లండ్‌ను కలవరపెడుతోంది. ఆసీస్‌తో 352 పరుగుల లక్ష్యాన్ని ఆ జట్టు కాపాడుకోలేకపోయింది. జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్ రాణిస్తేనే ఆ జట్టుకు విజయాలు దక్కనున్నాయి.

అఫ్గాన్ టీమ్ బలంగా లేకున్నా.. ఆ జట్టును ఏ మాత్రం తక్కువ అంచనా వేసినా ఇంగ్లండ్ మూల్యం చెల్లించుకుంటుంది. టీ20 ప్రపంచకప్ 2024లో ఆసీస్‌ను ఓడించి అఫ్గాన్ సెమీస్ చేరింది. అఫ్గాన్ బౌలింగ్ విభాగం పటిష్టంగా ఉన్నా.. బ్యాటింగ్ లైనప్ బలహీనంగా ఉంది. ఏది ఏమైనా ఇంగ్లండ్‌కు అఫ్గాన్ గట్టి పోటీనిచ్చే అవకాశం ఉంది.

***తుది జట్లు(అంచనా)***

**ఇంగ్లండ్:** ఫిల్ సాల్ట్, బెన్ డకెట్, జేమీ స్మిత్ (కీపర్), జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జేమీ ఓవర్టన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్.

**అఫ్గాన్:** రహ్మానుల్లా గుర్బాజ్ , ఇబ్రహీం జద్రాన్, సెదిఖుల్లా అటల్, రహమత్ షా, హష్మతుల్లా షాహిదీ, అజ్మతుల్లా ఒమర్జాయ్, గుల్బాదిన్ నాయబ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, ఫజల్హక్ ఫరూ.

తెలుగు ఓటీటీలోకి..

## మద్రాస్‌కారన్



హీరోయిన్‌గా కొంతకాలం విరామం అనంతరం నిహారిక నటించిన చిత్రం 'మద్రాస్‌కారన్'. షేన్ నిగమ్ హీరో, వాలి మోహన్‌దాస్ దర్శకుడు. ఈతమిళ్ యాక్షన్ ఫిల్మ్ జనవరి 10న థియేటర్లలో విడుదలైంది. కొన్ని రోజుల క్రితం ఓటీటీలోకి వచ్చింది. 'ఆహా'లో ప్రస్తుతం తమిళ్‌లోనే స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమా బుధవారం (ఫిబ్రవరి 26)నుంచి తెలుగులోనూ సందడి చేయనుంది. సోషల్ మీడియా వేదికగా సదరు సంస్థ ఈ వివరాలు ప్రకటిస్తూ పోస్టర్ రిలీజ్ చేసింది.

ఇంజినీర్ అయిన సత్య అలియాస్ సత్యమూర్తి (షేన్ నిగమ్) రైతుగా మారతాడు. తండ్రి, భార్య మీరా (నిహారిక)తో కలిసి గ్రామంలో నివసిస్తుంటాడు. ఊహించని రీతిలో కొందరు దుండగులు అతడిపై దాడి చేస్తారు. తన శత్రువు సింగమ్ అదంతా ప్లాన్ చేసి ఉంటాడని సత్య అనుకుంటాడు. మరి, ఆ సింగమ్ ఎవరు? వీరిద్దరి మధ్య గతంలో ఏం జరిగింది? శత్రువు నుంచి తన కుటుంబాన్ని సత్య ఎలా కాపాడు కున్నాడు? తదితర అంశాలతో రూపొందింది ఈ చిత్రం.




## ఓటీటీలో 'బోనస్ సీన్లు' ఉంటాయట!



వెంకటేశ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్టుగా నిలిచింది 'సంక్రాంతికి వస్తున్నాం'. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకున్న ఈ చిత్రం ఈ ఏడాది బ్లాక్‌బస్టర్ల లిస్టులో చేరింది. ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా? అని అభిమానులంతా ఎదురుచూస్తున్నారు. ఈ కామెడీ ఎంటర్టైనర్ డిజిటల్/ ఓటీటీ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ చిత్రం జీ5లో ప్రసారం కానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓవార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. థియేటర్లో ఈ సినిమా నిడివి కారణంగా కొన్ని కామెడీ సన్నివేశాలను అనిల్ రావిపూడి తొలగించారట. తాజాగా ఓటీటీ వెర్షన్ ఆ సన్నివేశాలన్నిటినీ యాడ్ చేయాలని భావిస్తున్నారని సమాచారం. మార్చి 1న ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్టు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం అవుతోంది. సినిమా ఫ్లాష్‌బ్యాక్‌లో మీనాక్షి చౌదరి, వెంకటేశ్‌ల మధ్య కొన్ని కామెడీ సీన్స్‌ను యాడ్ చేయనున్నారు. ఈ సీన్స్ సినిమాకు మరింత బలాన్నిస్తాయని టీమ్ భావిస్తోంది. అలాగే మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్‌ల మధ్య కూడా మరికొన్ని సన్నివేశాలు కలపనున్నారట. ఈ విషయంపై టీమ్ అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక సినిమా తెలుగులో భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో బాలీవుడ్‌లోనూ రీమేక్ చేయాలని దిల్‌రాజు భావిస్తున్నారు. ఇక్కడ వెంకటేశ్ పోషించిన పాత్రలో హిందీలో అక్షయ్‌కుమార్ కనిపించనున్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## ప్రభాస్‌కు ప్రశాంత్ లుక్ టెస్ట్?



ప్రభాస్ హీరోగా పలు భారీ సినిమాలు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నటిస్తున్న సినిమాలే కాకుండా తరువాతి ప్రాజెక్టులూ కొన్ని సిద్ధమై ఉన్నాయి. మరి ఈ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు ప్రశాంత్‌వర్మకి కూడా ప్రభాస్ ఛాన్స్ ఇచ్చాడని స్ట్రాంగ్ రూమర్స్ లేకపోలేదు. ప్రభాస్ తన సలార్ నిర్మాణ సంస్థ హొంబళే ఫిల్మ్స్‌తో లాక్ చేసిన మొత్తం మూడు ప్రాజెక్టుల్లో ఒకటి ఈ యువ దర్శకునితోనే అని టాక్ వినిపిస్తోంది. అయితే ప్రశాంత్ వర్మతో సినిమాపై ఇప్పుడొక ఇంట్రెస్టింగ్ బజ్ బయటికొచ్చింది. ప్రభాస్ ప్రస్తుతం ఈ సినిమా లుక్ టెస్ట్‌లో ఉన్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. ఈ వారంలోనే వీరి కాంబినేషన్‌పై లుక్ టెస్ట్ పూర్తి కానుందని ఆల్రెడీ ప్రశాంత్ వర్మ డార్లింగ్ కోసం ఒక ఇంట్రెస్టింగ్ లుక్‌ని డిజైన్ చేసినట్టుగానూ తెలుస్తుంది. ఈ సాలిడ్ కాంబినేషన్‌పై ఒక అధికారిక క్లారిటీ కోసం ఇపుడు అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## దేవరకొండ రికార్డును బీట్ చేసిన నాని



ఒక్క టీజర్‌తో ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు హీరో నాని. అతడి పుట్టినరోజు సందర్భంగా 'హిట్: ది థర్డ్ కేస్' టీజర్‌తో అటు ఫ్యాన్స్‌ను ఇటు సోషల్ మీడియాను షేక్ చేశారు. దీంతో సినిమాపై విపరీతమైన హైప్ క్రియేట్ అయింది. తాజాగా విడుదలైన ఈ టీజర్ 24 గంటల్లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని రికార్డులను తిరగరాస్తోంది. ఇటీవల విడుదలైన విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' టీజర్ యూట్యూబ్ వ్యూస్‌ను 'హిట్ 3' అలవోకగా బీట్ చేసింది.

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం'కింగ్ డమ్'.పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న సినిమా టీజర్ ఇటీవల రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ చెప్పిన మాటలతో ప్రారంభమైన టీజర్ సినిమాపై అంచనాలు కలిగించింది. ఇప్పటివరకు దీనికి 15 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. నాని హీరోగా రూపొందుతున్న 'హిట్ 3' టీజర్ తాజాగా విడుదలై యూట్యూబ్‌లో ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. కేవలం 24 గంటల్లోనే 16 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. దీంతో విజయ్ దేవరకొండ రికార్డును నాని బీట్ చేశారంటూ అభిమానులు పోస్టులు పెడుతున్నారు. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. నాని కథానాయ కుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో సినిమా సిద్ధమవుతోంది. ఇందులో నాని పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. మే 1న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## తరువాత 'డబుల్ మజాకా'!?

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ హీరోగా రీతూ వర్మ హీరోయిన్‌గా దర్శకుడు త్రినాథరావు నక్కిన తెరకెక్కించిన ఎంటర్‌టైనర్ "మజాకా". మహాశివరాత్రి కానుకగా థియేటర్స్‌కి వస్తున్న చిత్రానికి మేకర్స్ ఫ్రైడ్ ప్రీమియర్స్ కూడా ప్లాన్ చేశారు. ఇక ఇదిలా ఉండగా ఈ చిత్రంపై ఇంట్రెస్టింగ్ టాక్ ఒకటి వినిపిస్తుంది. ఈ సినిమాకి కూడా సీక్వెల్ ఉండొచ్చు అట. అలాగే ఈ సీక్వెల్ టైటిల్ కూడా లాక్ చేసినట్టు తెలుస్తుంది. దీనితో మేకర్స్ పార్ట్‌ని "డబుల్ మజాకా" అంటూ అనౌన్స్ చేస్తారని టాక్. మరి దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. ఇక ఈ సినిమా మంచి కామెడీ ఎంటర్టైనర్ అవుతుంది అని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఆడియెన్స్ ఈ చిత్రానికి ఎలాంటి రెస్పాన్స్ ఇస్తారో వెండితెరమీదే చూడాలి.



## 'డబుల్ ధమాకా'కు రవితేజ రెడీనా?



రవితేజ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మాస్ జాతర' ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. దర్శకుడు భాను భోగవరపు డైరెక్ట్ చేస్తుండగా పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మూవీని చిత్ర యూనిట్ తెరకెక్కిస్తుంది. ఇక ఈ సినిమాలో రవితేజ ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. సినిమాను వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతుంది. ఇక ఈ సినిమా తర్వాత రవితేజ తన తదుపరి చిత్రాన్ని కూడా ఓకే చేసినట్లుగా తెలుస్తోంది. దర్శకుడు త్రినాథరావు నక్కిన ప్రస్తుతం 'మజాకా' అనే సినిమాతో ప్రేక్షకులను నవ్వించేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమాలో సందీప్ కిషన్, రీతూ వర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించి ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు త్రినాథరావు మాట్లాడుతూ.. తన తరువాతి చిత్రాన్ని మాస్ రాజా రవితేజతో చేసేందుకు సిద్ధమయ్యినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రవితేజకు తన తరువాతి మూవీకి సంబంధించిన కథను వినిపించానని.. త్వరలోనే సినిమాను పట్టాలెక్కించబోతున్నట్టు ఆయన వెల్లడించాడు. ఇక గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో 'ధమాకా' చిత్రం బాక్సాఫీస్ దగ్గర బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. దీంతో మరోసారి వీరి కాంబినేషన్‌లో రాబోయే సినిమా ఖచ్చితంగా డబుల్ ధమాకా అవుతుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.